అక్షర కలం తెలుగు దిన పత్రికలో
పదవి విరమణ, కోర్టు నోటీసులు,
జన్మదిన, వ్యాపార అభివృద్ధి కొరకు
మరియు అన్ని రకాల ప్రకటనలు
ప్రచురించబడును.
సంప్రదించండి
93962 18955
aksharakalam@gmail.com
అక్షరకలం
తెలుగు దినపత్రిక

epaper. aksharakalam. com

# అక్షరకలం

తెలుగు దినపత్రిక

aksharakalam@gmail.com

అక్షరకలం
తెలుగు దినపత్రిక
విలేఖరులు కావలెను
తెలంగాణ రాష్ట్రంలో సంచలనంగా దూసుకెళ్తున్న 'అక్షర కలం'తెలుగు దిన పత్రికలో పనిచేయుటకు మండలాల వారిగా, నియోకవర్గాలవారిగా, జిల్లాల వారిగా విలేకరులు, యాడ్స్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను.
గమనిక : డిగ్రీ ఉత్తీర్ణులు మరియు వివిధ పత్రికలలో పని చేసిన అనుభవం ఉన్నవారికి ప్రాముఖ్యత కలదు
epaper.aksharakalam.com
aksharakalam@gmail.com
సంప్రదించవలసిన ఫోన్ నెంబర్ :
93962 18955

సంపుటి : 17 సంచిక : 319 | 29-12-2025 సోమవారం | ఎడిటర్ : పిట్టల రామకృష్ణ | నల్లగొండ | హైదరాబాద్ | వరంగల్ | మహబూబ్‌నగర్ | పేజీలు : 12 వెల : రూ.1.00



అసెంబ్లీకి కేసీఆర్.. చర్చలో

## పాల్గొంటారా? వెంటనే వెళ్లిపోతారా?

2 లో..

కాంగ్రెస్ అంటేనే

# పేదవాడి పార్టీ



2 లో..

- బీజేపీ పెత్తందారు పార్టీ
- పేదలను దోచి ఆదానీ, అంబానీలకు కట్టబెడుతున్నారు
- కాంగ్రెస్‌లో ఉండటం మన అదృష్టం
- రాహుల్ గాంధీ ఆకాంక్ష మేరకు కులగణన
- మోదీ, అమిత్ షా రాజ్యాంగానికి వ్యతిరేకంగా పనిచేస్తున్నారు
- టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్

ప్రధానమంత్రి నరేంద్రమోదీ, కేంద్ర హెూంమంత్రి అమిత్ షా రాజ్యాంగానికి వ్యతిరేకంగా పనిచేస్తున్నారని టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ సంచలన వ్యాఖ్యలు చేశారు. వారిద్దరూ పదవి కాపాడుకోవడానికి ఎంతవరకైనా పోతారని షాకింగ్ కామెంట్స్ చేశారు. ఇవాళ(ఆదివారం) గాంధీభవన్‌లో డీసీసీ అధ్యక్షుడు మోత రోహిత్ ప్రమాణ స్వీకార కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో మహేష్ గౌడ్ పాల్గొని మాట్లాడారు.



2

## గ్రామీణ ప్రజల ఉపాధిని దెబ్బతీసేలా కేంద్రం వ్యవహరిస్తోంది : పొన్నం

తమ ప్రభుత్వంలో

## రైతు రాజ్యం

- మీ పాలమూరు బిడ్డ రేవంత్‌రెడ్డి మోసం
- రేవంత్‌రెడ్డికి పాలమూరు మీద ప్రేమ లేదు
- భూములు, రియల్ ఎస్టేట్‌ల మీద మాత్రమే ప్రేమ
- నేను ఆంధ్రాలో చదివితే రేవంత్‌రెడ్డికి వచ్చిన నొప్పేంటీ..
- మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

2 లో..



కాంగ్రెస్ సర్కార్, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిపై మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు సంచలన వ్యాఖ్యలు చేశారు. తాను ఆంధ్రాలో చదివితే రేవంత్‌రెడ్డికి వచ్చిన నొప్పేంటని ప్రశ్నిం చారు. మరి అప్పట్లో కాంగ్రెస్ పాలనలో మన తెలంగాణలో మంచి విద్య లేకుండా చేశారని విమర్శించారు. తమ ప్రభుత్వంలో రైతు రాజ్యం ఉందని... కాంగ్రెస్ సర్కార్ అధికారంలోకి వచ్చిన తర్వాత రాబందుల రాజ్యం వచ్చిందని ఎద్దేవా చేశారు. యూరియా దుకాణాల ఎదుట చెప్పుల లైన్లు కనిపిస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.

పబ్బులపై ఈగల్ మెరుపు దాడులు..

## 8 మందికి పాజిటివ్

న్యూఇయర్ వేడుకల సందర్భంగా ఈగల్ టీం హైదరాబాద్ నగర వ్యాప్తంగా దృష్టి సారించింది. డ్రగ్స్ నివారణకు ఎక్కడికక్కడ తనిఖీలు చేపట్టింది. నగరంలోని పలు పబ్‌లపై ఈగల్ టీం మెరుపు దాడులు చేసింది. పలు పబ్బుల్లో తనిఖీలు నిర్వహిం చింది. కొండాపూర్‌లోని క్వేక్ ఎరేనా పబ్‌లో తనిఖీలు చేశారు. కస్టమర్లకు ర్యాపిడ్ కిట్‌లతో టెస్టులు నిర్వహించారు. 8 మందికి డ్రగ్ పాజిటివ్ వచ్చింది.



### రకుల్ సోదరుడి కోసం గాలింపు

డిసెంబర్ 19న మాసబ్ ట్యాంక్ వద్ద ట్రూప్‌బజార్‌కు చెందిన ఇద్దరు వ్యాపారులను పోలీసులు అరెస్ట్ చేశారు. వారి వద్ద నుంచి హీరోయిన్ రకుల్ ప్రీత్ సింగ్ సోదరుడు తరచుగా డ్రగ్స్ కొనుగోలు చేస్తున్నట్లు పోలీసులు గుర్తించారు. దీంతో అతని కోసం పోలీసులు వెతుకుతున్నారు. డ్రగ్స్ వ్యవహారంలో అమన్‌ప్రీత్ పాత్రను గుర్తించడం ఇది రెండోసారి కావడం గమనార్హం. గత ఏడాది నార్సింగి పరిధిలో పోలీసులకు పట్టుబడ్డ డ్రగ్స్ ముఠాలోనూ అమన్‌ప్రీత్ కీలకమని గుర్తించారు.

బిఆర్ఎస్ నేతల మాటలను

## పట్టించుకోం: కోమటిరెడ్డి

హైదరాబాద్: అక్షరకలం ప్రతినిధి

రెండేళ్ల నుంచి మాజీ సిఎం కెసిఆర్ ఫాంహౌస్ లోనే ఉన్నారని మంత్రి కోమటి రెడ్డి వెంకటరెడ్డి తెలిపారు. గ్రామసర్పంచ్ ఎన్నికల్లో బిఆర్ఎస్ కు ఎక్కువ సీట్లు రాలేదని అన్నారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ.. బిఆర్ ఎస్ హయాంలో పేదలకు ఇండ్లు ఇవ్వలేదని మండిపడ్డారు. కెసిఆర్ నెలకు రూ. 5 లక్షల జీతం తీసుకుం టూ.. ప్రజా సమస్యలు పట్టించుకోలేదని విమర్శించారు. 24 నెలల తర్వాత కెసిఆర్ తమ లెక్కలు చూస్తా అంటున్నారని, బిఆర్ఎస్ నేతల మాటలను పట్టించుకోం అని తెలియజేశారు. ముందు తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు ఎమ్మెల్సీ కవిత అడిగిన లెక్కలు, కాళేశ్వరం లెక్క లు కెసిఆర్ సమాధానం చెప్పాలని అన్నారు. ఉపాధి హామీలపై జనవరి 5 నుంచి ఉద్యమం చేస్తామని, కాంగ్రెస్ మళ్లీ అధికారంలోకి రాగానే కాంగ్రె స్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ ప్రధాన మంత్రి అవుతారని కోమటిరెడ్డి పేర్కొన్నారు.



సంగారెడ్డి ఫ్యాక్టరీ

## ప్రమాదం కేసులో సిగాచి ఎండీ అరెస్ట్

54 మంది మృతి కేసులో కీలక పరిణామం
అమిత్ రాజ్ సిన్హాకు జ్యుడీషియల్ కస్టడీ విధించిన కోర్టు
దర్యాప్తు జాప్యంపై హైకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసిన నేపథ్యంలో అరెస్ట్



ఆరెస్సెస్‌ను అల్ ఖైదాతో పోల్చిన

## మాణికం ఠాగూర్...

ఆరెస్సెస్ నుంచి నేర్చుకోవాల్సింది ఏమీ లేదు
విద్వేషం పెంపొందిస్తోందని విమర్శల
ఠాగూర్‌పై పరువునష్టం దావా వేస్తామని బీజేపీ హెచ్చరిక

రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ పై కాంగ్రెస్ ఎంపీ మాణికం ఠాగూర్ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. ఆరెస్సెస్ ను సంస్థ అల్ ఖైదా ఉగ్రవాద సంస్థతో పోల్చుతూ సంచలన వ్యాఖ్యలు చేశారు. దీనిపై బీజేపీ తీవ్రంగా స్పందించింది. ఠాగూర్‌పై పరువునష్టం దావా వేయడానికి కూడా వెనుకాడబోమని హెచ్చరించింది.



2



2

## యువశక్తే భారత్‌కు ప్రధాన బలం: మోడీ

ఈ ఏడాది భారత్ ఎన్నో ఘన విజయాలు సాధించిందని ప్రధాని నరేంద్రమోడీ తెలిపారు. కుంభమేళాకు ప్రపంచవ్యాప్తంగా కోట్లాదిమంది తరలివచ్చారని, ప్రయాగ్ రాజ్ కుంభమేళాతో 2025 ప్రారంభం అయిందని అన్నారు.ప్రసంగించారు.

# అసెంబ్లీకి కేసీఆర్.. చర్చలో పాల్గొంటారా? వెంటనే వెళ్లిపోతారా?

హైదరాబాద్,అక్షరకలం ప్రతినిధి

సోమవారం నుంచి ప్రారంభం కానున్న తెలంగాణ అసెంబ్లీ సమావేశాలకు బీఆర్ఎస్ అధినేత, ప్రతిపక్ష కేసీఆర్ హాజరవనున్నారా? సభలో కృష్ణా జలాలపై జరిగే చర్చలో ఆయన పాల్గొంటారా? అంటే అవుననే చెబుతున్నారు బీఆర్ఎస్ పార్టీ నాయకులు. కేసీఆర్ అసెంబ్లీకి వస్తారు.. కాంగ్రెస్ ప్రభుత్వ విధానాలను ఎండగడతారు అని గులాబీ నేతలు చెబుతున్నారు. వాళ్లు చెప్పడమే కాదు.. కేసీఆర్ సైతం అసెంబ్లీ సమావేశాలకు హాజరయ్యేందుకు ఎర్రవల్లిలోని తన వ్యవసాయ క్షేత్రం నుంచి హైదరాబాద్‌కు పయనమయ్యారు. తెలంగాణ అసెంబ్లీ సమావేశాలు సోమవారం నుంచి ప్రారంభం కానున్నాయి. ఈ సమావేశాలకు కేసీఆర్ హాజరవనున్నారు. ఈ నేపథ్యంలోనే ఆదివారం నాడు కేసీఆర్ ఎర్రవల్లి నుంచి హైదరాబాద్‌కు బయలుదేరారు. సోమవారం ఉదయం నందినగర్‌లోని తన నివాసం నుంచి అసెంబ్లీకి వెళతారు కేసీఆర్. మొదటి రోజు అసెంబ్లీ సమావేశానికి హాజరవుతారని బీఆర్ఎస్ నాయకులు చెబుతున్నారు. కాగా, కేసీఆర్ ఇప్పటి వరకు రెండుసార్లు మాత్రమే అసెంబ్లీ సమావేశాలకు వచ్చారు. మొదటిసారి గవర్నర్ ప్రసంగానికి, రెండోసారి బడ్జెట్ ప్రసంగం సమయంలో మాత్రమే అసెంబ్లీకి వచ్చారు కేసీఆర్.

## ఉంటారా? వెంటనే వెళ్తారా?

కేసీఆర్ అసెంబ్లీకి రావాలంటూ ముఖ్యమంత్రి మొదలు మంత్రులు, ఎమ్మెల్యేలు, కాంగ్రెస్ నాయకులు సైతం డిమాండ్ చేస్తున్నారు. ప్రజల డబ్బును జీతంగా తీసుకుంటున్న కేసీఆర్.. ప్రజా సమస్యలను చర్చించేందుకు అసెంబ్లీకి ఎందుకు రావడం లేదంటూ అనేక సందర్భాల్లో ప్రశ్నిస్తూ వస్తున్నారు. ఈ క్రమంలో కేసీఆర్ అసెంబ్లీకి వస్తున్నారనే అంశంపై హాట్ డిస్కషన్‌గా మారింది. కేసీఆర్ అసెంబ్లీ వచ్చినా.. చర్చలో పాల్గొంటారా? లేక సంతకం పెట్టి వెళ్లిపోతారా? అనే సందేహాలు వ్యక్తమవుతున్నాయి. ఈ సమావేశాలో కృష్ణా జలాల్లో తెలంగాణకు జరిగిన అన్యాయంపై, ప్రాజెక్టుల అంశంపై చర్చించేందుకు సిద్ధమని కాంగ్రెస్ సర్కార్ ఇప్పటికే ప్రకటించింది. మరోవైపు ప్రతిపక్ష బీఆర్ఎస్ నేతలు సైతం ఇదే అంశంపై చర్చ జరపాలని డిమాండ్ చేస్తూ వస్తున్నారు. ఈ క్రమంలో సోమవారం నాడు అసెంబ్లీలో సీన్ వేరే లెవల్‌లో ఉండనుందని అందరూ అంచనా వేస్తున్నారు. నిజంగానే కేసీఆర్ ఈ డిబేట్‌లో పాల్గొంటే.. అసెంబ్లీ హాట్ హాట్ కామెంట్స్‌లో దుమ్మలేసి పోవడం ఖాయం అంటున్నారు పొలిటికల్ అనలిస్ట్‌లు. ఒకవేళ కేసీఆర్ అసెంబ్లీకి వచ్చి సంతకం పెట్టి వెళ్లిపోతే.. కాంగ్రెస్ పార్టీకి మరో ఆయుధం చిక్కినట్లవుతుందని చెబుతున్నారు. మరి కేసీఆర్ సభకు వచ్చి.. చర్చలో పాల్గొంటారా? లేక ఎప్పటిలాగే సంతకం పెట్టి అటునుంచి అటే వెళ్లిపోతారా? అనేది ఆసక్తికరంగా మారింది.

# తమ ప్రభుత్వంలో రైతు రాజ్యం

మీ పాలమూరు బిడ్డ రేవంత్‌రెడ్డి మోసం

రేవంత్‌రెడ్డికి పాలమూరు మీద ప్రేమ లేదు

భూములు, రియల్ ఎస్టేట్‌ల మీద మాత్రమే ప్రేమ

నేను ఆంధ్రాలో చదివితే రేవంత్‌రెడ్డికి వచ్చిన నొప్పేంటీ..

మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

నాగర్ కర్నూల్ జిల్లా, అక్షరకలం ప్రతినిధి

కాంగ్రెస్ సర్కార్, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిపై మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు సంచలన వ్యాఖ్యలు చేశారు. తాను ఆంధ్రాలో చదివితే రేవంత్‌రెడ్డికి వచ్చిన నొప్పేంటని ప్రశ్నిం చారు. మరి అప్పట్లో కాంగ్రెస్ పాలనలో మన తెలంగాణలో మంచి విద్య లేకుండా చేశారని విమర్శించారు. తమ ప్రభుత్వంలో రైతు రాజ్యం ఉందని... కాంగ్రెస్ సర్కార్ అధికారంలోకి వచ్చిన తర్వాత రాబందుల రాజ్యం వచ్చిందని ఎద్దేవా చేశారు. యూరియా దుకాణాల ఎదుట చెప్పుల లైన్లు కనిపిస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఆనాటి రాజ్యం తెస్తామని చెబితే ఏమో అనుకున్నామని.. కానీ ఇలా చూస్తామని అనుకోలేదని విమర్శించారు కేటీఆర్. అడ్డమైన హామీలు ఇచ్చి మీ పాలమూరు బిడ్డ అని రేవంత్‌రెడ్డి మోసం చేసి గెలిచారని ఆక్షేపించారు. ఎన్నో హామీలు ఇచ్చారని.. కానీ ఇప్పుడు ఆయన అసభ్యంగా మాట్లాడుతున్నారని ధ్వజమెత్తారు. ఇవాళ(ఆదివారం) నాగర్ కర్నూల్ జిల్లాలో పర్యటించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ జిల్లా కార్యాలయంలో మాజీ ఎమ్మెల్యే మర్రి జనార్దన్ రెడ్డి అధ్యక్షతన సర్పంచుల సన్మాన సభ నిర్వహించారు. ఈ సభకు ముఖ్య అతిథిగా కేటీఆర్ హాజర య్యారు. మాజీ మంత్రులు శ్రీనివాస్ గౌడ్, లక్ష్మారెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు జైపాల్ యాదవ్, ఆల వెంకటేశ్వర్ రెడ్డి, పట్నం నరేందర్ రెడ్డి, బీరం హర్షవర్ధన్ రెడ్డి, నాయకులు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేటీఆర్ మీడియాతో మాట్లాడారు. పార్టీ శ్రేణుల ఉత్సాహం చూస్తుంటే తన కడుపు నిండి పోయిందని.. కేసీఆర్ మళ్లా సీఎం అయినట్లుగా ఉందని చెప్పుకొచ్చారు. పాలమూరు - రంగారెడ్డి ఎత్తిపోతల పథకంలో భాగంగా కేసీఆర్ 70 టీఎంసీల రిజర్వాయర్‌లను ఐదు కట్టారని గుర్తుచేశారు. 90 శాతం పనులు పూర్తి చేసి.. ఒక పంపుకు కూడా బటన్ ఆన్ చేశారని ప్రస్తావించారు. సీఎం రేవంత్‌రెడ్డి మరి రెండేళ్లలో ఒక్క తట్టెడు మట్టి కూడా ఎందుకు తీయలేదని ప్రశ్నల వర్షం కురిపించారు. తన పాత బాస్‌కు కోపం వస్తుందనే కారణంతో పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకాన్ని రేవంత్‌రెడ్డి పక్కన పెట్టారని ఆరోపణలు చేశారు. 1952లో బూర్గుల రామకృష్ణారావు 150 టీఎంసీలతో అప్పర్ కృష్ణా ప్రాజెక్టుకు ప్రణాళిక సిద్ధం చేశారని అన్నారు. కానీ 1956లో ఆంధ్రప్రదేశ్ ఏర్పడిన తర్వాత అప్పర్ కృష్ణా ప్రాజెక్టును కాంగ్రెస్ నిర్లక్ష్యం చేసిందని మండిపడ్డారు. కేసీఆర్‌కు పేరు వస్తోందనే కారణంతో పాలమూరు ప్రాజెక్టును సీఎం రేవంత్‌రెడ్డి పట్టించుకోవడం లేదని ఆరోపించారు కేటీఆర్. రేవంత్‌రెడ్డికి పాలమూరు మీద ప్రేమ లేదని... ఆయనకు భూములు, రియల్ ఎస్టేట్‌ల మీద మాత్రమే ప్రేమ ఉందని విమర్శించారు. . ప్రజల్లో ఆదరణ లేకపోవడంతోనే పంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు ఈ ఫలితాలు వచ్చాయని ఎద్దేవా చేశారు. గతంలో బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు ఎంపీటీసీ, జెడ్పీటీసీలు 32 జిల్లా పరిషత్‌లు గెలిచామని గుర్తుచేశారు. మరి ఇప్పుడు కాంగ్రెస్ ఎన్ని సర్పంచ్ స్థానాలు గెలిచిందో తెలిసిందేనని అన్నారు. రెండేళ్లలోనే ప్రజలు మళ్లీ కేసీఆర్‌కు పట్టం కట్టాలని చూస్తున్నారని చెప్పుకొచ్చారు. ఆయన పాలనలో ప్రతీ పల్లె ఆదర్శంగా నిలిచిందని తెలిపారు. పలు ప్రాజెక్టులు ఇప్పుడు మొత్తం కంప చెట్లు మొలిచి ఆగం ఆగం అయ్యాయని కేటీఆర్ ఆవేదన వ్యక్తం చేశారు.

# గ్రామీణ ప్రజల ఉపాధిని దెబ్బతీసేలా కేంద్రం వ్యవహరిస్తోంది : పొన్నం

హైదరాబాద్: అక్షరకలం ప్రతినిధి

కాంగ్రెస్ ప్రధానులు తెచ్చిన సంస్కరణల వల్లే దేశం ముందుందని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. గాంధీభవన్ లో కాంగ్రెస్ 141వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ప్రజలకు కాంగ్రెస్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పొన్నం మీడియాతో మాట్లాడుతూ.. మన జాతిపిత మహాత్మాగాంధీ చెప్పిన గ్రామస్వరాజ్యం స్ఫూర్తిగా నరేగాను యూపిఎ ప్రభుత్వం తెచ్చిందని, గ్రామీణ ఆర్థిక వ్యవస్థను పటిష్టంగా చేసేందుకే ఎంజి నరేగా తెచ్చారని అన్నారు. మహాత్మా గాంధీ పేరు తొలగించి జి రాంజి అనే పేరు పెట్టారని, గ్రామీణ ప్రజల ఉపాధిని దెబ్బతీసేలా కేంద్రం వ్యవహరిస్తోందని విమర్శించారు. ఉపాధి పథకాన్ని విస్తరిస్తామని చెప్పి.. ఇప్పుడు నిర్వీర్యం చేస్తున్నారని మండిపడ్డారు. రాష్ట్రాలపై భారం మోపేలా కొత్త చట్టంలో 60:40 శాతం నిధుల నిబంధన పెట్టారని, కేంద్రం ఇప్పటికే రాష్ట్రాలపై తీవ్ర భారాన్నిమోపిందని ధ్వజమెత్తారు. గాంధీ, దివంగత మాజీ ప్రధానమంత్రులు నెహ్రూ గాంధీ, ఇందిరా గాంధీ, రాజీవ్ గాంధీ పేర్లు చరిత్రలో లేకుండా చేయాలని బిజెపి కుట్ర చేస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. రేపు ప్రతి గ్రామంలో గాంధీ ఫొటోలతో పనిచేస్తూ నిరసనలు తెలపాలని, ఉపాధి హామీపథకాలన్ని దెబ్బతీసేలా చేసిన బిల్లును కేంద్రం వెనక్కి తీసుకోవాలని సూచించారు. బిజెపి నిర్ణయాన్ని నిరసిస్తూ తీర్మానం చేసి ప్రధాని నరేంద్ర మోడీకి పంపాలని పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు. ఈ వేడుకల్లో అందరూ మంత్రులు, నేతలు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ అంటేనే పేద వాడి పార్టీ

బీజేపీ పెత్తందారు పార్టీ

పేదలను దోచి ఆదానీ, అంబానీలకు కట్టబెడుతున్నారు

కాంగ్రెస్‌లో ఉండటం మన అదృష్టం

రాహుల్ గాంధీ ఆకాంక్ష మేరకుకులగణన

మోదీ, అమిత్ షా రాజ్యాంగానికి వ్యతిరేకంగా పనిచేస్తున్నారు

టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్




హైదరాబాద్, అక్షరకలం ప్రతినిధి

ప్రధానమంత్రి నరేంద్రమోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షా రాజ్యాంగానికి వ్యతిరేకంగా పనిచేస్తున్నారని టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ సంచలన వ్యాఖ్యలు చేశారు. వారిద్దరూ పదవి కాపాడుకోవడానికి ఎంతవరకైనా పోతారని షాకింగ్ కామెంట్స్ చేశారు. ఇవాళ(ఆదివారం) గాంధీభవన్‌లో డీసీసీ అధ్యక్షుడు మోత రోహిత్ ప్రమాణ స్వీకార కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో మహేష్ గౌడ్ పాల్గొని మాట్లాడారు. ఉపాధి హామీలో రాష్ట్ర వాటా, కేంద్ర వాటా తీసివేయాలని బీజేపీ ప్రభుత్వం చూస్తోందని ఆరోపించారు. బీజేపీ పెత్తందారు పార్టీ అని ఆక్షేపించారు. పేదలను దోచి ఆదానీ, అంబానీలకు కట్టబెడుతున్నారని ఎద్దేవా చేశారు మహేశ్ కుమార్ గౌడ్. బీద వాడి గోడు కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వానికి పట్టడం లేదని మండిపడ్డారు. కాంగ్రెస్ అంటేనే పేద వాడి పార్టీ అని చెప్పుకొ చ్చారు. కాంగ్రెస్‌లో మనం ఉండటం మన అదృష్టమని తెలిపారు. సీఎం రేవంత్‌రెడ్డి విజన్ ద్వారా రాష్ట్రాన్ని అభివృద్ధి చేయడానికి తపన పడుతున్నారని చెప్పుకొచ్చారు. రాహుల్ గాంధీ ఆకాంక్ష మేరకు రేవంత్‌రెడ్డి కులగణన సర్వే చేశారని గుర్తుచేశారు. ప్రధాని మోదీ జనగణన చేస్తామన్నారంటే ఆ ఘనత రేవంత్‌రెడ్డిదేనని చెప్పుకొచ్చారు. రానున్న రోజుల్లో బీజేపీ విధానాలను ఎండగడుతూ రాహుల్ గాంధీని ప్రధానిని చేయడానికి అందరం కష్టపడి పని చేద్దామని మహేశ్ కుమార్ గౌడ్ పిలుపునిచ్చారు.

# యువశక్తే భారత్ కు ప్రధాన బలం: మోడీ

వారణాసి: అక్షరకలం ప్రతినిధి

ఈ ఏడాది భారత్ ఎన్నో ఘన విజయాలు సాధించిందని ప్రధాని నరేంద్రమోడీ తెలిపారు. కుంభమేళాకు ప్రపంచవ్యాప్తంగా కోట్లాదిమంది తరలివచ్చారని, ప్రయాగ్ రాజ్ కుంభమేళాతో 2025 ప్రారంభం అయిందని అన్నారు. మన్ కీ బాత్ 129వ ఎపిసోడ్ లో మోడీ పాల్గొన్నారు. మన్ కీ బాత్ లో దేశ ప్రజల్ని ఉద్దేశించి ఆయన ప్రసంగించారు. అంతరిక్షయానంతో శుభాంశు శుక్లా భారత కీర్తిని మరింత పెంచారని, ' ఆపరేషన్ సింధూర్' ప్రతి భారతీయుడికి గర్వకారణంగా నిలిచిందని కొనియాడారు. వికసిత్ భారత్ యంగ్ లీడర్ రెండో సదస్సును త్వరలోనే నిర్వహించనున్నామని, కొత్త ఆశలు, నూతన సంకల్పంతో 2026లోకి అడుగు పెడుతున్నామని ఆనందాన్ని వ్యక్తం చేశారు. రెండో యంగ్ ఇండియా లీడర్ సదస్సు జనవరి 12న జరగనుందని, వివిధ ప్రాంతాల యువత సదస్సులో ఆలోచనలు పంచుకుంటున్నారని అన్నారు. యంగ్ ఇండియా లీడర్ సదస్సులో తాను తప్పనిసరిగా పాల్గొంటానని తెలియజేశారు. యువశక్తే భారత్ కు ప్రధాన బలమని, ప్రపంచవ్యాప్తంగా వస్తున్న సరికొత్త టెక్నాలజీ, ఆవిష్కరణలను అందిపుచ్చుకోవాలని సూచించారు. స్మార్ట్ ఇండియా హ్యాకథాన్ లో విద్యార్థులు 70 అంశాలపై ప్రతిభ చూపారని, స్మార్ట్ ట్రాఫిక్, సైబర్ సెక్యూరిటీపై ఆవిష్కరణలు ప్రదర్శించారని మోడీ పేర్కొన్నారు. గతేడాది వారణాసిలో కాశీ-తమిళ సంగమం జరుపుకున్నామని, వారణాసిలోని పిల్లలు తమిళం మాట్లాడుతున్నారని అన్నారు. మాతృభాష హిందీ అయినప్పటికీ తమిళం నేర్చుకుని మాట్లాడుతున్నారని, దేశంలో చిరుతల సంఖ్య 30 దాటిందని నరేంద్ర మోడీ స్పష్టం చేశారు.

# సంగారెడ్డి ఫ్యాక్టరీ ప్రమాదం కేసులో సిగాచి ఎండీ అరెస్ట్

54 మంది మృతి కేసులో కీలక పరిణామం

అమిత్ రాజ్ సిన్హాకు జ్యుడీషియల్ కస్టడీ విధించిన కోర్టు

దర్యాప్తు జాప్యంపై హైకోర్టు ఆగ్రహం

వ్యక్తం చేసిన నేపథ్యంలో అరెస్ట్

హైదరాబాద్, అక్షరకలం ప్రతినిధి

తెలంగాణలోని సంగారెడ్డి జిల్లాలో 54 మంది కార్మికుల ప్రాణాలు బలిగొన్న భారీ అగ్నిప్రమాదం జరిగిన ఆరు నెలల తర్వాత, సిగాచి ఇండస్ట్రీస్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్, సీఈఓ అమిత్ రాజ్ సిన్హాను పోలీసులు అరెస్ట్ చేశారు. అనంతరం ఆయన్ను మేజిస్ట్రేట్ ఎదుట హాజరుపరచగా, న్యాయస్థానం జ్యుడీషియల్ కస్టడీకి పంపింది. ఈ అరెస్ట్ విషయాన్ని సిగాచి కంపెనీ బీఎస్ఈ, ఎన్ఎస్ఈలకు అధికారికంగా తెలియజేసింది. అగ్నిప్రమాద ఘటనపై జరుగుతున్న విచారణలో భాగంగా శనివారం అమిత్ రాజ్ సిన్హాను రిమాండ్‌కు తరలించినట్లు పేర్కొంది. కంపెనీ కార్యకలాపాలు యథాతథంగా కొనసాగుతాయని, డిప్యూటీ గ్రూప్ సీఈఓ లిజా స్టీఫెన్ చాకో తాత్కాలికంగా బాధ్యతలు చూస్తారని వెల్లడించింది. ఈ ఏడాది జూన్ 30న పశమైలారంలోని సిగాచి పరిశ్రమలో భారీ పేలుడు సంభవించి, పెద్ద ఎత్తున మంటలు చెలరేగిన విషయం తెలిసిందే. ఈ దుర్ఘటనలో 54 మంది కార్మికులు ప్రాణాలు కోల్పోగా, మరో 33 మంది గాయపడ్డారు. ఈ ప్లాంట్‌లో టాబ్లెట్లు, క్యాప్సూల్స్‌లో ఉపయోగించే మైక్రోక్రిస్టలైన్ సెల్యులోజ్ పౌడర్‌ను తయారు చేస్తారు. ఈ ఘటనపై బీడీఎల్-భానూర్ పోలీసులు కంపెనీ యాజమాన్యంపై బీఎన్ఎస్ సెక్షన్ 105 కింద కేసు నమోదు చేశారు. అయితే, ఇన్ని రోజులుగా అరెస్టులు జరగకపోవడంపై విమర్శలు వచ్చాయి. ఈ కేసులో దర్యాప్తు జాప్యంపై గత నెలలో తెలంగాణ హైకోర్టు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. ఓ ప్రజా ప్రయోజన వ్యాజ్యం (పిల్) విచారణ సందర్భంగా, విచారణాధికారిని కోర్టుకు పిలిపించి కేసుకు సంబంధించిన అన్ని పత్రాలను సమర్పించాలని ఆదేశించింది. హైకోర్టు జోక్యం చేసుకున్న కొద్ది రోజులకే ఈ అరెస్ట్ జరగడం గమనార్హం. మృతుల కుటుంబాలకు రూ. 1 కోటి చొప్పున పరిహారం చెల్లించడానికి సిగాచి యాజమాన్యం అంగీకరించినట్లు రాష్ట్ర ప్రభుత్వం గతంలో హైకోర్టుకు తెలిపింది.

# ఆరెస్సెస్‌ను అల్ ఖైదాతో పోల్చిన మాణికం ఠాగూర్...

ఆరెస్సెస్ నుంచి నేర్చుకోవాల్సింది ఏమీ లేదు

విద్వేషం పెంపొందిస్తోందని విమర్శల

ఠాగూర్‌పై పరువునష్టం దావా వేస్తామని బీజేపీ హెచ్చరిక

రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ పై కాంగ్రెస్ ఎంపీ మాణికం ఠాగూర్ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. ఆరెస్సెస్ ను సంస్థ అల్ ఖైదా ఉగ్రవాద సంస్థతో పోల్చుతూ సంచలన వ్యాఖ్యలు చేశారు. దీనిపై బీజేపీ తీవ్రంగా స్పందించింది. ఠాగూర్‌పై పరువునష్టం దావా వేయడానికి కూడా వెనుకాడబోమని హెచ్చరించింది. వివరాల్లోకి వెళితే, కాంగ్రెస్ ఎంపీ మాణికం ఠాగూర్ మాట్లాడుతూ, “ఆరెస్సెస్ ఒక విద్వేషపూరిత సంస్థ. అది విద్వేషాన్ని వ్యాప్తి చేస్తుంది, విద్వేషాన్ని పెంచి పోషిస్తుంది. ఆ సంస్థ నుంచి నేర్చుకోవాల్సింది ఏమీ లేదు. అల్ ఖైదా ఎలాగైతే రక్తపాతంతో పనిచేస్తుందో, దేశంలో ఆరెస్సెస్ కూడా విద్వేషాన్ని వ్యాప్తి చేస్తూ అదే పని చేస్తోంది” అని తీవ్ర విమర్శలు చేశారు. ఆరెస్సెస్ సంస్థాగత శక్తిని ప్రశంసిస్తూ దిగ్విజయ్ సింగ్ చేసిన సోషల్ మీడియా పోస్ట్‌పై స్పందిస్తూ ఠాగూర్ ఈ వ్యాఖ్యలు చేశారు. ఒకప్పుడు అగ్రనేతల పాదాల వద్ద కూర్చున్న క్షేత్రస్థాయి కార్యకర్త (నరేంద్ర మోదీ) ప్రధాని కాగలగడం వారి సంస్థాగత శక్తికి నిదర్శనమని దిగ్విజయ్ పేర్కొన్నారు. మాణికం ఠాగూర్ వ్యాఖ్యలపై బీజేపీ జాతీయ అధికార ప్రతినిధి ఆర్.పి. సింగ్ ఘాటుగా స్పందించారు. “మాణికం ఠాగూర్ మాట్లాడే ముందు పదిసార్లు ఆలోచించుకోవాలి. లేకపోతే పరువునష్టం దావా ఎదుర్కోవాల్సి ఉంటుంది” అని హెచ్చరించారు. దిగ్విజయ్ సింగ్ వ్యాఖ్యలను ఆర్.పి. సింగ్ సమర్థిస్తూ, బీజేపీలో సామాన్య కార్యకర్త కూడా ముఖ్యమంత్రి, ప్రధానమంత్రి కాగలరని, కానీ కాంగ్రెస్‌లో మాత్రం సోనియా, రాహుల్, ప్రియాంక అంటూ ఒకే కుటుంబం చుట్టూ రాజకీయాలు నడుస్తాయని విమర్శించారు. కాంగ్రెస్‌లో ఇప్పుడు విశ్వసనీయ నాయకుడు లేరని, ప్రజల ముందు ఉంచడానికి సరైన విధానాలు కూడా లేవని ఆయన ఎద్దేవా చేశారు.

# హాదీని చంపిన హంతకులు భారత్‌కు పారిపోయారు

హాదీ హత్య కేసు నిందితులు భారత్‌కు పరారీ

ఈ విషయాన్ని ధృవీకరించిన బంగ్లాదేశ్ పోలీసులు

మేఘాలయ సరిహద్దు ద్వారా దేశం దాటిన వైనం

షేక్ హసీనా ప్రభుత్వ పతనంలో హాదీ కీలక పాత్ర

నిందితులను అప్పగించాలని భారత్‌తో బంగ్లా సంప్రదింపులు



హైదరాబాద్, అక్షరకలం ప్రతినిధి

బంగ్లాదేశ్‌ను కుదిపేసిన విద్యార్థి ఉద్యమ నేత షరీఫ్ ఉస్మాన్ బిన్ హాదీ హత్య కేసులో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఈ కేసులో ప్రధాన నిందితులుగా ఉన్న ఇద్దరు వ్యక్తులు భారత్‌కు పారిపోయినట్లు బంగ్లాదేశ్ పోలీసులు అధికారికంగా ప్రకటించారు. ఢాకా మెట్రోపాలిటన్ పోలీసులు (డీఎంపీ) ఆదివారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఈ వివరాలను వెల్లడించారు. ప్రధాన నిందితులు ఫైసల్ కరీం మసూద్, అలంగీర్ షేక్‌లు మేఘాలయలోని తురా నగరంలో తలదాచుకున్నట్లు గుర్తించామని అదనపు పోలీస్ కమిషనర్ నజ్రుల్ ఇస్లాం తెలిపారు. సహచరుల సాయంతో వారు హలువాఘాట్ సరిహద్దు ద్వారా మేఘాలయలోకి ప్రవేశించారని వివరించారు. అక్కడ వారికి ‘పూర్తి’, ‘సమి’ అనే ఇద్దరు వ్యక్తులు ఆశ్రయం కల్పించారని, వారిని భారత భద్రతా దళాలు అదుపులోకి తీసుకున్నట్లు తమకు అనధికారిక సమాచారం ఉందని పేర్కొన్నారు. నిందితులను అరెస్ట్ చేసి తమకు అప్పగించాలని అధికారిక, అనధికారిక మార్గాల ద్వారా భారత అధికారులతో సంప్రదింపులు జరుపుతున్నట్లు ఆయన తెలిపారు. గత ఏడాది జులై-ఆగస్టులో జరిగిన విద్యార్థి ఉద్యమంలో హాదీ కీలక పాత్ర పోషించారు. షేక్ హసీనా నేతృత్వంలోని అవామీ లీగ్ ప్రభుత్వ పతనానికి ఈ ఉద్యమమే కారణమైంది. ఈ నేపథ్యంలో డిసెంబర్ 12న ఢాకాలో ఎన్నికల ప్రచారం చేస్తుండగా, రిక్షాలో వెళుతున్న హాదీపై దుండగులు అతి సమీపం నుంచి కాల్పులు జరిపారు. తీవ్రంగా గాయపడిన హాదీ, సింగపూర్‌లోని ఆసుపత్రిలో చికిత్స పొందుతూ డిసెంబర్ 18న కన్నుమూశారు. ఈ హత్య కేసులో ఇప్పటివరకు 11 మందిని అరెస్ట్ చేశామని, వారిలో ఆరుగురు నేరాన్ని అంగీకరించారని పోలీసులు తెలిపారు. మరో 7 నుంచి 10 రోజుల్లో ఛార్జ్‌షీట్ దాఖలు చేస్తామని వెల్లడించారు.

# సినిమాలకు గుడ్ బై... విజయ్ సంచలన ప్రకటన


సినిమాలకు వీడ్కోలు పలుకుతున్నట్టు అధికారికంగా ప్రకటించిన విజయ్

పూర్తి స్థాయి రాజకీయాలకే తన సమయం కేటాయిస్తానని వెల్లడి

మలేషియాలో ‘జన నాయగన్’ ఆడియో వేడుకలో కీలక ప్రకటన

‘జన నాయగన్’ తన చివరి చిత్రమని స్పష్టం చేసిన దళపతి

2026 తమిళనాడు అసెంబ్లీ ఎన్నికలే లక్ష్యంగా పార్టీతో ముందుకు



తమిళ సూపర్‌స్టార్, ‘దళపతి’ విజయ్ తన సినీ జీవితానికి ముగింపు పలుకుతున్నట్లు అధికారికంగా ప్రకటించారు. పూర్తి స్థాయి రాజకీయాలపై దృష్టి పెట్టేందుకు నటన నుంచి తప్పుకుంటున్నట్లు స్పష్టం చేశారు. మలేషియాలోని కౌలాలంపూర్‌లో ఉన్న బుకిట్ జలీల్ నేషనల్ స్టేడియంలో, దాదాపు 90,000 మంది అభిమానుల మధ్య జరిగిన ‘జన నాయగన్’ చిత్ర ఆడియో విడుదల వేడుకలో ఆయన ఈ సంచలన ప్రకటన చేశారు. ఈ సందర్భంగా విజయ్ మాట్లాడుతూ, ప్రజాసేవ కోసమే తాను ఈ కఠిన నిర్ణయం తీసుకున్నానని తెలిపారు. “నా కోసం థియేటర్లలో నిలబడిన అభిమానుల కోసం, రాబోయే 30-33 ఏళ్లు నేను నిలబడతాను. ఈ విజయ్ ఫ్యాన్స్ కోసమే నేను సినిమాను వదిలేస్తున్నాను” అని ఆయన భావోద్వేగంగా ప్రసంగించారు. తన మూడు దశాబ్దాల సినీ ప్రయాణంలో అభిమానులు అండగా నిలిచారని, వారి రుణం తీర్చుకుంటానని అన్నారు. “నేను ఇసుకతో చిన్న ఇల్లు కట్టుకుందామని సినిమాలోకి వస్తే, మీరంతా నాకు ఒక రాజమహల్ ఇచ్చారు. మీ అందరికీ నా కృతజ్ఞతలు” అని విజయ్ పేర్కొన్నారు. హెచ్. వినోద్ దర్శకత్వంలో తెరకెక్కుతున్న ‘జన నాయగన్’ తన 69వ మరియు చివరి చిత్రమని విజయ్ ఈ వేదికగా తేల్చిచెప్పారు. అనిరుధ్ రవిచందర్ సంగీతం అందిస్తున్న ఈ సినిమా 2026 జనవరి 9న విడుదల కానుంది. విజయ్ ఈ ఏడాది ఫిబ్రవరి 2న ‘తమిళగ వెట్రి కళగం పేరుతో రాజకీయ పార్టీని స్థాపించిన విషయం తెలిసిందే. 2026లో జరగబోయే తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేయడమే లక్ష్యంగా ఆయన పార్టీ కార్యకలాపాలను ముమ్మరం చేశారు.

# గిన్నిస్ రికార్డ్ లో చోటు ప్రతిభ ఉన్న ప్రోత్సాహం కరువు















## రియల్ సాహస స్పంట్స్ విన్యాసాలు చేస్తున్న రమేష్ రాజా

**అక్షర కలం, మంచిర్యాల జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 28:**

సాహసమె తన ఊపిరిగా బ్రతుకుతు గెలుపు కోసం కఠర సాధన సాహసాలు స్పంట్స్ విన్యాసాలు చేస్తూ ఉడుకు రక్తం ఉరిమే ఉత్సాహం ప్రపంచం గుర్తించేలా ఏదైనా సాధించాలనే తపన ఆ యువకున్ని మార్షల్ ఆర్ట్స్ వైపు మళ్ళించి బాల్యం నుంచి కరాటే కుంగ్-పూ విద్యలు బ్రూస్లీ సినిమాలు చూస్తూ మార్షల్ ఆర్ట్స్ యుద్ధ విద్యలు 15, సంవత్సరాల నుండి నేర్చుకుంటూ తనకంటూ ఒక ప్రత్యేకమైన పేరు ఉండాలని ప్రాణానికి తెగించి ఎన్నో సాహస విన్యాసాలు చేస్తూ ఎన్నో విజయాలు ఎన్నో అవార్డ్స్ బహుమతులు సాధిస్తూ, జాతీయ అంతర్జాతీయ పోటీల్లో బహుమతులు సాధిస్తూ, రేయి పగలు కష్టపడుతూ గిన్నిస్ రికార్డు అచీవ్ మెంట్ అవార్డ్ కి ఎంపికయ్యాడు అదేవిధంగా ఒలంపిక్ స్థాయిలో గొప్ప సాహసం చేసి ఇండియన్ రికార్డు సాధించాలని ఎంతో కష్టపడుతున్నా సరైన ప్రోత్సాహం లేదు ఎవరైనా ఆర్థికంగా సహాయం అందిస్తే బాగుంటుంది. ఎన్నో రికార్డ్స్ సాధిస్తూ తెలంగాణ రికార్డ్స్ వరల్డ్ బుక్ రికార్డ్స్. జూనియర్స్ రికార్డ్ ఛాంపియన్ రికార్డ్ తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్ ఇండియన్ టాలెంట్స్ రికార్డ్ ఇంటర్ నేషనల్ వరల్డ్ బుక్ రికార్డ్స్ బెస్ట్ అవార్డ్స్ తెలంగాణ రియల్ సాహస వీరుడు స్ట్రాంగ్ పెన్ అవార్డ్స్ జాతీయ అవార్డ్స్. గిన్నిస్ రికార్డ్ కోసం అద్భుత సాహసాలు చేస్తున్న రియల్ హీరో గాజు ముక్కలపై చేతులుంచి దానిపై నుండి టెంపో బస్సు ట్రాక్టర్లు పోనివ్వడం కాళ్ళపై నుండి వ్యాన్లు ట్రాక్టర్లు పొట్ట పై నుండి ట్రాక్టర్లు పోనివ్వడం మోకాళ్ళపై వ్యాన్లు పోనివ్వడం తలతో 20 కేజీల ఐస్ గడ్డలను పగలగొట్టడం చాతిపై 100 కేజీల బండను పగలగొట్టడం వెనుకకు వంగి పొట్టపై 70 కేజీల బండను పగలగొట్టడం వ్యాన్ పై నుంచి లాంగ్ జంప్స్ స్పంట్స్ చేయడం కండ్లకు గంతలు కట్టి నాన్ చాక్ ఫైట్స్ చేయడం కత్తిసాము కర్రసాము త్రిబుల్ నాన్ చాక్ చేయడం కిక్సీ తో సిమెంట్ ఇటుకలు పగలగొట్టడం తలకిందులుగా నడుస్తూ గాజుపెంకులను పగలగొట్టడం బ్రేకింగ్స్ సాహసాలు చేయడం ఒకే దెబ్బతో కొబ్బరికాయను పగలగొట్టడం బ్రూస్లీ మార్షల్ ఆర్ట్స్ క్లబ్ స్థాపించాలని కోరిక వయస్సుతో సంబంధం లేకుండా అన్ని రకాల యుద్ధ కళల ప్రదర్శన ఉంటుందని ఎవరైనా వెరైటీ సాహసాలు స్పంట్స్ జమ్నాస్టిక్స్ నాన్ చాక్ ఫైటిస్ బైక్ స్పంట్స్ భారీ సాహస ప్రదర్శన చేయాలని కోరిక ఆత్మ రక్షణ కోసం ప్రతి ఒక్కరు కరాటే కుంగ్- పూ విద్యలు నేర్చుకొని పిరికితనం విడిచి ధైర్యంగా బతుకడం నేర్చుకుంటే జీవితంలో అనుకున్నది సాధిస్తారని రమేష్ రాజా తెలిపారు.

## న్యూ ఇయర్ వేడుకలను కుటుంబ సభ్యులతో జరుపుకోండి

– రోడ్లపై మద్యం తాగినా, డీజేలు పెట్టినా చట్ట ప్రకారం కఠిన చట్టేలు తప్పవు

మందమర్రి ఎస్సై రాజశేఖర్

**మందమర్రి/ చెన్నూరు డిసెంబర్ 28 అక్షర కలం ప్రతినిధి:-**



మందమర్రి పోలీస్ స్టేషన్ పరిధిలోని ప్రజలకు, యువకులు లకు ఎస్సై రాజశేఖర్ ముందస్తుగా నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలుపుతూ, ఆదివారం పలు సూచనలు చేశారు.నూతన సంవత్సర వేడుకల పేరుతో అతిగా ప్రవర్తించినా, నిబంధనలు అతిక్రమించినా చట్టపరమైన చర్యలు తప్పవని మందమరి ఎస్సై హెచ్చరిక చేశారు. డిసెంబర్ 31 రాత్రి పట్టణంలో శాంతిభద్రతలకు విఘాతం కలగకుండా పోలీస్ శాఖ పటిష్ట నిఘా ఏర్పాటు చేస్తోందని, ముఖ్యంగా యువత ఉత్సాహం తో చేసే విన్యాసాలు ప్రాణాల మీదకు తెచ్చుకోవద్దని సూచించారు.

**మద్యం తాగి వాహనం నడిపితే అంతే**

డిసెంబర్ 31 సాయంత్రం నుంచే పట్టణంలోని ప్రధాన రహదారులు, కూడళ్ల వద్ద నిరంతర డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహిస్తామని ఎస్సై స్పష్టం చేశారు. మద్యం సేవించి వాహనం నడిపినట్లు తేలితే ఏమాత్రం ఉపేక్షించకుండా అక్కడికక్కడే వాహనాలను జప్తు చేస్తామని, డ్రైవింగ్ లైసెన్స్‌లు రద్దు చేయాలని రవాణా శాఖకు సిఫార్సు చేస్తామని పేర్కొన్నారు.

**డీజేలకు నో పర్మిషన్.. రోడ్లపై రచ్చ వద్దు..**

పట్టణ పరిధిలో ఎటువంటి డీజే సౌండ్ సిస్టమ్స్‌కు అనుమతి లేదని, ఆయన స్పష్టం చేశారు. అధిక శబ్దాలతో ఇరుగుపొరుగు వారికి, వృద్ధులకు, రోగులకు ఇబ్బంది కలిగిస్తే కఠిన కేసులు నమోదు చేస్తామన్నారు. బహిరంగ ప్రదేశాల్లో, రహదారుల పైన మద్యం సేవించడం చట్టరీత్యా నేరమని, అటువంటి వారిని వెంటనే అదుపులోకి తీసుకుంటామని హెచ్చరించారు.

**రేసింగ్‌లు చేస్తే క్రిమినల్ కేసులు**

యువత బైక్‌లపై రేసింగ్‌లు చేయడం, సైలెన్సర్లు తొలగించి అతి వేగంగా ప్రయాణించడం వంటివి చేస్తే వాహనాలు సీజ్ చేయడంతో పాటు వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని ఎస్సై తెలిపారు.న్యూ ఇయర్ వేడుకలను కుటుంబ సభ్యులతో కలిసి ఆనందంగా జరుపుకోవాలని, చట్టాన్ని చేతుల్లోకి తీసుకుంటే పరిణామాలు తీవ్రంగా ఉంటాయని ఆయన హెచ్చరించారు.

## కుక్క మృతితో విషాదంలో కుటుంబ సభ్యులు.

**అక్షర కలం పెద్దవూర...**



కన్న కూతురు లాగా అల్లారం ముద్దుగా పెంచుకున్న కుక్క మృతి తోవిషాదంలో విషాదం నెలకొంది ఆ కుటుంబంలో వివరాలకు వెళ్తే తోకల సైదులు ఈశ్వర దంపతులు పెంచుకున్న కుక్క పింకీ ఆదివారం ఉదయం రోడ్డు ప్రమాదంలో మృతి చెందడంతో కుటుంబ సభ్యులు మనిషి వలె అంత్యక్రియ లు నిర్వహించి పెంపుడు కుక్కపై ఉన్న ప్రేమను చాటుకున్నారు. ఆదివారం ఉదయం కుక్క రోడ్డు ప్రమాదంలో మృతితో భార్యాభర్తలు కన్నీరు మున్నీరవుతూ తమ బాధను వెల్లబుచుకున్నారు . ఈ సందర్భంగా కుక్క యజమానురాలు తోకలే మేదరి ఈశ్వరమ్మ సైదులు దంపతులు మాట్లాడుతూ తమ పెంపుడు కుక్కను మూడు సంవత్సరాల క్రితం మున్నూరు నుంచి తెచ్చుకొని తమ కన్న కూతురు వలె పెంచుకుంటూ ఉంటున్నామని ,రోడ్డు ప్రమాదంలో కుక్క పింకీ మరణంతో జీర్ణించలేక పోతున్నామని ,వన్యప్రాణులు, పెంపుడు జంతువులపై తమకున్న ప్రేమను తెలియజేస్తూ కన్నీరు మున్నీరయ్యారు.

## గ్రామాలకు సర్పంచులే గుండెకాయలు

సంక్షేమ ఫలాలు ప్రతీ పేదవాడికి అందాలి

సర్పంచుల సన్మానం కార్యక్రమంలో మంత్రి శ్రీధర్ బాబు

సర్పంచ్ పదవి కాదు- పల్లె బాధ్యత ముఖ్యం

మహేశ్వరం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కె ఎల్ ఆర్



**మహేశ్వరం, డిసెంబర్ 28, (అక్షర కలం)**

రంగారెడ్డి జిల్లా సర్పంచుల సన్మాన కార్యక్రమంలో జిల్లా ఇంచార్జి మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు,మహేశ్వరం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కె ఎల్ ఆర్‌పాల్గొన్నారు.ఈ సందర్భంగా మహేశ్వరం, కందుకూరు మండలాల్లో విజయం సాధించిన 26 మంది సర్పంచులను అభినందించారు. హస్తంపార్టీ నేతల గెలుపునకు కృషి చేసిన కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి కి అభినందనలు తెలిపారు మంత్రి శ్రీధర్ బాబు సహా జిల్లా నేతలు.శంషాబాద్ లో జరిగిన సమావేశంలో ఉమ్మడి రంగారెడ్డి జిల్లా డీసీసీ అధ్యక్షులు, ఎమ్మెల్యేలు, సర్పంచులు సహా ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## ఎలిగేడ్ లో ఘనంగా కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావం దినోత్సవ వేడుకలు

**పెద్దపల్లి డిసెంబర్ 28 అక్షర కలం**

ఆదివారం రోజున ఎలిగేడు మండలం కేంద్రములో కాంగ్రెస్ పార్టీ 141 వ ఆవిర్భావం దినోత్సవ వేడుకలు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు ఘనంగా నిర్వహించారు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సామ రాజేశ్వర రెడ్డి కాంగ్రెస్ పార్టీ జెండాను ఎగుర వేశారు అనంతరం స్వీట్లు పంపిణీ చేసి , కాంగ్రెస్ పార్టీ నాయకులు మండల ప్రజలకు కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ శుభాకాంక్షలు తెలియజేసారు. ఈ కార్యక్రమములో యూత్ కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు దుగ్యాల సంతోష్ రావు ,మండలం కాంగ్రెస్ పార్టీ సర్పంచులు కప్పల ప్రవీణ్, పల్లేర్ల వెంకటేశ్ గౌడ్ ,ఏలేటి వెంకట్ రెడ్డి ,రంగు లత శ్రీనివాస్ ,సుల్తానా పూర్ మాజీ సర్పంచ్ వేంకటేశ్వర రావు ,ఎలిగేడు మాజీ ఉప సర్పంచ్ వేంకటేశ్వర రావు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రమేష్ బాబు ,సుధాకర్ రెడ్డి ,తిరుపతి గౌడ్ రైతు సంఘం నాయకులు,యువకులు పాల్గొన్నారు.



## ఉప్పుగడ్డ తాండ గ్రామాన్ని ఉత్తమ గ్రామ పంచాయతీగా తీర్చిదిద్దుతా

ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలను పేద ప్రజలకు అందించడమే లక్ష్యం

గ్రామంలో ఉన్న సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తా

నూతన గ్రామపంచాయతీ భవనం కోసం ఏర్పాటు కు కృషి చేస్తా

ఉప్పుగడ్డ తాండ గ్రామ సర్పంచ్ రాజు నాయక్

**మహేశ్వరం, డిసెంబర్ 28,( అక్షర కలం)**



ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలను పేద ప్రజలకు అందించడమే లక్ష్యం అని ఉప్పుగడ్డ తాండ గ్రామ సర్పంచ్ రాజు నాయక్ అన్నారు. ఉప్పుగడ్డ తండా గ్రామ సర్పంచ్ రాజు నాయక్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఆయన తోపాటు ఉప సర్పంచ్ వార్డ్ మెంబర్లు కూడా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ రాజు నాయక్ మాట్లాడుతూ గ్రామాన్ని అని రంగాలలో అభివృద్ధి చేయడమే లక్ష్యంగా పనిచేస్తానని రాజు నాయక్ అన్నారు. గ్రామ ప్రజా సంక్షేమ అభివృద్ధి లక్ష్యంగా పని చేస్తూ గ్రామంలో ఉన్న పేద ప్రజలకు ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను అందించడమే లక్ష్యంగా పని చేస్తానని అన్నారు. ఎంతో కాలంగా పేద ప్రజలు ఎదురు చూస్తున్న సొంత ఇంటి కళను కాంగ్రెస్ ప్రభుత్వం నెరవేర్చిందని మా గ్రామంలో కూడా ఇందిరమ్మ ఇండ్లను పేద ప్రజలకు ఇవ్వడం జరిగిందని లేని వారు కూడా గ్రామంలో ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు అందించడం లక్ష్యం అన్నారు. గత పది సంవత్సరాలలో టిఆర్ఎస్ ప్రభుత్వం ఇవ్వలేని రేషన్ కార్డులు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిందని, ఇలా అనేక సంక్షేమ పథకాలను కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తుందని మా గ్రామంలో పేద ప్రజలకు ఎలాంటి ఇబ్బంది లేకుండా సంక్షేమ పథకాలు అందించడం జరుగుతుందని అలాగే గ్రామంలో నూతన గ్రామ పంచాయతీ ఏర్పాటు సిసి రోడ్లు, డ్రైనేజ్,వాటర్, గ్రంథాలయం నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పన గ్రామంలో పేద ప్రజలకు ఎలాంటి సహాయం కావాలన్నా చేయడానికి సిద్ధంగా ఉన్నానని గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడమే లక్ష్యంగా పనిచేస్తానని రాజు నాయక్ అన్నారు.

## ప్రజా సేవలో తొమ్మిదిరేకుల గ్రామం ఆదర్శంగా నిలవాలి

మాజీ జెడ్పీటీసీ తాండ్ర విశాల శ్రవణ్ రెడ్డి

**అక్షరకలం కేశంపేట**

కేశంపేట మండలంలోని తొమ్మిదిరేకుల గ్రామ నూతన పాలకవర్గం బాధ్యతాయుతంగా పనిచేసి గ్రామాభివృద్ధిలో సరికొత్త అధ్యాయాన్ని సృష్టించాలని కేశంపేట మాజీ జెడ్పీటీసీ శ్రీమతి తాండ్ర విశాల శ్రవణ్ రెడ్డి ఆకాంక్షించారు. గ్రామ నూతన సర్పంచ్ బి. కవితా కరుణాకర్ రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విజయోత్సవ సభలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన సర్పంచ్ కవితా కరుణాకర్ రెడ్డితో పాటు ఉప సర్పంచ్ మరియు వార్డు సభ్యులను విశాల శ్రవణ్ రెడ్డి శాలువాలు కప్పి, పూలమాలలతో ఘనంగా సన్మానించారు. ప్రజా తీర్పును గౌరవిస్తూ, ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకోవాలని ఆమె కోరారు.అనంతరం ఆమె మాట్లాడుతూ.. గ్రామంలో మౌలిక సదుపాయాల కల్పన, పారిశుధ్యం మరియు తాగునీటి సమస్యల పరిష్కారానికి నూతన పాలకవర్గం ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. గ్రామాభివృద్ధికి తన వంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని, అందరూ సమష్టిగా పనిచేసి తొమ్మిదిరేకులను మండలంలోనే మేటి గ్రామంగా తీర్చిదిద్దాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో గ్రామానికి చెందిన ముఖ్య నేతలు, వార్డు సభ్యులు, యువకులు మరియు గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొని నూతన పాలకవర్గానికి శుభాకాంక్షలు తెలిపారు.



అక్షరకలం
తెలుగు దినపత్రిక

## సంపాదకీయం...

# చెక్‌డ్యాంలపై దాడి భవిష్యత్తుపై దాడే!

ఉమ్మడి ఏపీలో దశాబ్దాల పాటు నిర్లక్ష్యం కారణంగా తెలంగాణ రైతులు నిరుత్సాహానికి గురయ్యారు. అస్థిర వర్షాలు, నిరంతర కరువులతో పూర్తిగా నిరాశలో కూరుకుపోయారు. అట్లాంటి కష్టకాలంలో చెక్‌డ్యాంలు వారిలో కొత్త ఆశలు కలిగించాయి. కాలక్రమంలో చెక్‌డ్యాంలు సాగునీటి భద్రతకు మూలస్తంభాలుగా నిలిచాయి. అవి అన్నదాతలను నిరాశ, నిస్పృహల నుంచి ఆశాభరిత జీవితం వైపు నడిపించాయి. వాగులు, నదులపై కాంక్రీట్, మట్టి, రాళ్లతో తక్కువ వ్యయంతో కట్టిన అడ్డుగోడలే చెక్‌డ్యాంలు. ఇవి వర్షపు నీటిని నిల్వ చేసేందుకు బాగా ఉపయోగపడతాయి. ఇవి నీటి ప్రవాహాన్ని తగ్గిస్తాయి. మట్టి కోతకు గురికాకుండా అరికడతాయి. భూమిలోకి నీరు ఇంకేలా చేసి భూగర్భజలాలు పెరిగేందుకు దోహదపడతాయి. కరువు పీడిత ప్రాంతాల్లో వర్షపు నీటి సేకరణకు ఇవి ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొందిన ఉత్తమ పరిష్కార మార్గాలు. వర్షాభావ ప్రాంతాల్లో భూగర్భ జలాల రీచార్జిలో చెక్‌డ్యాంలు కీలకపాత్ర పోషిస్తాయని అంతర్జాతీయ నీటి నిర్వహణ సంస్థ (ఐడబ్ల్యూఎంఐ) పేర్కొన్నది. ఇవి ఉపరితల నీటి ప్రవాహాలను ఒడిసిపట్టి భూగర్భ జలాలను పెంచుతాయని, నీటి భద్రతను మెరుగుపరుస్తాయని, వాతావరణ మార్పులను నిరోధిస్తాయని ఈ సంస్థ విస్తృత అధ్యయనంలో నిరూపితమైంది. చెక్‌డ్యాంల నిర్మాణ ఫలితంగా వ్యవసాయ దిగుబడులూ పెరిగాయని ఈ సంస్థ నొక్కిచెప్పింది. ఐక్యరాజ్య సమితి అనుబంధ సంస్థలు (ఎఫ్‌ఏవో, యూఎన్‌డీపీ, యూఎన్‌ఈపీ) చెక్‌డ్యాంల నిర్మాణానికి మద్దతిస్తున్నాయి. ఎఫ్‌ఏవో తన వాటర్‌షెడ్ మార్గదర్శకాల్లో చెక్‌డ్యాంలను చేర్చింది. కరువు నివారణ ప్రాజెక్టుల్లో భాగంగా చెక్‌డ్యాంల నిర్మాణానికి యూఎన్‌డీపీ నిధులను సమకూర్చింది. ఐక్యరాజ్య సమితి సుస్థిరాభివృద్ధి లక్ష్యాన్ని (ఎస్‌డీజీ–6: శుభ్రమైన నీరు, పారిశుద్ధ్యం) సాధించేందుకు తక్కువ ఖర్చుతో కూడిన, వికేంద్రీకృత పరిష్కారాలుగా చెక్‌డ్యాంలను ఐరాస గుర్తించింది. భారతదేశంలో చెక్‌డ్యాంల నిర్మాణాలకు సంబంధించి చారిత్రక మూలాలున్నాయి. ఇవి పూర్తిగా కొత్త నిర్మాణాలేమీ కావు. శతాబ్దాల నుంచి నీటిసంరక్షణలో కీలకపాత్ర పోషిస్తున్నాయి. సింధు లోయ నాగరికత కాలంలోనే ధోలవీర, హరప్పా ప్రాంతాల్లో చిన్న డ్యాంలు, చిన్నచిన్న కట్టల (ఎబీనిటబ) నిర్మాణాల ఉన్నట్టు ఆధారాలు లభించాయి. క్రీ.శ. 2వ శతాబ్దంలో చోళ రాజు కరికాలుడు తమిళనాడులోని కావేరి నదిపై కట్టించిన కల్లనై డ్యాం అత్యంత ప్రసిద్ధమైన, పురాతనమైన చెక్‌డ్యాంగా చెప్పవచ్చు. ఇది ఇప్పటికీ వినియోగంలో ఉండి, సాగునీటి అవసరాలను తీరుస్తున్నది. అంతేకాదు, ప్రపంచంలో ఇంకా వాడుకలో ఉన్న అతి పురాతన సాగునీటి ప్రాజెక్టుల్లో ఇది కూడా ఒకటి కావడం విశేషం. దేశానికి స్వాతంత్ర్యం వచ్చాక 1960లలో చెక్‌డ్యాంల నిర్మాణాలు మొదలయ్యాయి. కరువు ప్రాంతాల అభివృద్ధి (డీపీఏపీ) వంటి కార్యక్రమాలు కరువు ప్రభావిత ప్రాంతాల్లో భూగర్భ జలాల రీచార్జికి ఎంతగానో దోహదపడ్డాయి. 1980–90లలో రాజస్థాన్, గుజరాత్‌లో ఎన్జీవోలు, పలు సంస్థల ప్రభావంతో వీటి నిర్మాణాలు ఊపందుకున్నాయి. రైతులను కరువు నుంచి కాపాడుతున్న చెక్‌డ్యాంలు ఇప్పుడు తెలంగాణకు అత్యంత అవసరం. ఇవి అన్నదాతలకు జీవనాధారం కల్పించడమే కాకుండా పర్యావరణ పరిరక్షణకూ తోడ్పడతాయి. తెలంగాణ ఏర్పడకముందు ఉమ్మడి ఏపీ ప్రభుత్వం నీటిపారుదల ప్రాజెక్టుల విషయంలో ఆంధ్ర, రాయలసీమల ప్రాంతాలకు అధిక ప్రాధాన్యం ఇచ్చింది. దాంతో తెలంగాణలోని గోదావరి బెల్ట్ ప్రాంతం పూర్తిగా నిర్లక్ష్యానికి గురైంది. ఆంధ్ర ప్రాంతానికి పెద్దపీట వేయడం, తెలంగాణ సాగునీటి అవసరాలను గాలికొదిలేయడంతో తెలంగాణ రైతులు వర్షపునీటిపై, భూగర్భ జలాలపై ఆధారపడి వ్యవసాయం చేయాల్సిన దుస్థితి ఏర్పడింది. నాటి వలస ప్రభుత్వాలు పట్టించుకోకపోవడంతో గత ఆరు దశాబ్దాలుగా అనేక చెరువులు పూడిపోయాయి. దాంతో 1960లో 48 శాతంగా ఉన్న సాగు భూమి 1998 నాటికి 11 శాతానికి పడిపోయింది. బోరుబావులు ఎండిపోవడం, పంటలు నష్టపోవడం, అప్పుల భారం పెరగడం ? లాంటివన్నీ కలగలిసి వేలాది మంది తెలంగాణ రైతులను ఆత్మహత్యలకు పురికొల్పాయి. తెలంగాణ వ్యవసాయంపై చూపిన ఈ వివక్ష ప్రాంతీయ అసమానతలను మరింత పెంచి, స్వరాష్ట్ర ఉద్యమానికి ఒక కారణమైంది. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుతో సాగునీటిరంగంలో విప్లవాత్మక మార్పులు వచ్చాయి. 'ప్రతి ఎకరానికి నీరు' అన్న నినాదంతో తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కే చంద్రశేఖరరావు సాగునీటిరంగాన్ని ప్రధాన ఎజెండాగా ఎంచుకున్నారు. విప్లవాత్మక ఆలోచనలతో సాగునీటిపారుదల ప్రాజెక్టుల నిర్మాణాలకు అంకురార్పణ చేశారు. మిషన్ కాకతీయ పథకంలో భాగంగా 46 వేలకు పైగా చెరువులను పునరుద్ధరించారు. గోదావరి జలాలను సద్వినియోగం చేసుకునేందుకు ప్రపంచంలోనే అతిపెద్ద ఎత్తిపోతల పథకం కాళేశ్వరాన్ని నిర్మించారు. 2022 నాటికి బీఆర్‌ఎస్ ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా సుమారు 1,250 చెక్‌డ్యాంలు నిర్మించింది. ఈ నిర్మాణాలు రెండు దశల్లో జరిగాయి. ఉత్తర తెలంగాణలోని కరీంనగర్, రాజన్న సిరిసిల్ల జిల్లాల్లో మానేరు నది, మూలవాగు వెంబడి 24 చెక్‌డ్యాంలు కట్టారు. తత్ఫలితంగా ఒకప్పుడు కరువుకు చిరునామాగా ఉన్న తెలంగాణ పల్లెలు ఇప్పుడు ధాన్యాగారాలుగా మారాయి. నదులు, వాగులకు ఇరువైపులా సాగు చేసుకునే చిన్న, సన్నకారు రైతుల జీవితాల్లో చెక్‌డ్యాంలు వెలుగులు నింపాయి. వర్షపు నీటికి అడ్డుకట్టవేసి నదులు, వాగులపై చిన్నపాటి జలాశయాలను సృష్టించడంతో ఏడాది పొడవునా సాగునీళ్లు అందుబాటులోకి వచ్చాయి. మోటర్ల సాయంతో ఖరీఫ్, రబీ సీజన్లలో సాగు సాధ్యమైంది. భూగర్భ జలాలు 5–10 అడుగులు పెరిగి బావులు మళ్లీ నిండాయి. పంట దిగుబడి స్థిరంగా ఉండి, సాగు ఖర్చులు తగ్గి రైతుల ఆదాయం పెరిగింది. చేపల పెంపకం అదనపు ఆదాయంగా మారింది. చెక్‌డ్యాంల నిర్మాణ ఫలితంగా ఒకప్పటి బీడు భూములు వరి పొలాలుగా మారాయి. ఫలితంగా సాగు భూమి 284 శాతం పెరిగి 90 లక్షల ఎకరాలకు చేరుకున్నది. దాంతో ధాన్యం ఉత్పత్తిలో దేశంలోనే తెలంగాణ అగ్ర స్థానానికి చేరుకున్నది. రాష్ట్రం నుంచి కరువు పరారైంది. వలసలు పూర్తిగా తగ్గిపోయాయి. రైతుల ఆదాయం పెరిగి భవిష్యత్తుపై వారికి భరోసా ఏర్పడింది. కానీ, తెలంగాణ రైతులు ఎన్నడూ ఊహించని భయానక ఘటనలు ఇటీవల చోటుచేసుకుంటున్నాయి. రెండేండ్ల క్రితం మేడిగడ్డ ఘటన జరిగితే, గత 30 రోజుల్లోనే రెండు పెద్ద పర్యావరణ విధ్వంసాలు జరిగాయి. మానేరు నదిపై నిర్మించిన రెండు చెక్‌డ్యాంలలో ఈ ఏడాది నవంబర్ 21న గుంపుల–తనుగుల వద్ద, డిసెంబర్ 17న అడవి సోమనపల్లి వద్ద చెక్ డ్యాంలు కూలిపోయిన ఘటనలు జరిగాయి. వీటిపైఅనేక ప్రశ్నలు ఉత్పన్నమవుతున్నాయి. నిర్మాణ లోపాల వల్లే చెక్‌డ్యాంలు కూలిపోయాయని కొందరు చెప్తున్నారు. కానీ, ఈ వాదన క్షేత్రస్థాయి పరిస్థితులకు విరుద్ధంగా ఉందనిపిస్తున్నది. ఎందుకంటే నీటిని నిల్వ చేయడానికి కట్టిన ఏ నిర్మాణంలోనైనా లోపాలుంటే, నీరు లీక్ అవుతుందే కానీ నిల్వ ఉండదు. ఉదాహరణకు, తనుగుల–గుంపుల దగ్గర మూడు చెక్ డ్యాంలు నిర్మించారు. ధ్వంసమైన చెక్‌డ్యాం ఎగువ భాగంలో మరో చెక్‌డ్యాం ఉంది. అందులో నీరు నిండుగా ఉంది. కానీ, దిగువ భాగంలోని మరో చెక్‌డ్యాంలో నిర్మాణ లోపాల వల్ల నీరు ఎప్పుడూ నిల్వ ఉండదని రైతులు చెప్పారు. మధ్యలో ఉన్న తనుగుల–గుంపుల చెక్‌డ్యాంలో అటువంటి సమస్యలు లేవు. ఈ ఏడాది వర్షాలు తగ్గుముఖం పట్టాక నవంబర్ దాకా కూడా ఈ చెక్‌డ్యాంలో పుష్కలంగా నీటి నిల్వ ఉంది. అందుకే రైతులు వందల మీటర్ల పొడవునా పైప్‌లైన్లు వేసుకొని వరి సాగు చేశారు. ఒకవేళ నిర్మాణ లోపాలుంటే రైతులు అంత మొత్తం ఖర్చు పెట్టి పైప్‌లైన్లు వేసుకునేవారు కాదు. అంతేకాదు, వాగు రెండు వైపులా దాదాపు వెయ్యి ఎకరాలకు పైగా పంటలు పండేవి కావు. మన దేశంలో పర్యావరణ చట్టాలు ఎంత కఠినంగా అమలవుతున్నాయో అందరికీ తెలుసు. ఒక్క చెట్టును నరికినా జైలు శిక్ష విధిస్తారు. అలాంటప్పుడు చెక్‌డ్యాంలను కూలకొట్టడం ఎంత పెద్ద నేరమో స్పష్టంగా అర్థమవుతున్నది. చెట్ల నరికివేతను అడ్డుకుని సుమోటో ఆదేశాలు జారీచేసే వ్యవస్థలు ఈ ఘటనలపై ఇప్పుడు మౌనం వహిస్తే ఇ లాంటి దాడులు మరిన్ని జరిగే ప్రమాదమున్నది. ఇంజినీర్లు ఫిర్యాదు చేసినా పోలీసులు ఎటువంటి చర్యలు తీసుకోకపోవడం ఆశ్చర్యం కలిగిస్తున్నది. ఎవరినీ అరెస్ట్ చేయకపోవడం వల్ల ఈ దుశ్చర్యల వెనుక బలమైన అసాంఘిక శక్తులు ఉన్నట్టు స్పష్టమవుతున్నది. తమంతట తాముగా బృందాలు ఏ ర్పాటు చేసుకొని గస్తీ తిరగాల్సిన పరిస్థితి వస్తుందేమోనని రైతులు ఇప్పుడు ఆందోళన పడుతున్నారు. ఇన్నాళ్లూ మానేరు వాగు నీళ్లు వృథాగా సముద్రంలో కలిసిపోయేవి. కానీ, చెక్‌డ్యాంల నిర్మాణం తర్వాత వందల ఎకరాలు సాగులోకి వచ్చాయి. దశాబ్దాల కరువు మాయమైంది. రైతుల ఆర్థిక సమస్యలు తగ్గిపోయాయి. చెక్‌డ్యాంల మూలంగానే వ్యవసాయం బాగుపడిందని రైతులు భావిస్తున్నారు. వాస్తవానికి ఆ నిర్మాణాల వల్లనే వారు పంటలు పండించి ఆర్థిక స్థిరత్వం సాధిస్తున్నారు. ఈ నేపథ్యంలో రైతుల ప్రయోజనాలకు ప్రభుత్వం ప్రాధాన్యం ఇవ్వాలి. ఎవ్వరి ఒత్తిళ్లకు లొంగకుండా నిష్పక్షపాతంగా విచారణ జరిపి దోషులపై చర్య తీసుకోవాలి. నీటి–పర్యావరణ చట్టాలను కఠినంగా అమలు చేయాలి. ఇలాంటి ఘటనలపై కఠినంగా వ్యవహరించకపోతే నదులు ఎండిపోతాయి. పొలాలు మళ్లీ బీడువారుతాయి. రైతుల ఆశలు అడుగంటిపోతాయి. అందుకే రైతుల కోసం మనందరం నిలబడదాం? చెక్‌డ్యాంలను కాపాడుకుందాం!

## నూతన క్యాలెండర్ ఆవిష్కరణ



అక్షర కలం షాద్నగర్

ఈ సందర్భంగా అధ్యక్షులు మేడియా పెంటయ్య, గౌరవాధ్యక్షులు సాయికృష్ణ మాట్లాడుతూ మున్నూరు కాపు నూతన క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమానికి విచ్చేసి వేదికను అలంకరించిన కుల పెద్దలకు,కుల బంధువులకు అందరికీ ప్రత్యేక నమస్కారాలు తెలిపారు. మున్నూరు కాపు సంఘం నుంచి నూతనంగా ఎన్నికైన సర్పంచులు, ఉప సర్పంచ్లు,వార్డ్ మెంబర్లకు,శుభాకాంక్షలు తెలిపారు. కుల సంఘంలోని సభ్యులకు ఎలాంటి సమస్యలు ఎదురైన ప్రతి ఒక్కరు స్పందించి



ఆ సమస్యను తీర్చడానికి ముందుకు రావాలని అన్నారు. సంఘ%శీ% అభివృద్ధికి ప్రతి గ్రామంలో మున్నూరు కాపు సంఘా కమిటీలను ఏర్పాటు చేసి ప్రతి నెల మీటింగ్ నిర్వహించి సంఘ సమస్యలు ఏమైనా ఉంటే సంఘ సభ్యులు చర్చించుకుని పరిష్కరించుకోవాలని అన్నారు. సమస్య తీరని ఎడల తాలూకా అధికారులను సంప్రదించి సలహాలు సూచనలు తీసుకోవాలని అన్నారు. మున్నూరు కాపు షాద్నగర్ తాలూకా సంఘం నిర్వహించే మీటింగ్లకు తప్పనిసరిగా గ్రామాల నుండి ప్రతి ఒక్కరు హాజరై సంఘ అభివృద్ధికి తోడ్పడాలని అన్నారు. నూతనంగా ఎన్నికైన సర్పంచులు డిప్యూటీ సర్పంచులు వార్డ్ మెంబర్లకు పార్టీల సపోర్ట్ తో పాటు సంఘం సపోర్టు 100% ఉంటుందని అన్నారు. మున్నూరు కాపు సభ్యులు అంచలాంచలుగా ఎదిగి ఉన్నత పదవులు పొందాలని అన్నారు. సంఘం సభ్యుల్లో ఎవరైనా బీదవారు ఉన్నట్లయితే వారికి ఆర్థిక సాయం అందించడానికి గ్రామ సంఘంలతో పాటు తాలూకా సంఘం ముందుంటుందని అన్నారు. సంఘం సభ్యుల సమన్వయంతో సంగాభివృద్ధికి పాటుపడాలని అన్నారు. సంఘం సభ్యుల్లో గతంలో ఉన్న సర్పంచులు నూతనంగా ఎన్నికైన సర్పంచులకు సలహాలు సూచనలు ఇవ్వాలని అన్నారు. మున్నూరు కాపు సంఘాన్ని పార్టీలకతీతంగా ముందుకు తీసుకోవాలని అన్నారు. సేవా కార్యక్రమంలో ఎల్లప్పుడూ ముందుండే సంఘమేదైనా ఉందంటే అది మున్నూరు కాపు సంఘమే అని అన్నారు. ఆర్థికంగా ముందున్నప్పటికీ రాజకీయంగా వెనుకబాటుకు గురైన సంఘం మన మున్నూరు కాపు సంఘం అని అన్నారు. భవిష్యత్తులో రాజకీయ వెనుకబాటు ను అధికమించి ముందుండటానికి ప్రయత్నించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్నూరు కాపు(పటేల్) సంఘం అధ్యక్షుడు మేడిగ పెంటయ్య, శ్రీనివాస్ గౌరవాధ్యక్షులు మంచిరేవుల సాయికృష్ణ, మంచిరేవుల అశోక్, గండు నారాయణ, మల్చలం మురళి, శ్రీశైలం,దామోదర్, మల్చలం వెంకటేష్,నూతనంగా ఎన్నికైన సర్పంచులు పల్లె ఆనంద్ కుమార్ కొండారెడ్డిపల్లి సర్పంచ్ జకారం సర్పంచ్ నాయినోన్పల్లి చంద్రశేఖర్ జిల్లెడు సర్పంచ్ బేకేం మౌనిక శేషిదర్ ముష్టిపల్లి సర్పంచ్ కన్నా జంగయ్య వీరన్నపల్లి సర్పంచ్ హాజిపల్లి లక్ష్మమ్మ ఉప సర్పంచ్లు సంతాపూర్ ఉపసర్పంచ్ బిజారం అంజయ్య హాజీపల్లి ఉపసర్పంచ్ ఇస్నాతి గంగాధర్ ముష్టిపల్లి ఉప సర్పంచ్ కన్నా మల్లేష్ అల్వాల ఉప సర్పంచ్ తిరుమలరెడ్డి మల్లేష్ మరియు వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## హనుమాన్ దేవాలయం ప్రక్కన ఉన్న చారిత్రాత్మక పీర్ల బావి కు పునరుద్ధరణ

అక్షర కలం షాద్నగర్





రంగారెడ్డి జిల్లా షాద్నగర్ పట్టణంలోని 10వ వార్డులో గల హనుమాన్ దేవాలయంలో ఉన్న చారిత్రాత్మక కట్టడం, పురావస్తు స్థితిలో ఉన్న పీర్ల బావి ను పునరుద్ధరించాలనే ఉద్దేశంతో బజరంగ్‌దళ్ వారి ఆధ్వర్యంలో విశేష ఉత్సాహంతో శుభ్రత మరియు శ్రమదాన కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో బజరంగ్‌దళ్ నాయకులు, ఇతర సేవా సంస్థల ప్రతినిధులు, కార్యకర్తలు, యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొని పీర్ల బావి లో పేరుకుపోయిన మట్టి, చెత్తను తొలగిస్తూ ఉత్సాహంగా సేవలందించారు. ఈ కార్యక్రమంలో షాద్నగర్ పట్టణ అధ్యక్షులు కోరమోని హరీ భూషణ్ పటేల్, సీఎస్కే కాలనీ అధ్యక్షులు బంటారం మహేష్ గౌడ్, బీజేపీ సీనియర్ నాయకులు వెంకటయ్య యాదవ్, టీఆర్ఎస్ సీనియర్ నాయకులు బిక్షపతి , చరక శివ, తదితరులు పాల్గొన్నారు. అన్ని రాజకీయ పార్టీలకు అతీతంగా సనాతన ధర్మానికి ప్రతీకగా నిలిచిన ఈ చారిత్రాత్మక పీర్ల బావి ను అభివృద్ధి దిశలో నడిపించేందుకు అందరూ నడుము కట్టి ముందుకు రావడం అభినందనీయమని పలువురు నాయకులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా షాద్నగర్ పట్టణ అధ్యక్షులు కోరమోని హరీ భూషణ్ పటేల్ మాట్లాడుతూ, "సనాతన ధర్మాన్ని ప్రతిబింబించే ఇలాంటి చారిత్రాత్మక కట్టడాల సంరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత. రాజకీయాలకు అతీతంగా అందరూ కలిసికట్టుగా ముందుకు వచ్చి ఈ పీర్ల బావి ను పునరుద్ధరించడం గర్వకారణం. ఇలాంటి సేవా కార్యక్రమాలు భవిష్యత్తులో మరింత విస్తృతంగా కొనసాగాలి" అని తెలిపారు. ఈ కార్యక్రమం స్థానిక ప్రజల్లో మంచి స్పందనను పొందింది. పీర్ల బావి ని పూర్వ వైభవానికి తీసుకురావడానికి అవసరమైన తదుపరి చర్యలు చేపడతామని నిర్వాహకులు వెల్లడించారు.

# నాయక ఏమిటిది మాట ఇచ్చావ్ మరిచావ్

నక్ష రోడ్డు ను ఖబ్జా చేసి గుంతలు చేసిన వైనం

న్యాయం చేయాలనీ మక్త గ్రామస్తుల నిరసన

ఎమ్మెల్యే గారు మాకు న్యాయం చేయండి

మాపై కుట్ర చేస్తే.... సహించబోమని మక్బుల్ హెచ్చరిక.


అక్షర కలం ఫరూకనగర్








ఫరూకనగర్ మండల్ ఉపరిగడ్డ గ్రామపంచాయతీ మాక్త :గెలిచినా ఓడినా ఊరు రూపురేకలు మారుస్తా అంటివి, మాట తప్పను అని బాండ్ కూడా రాసిస్తివి. మరి ఇప్పుడు ఓడిపోయినా తరువాత ఉన్న నక్ష బాటను తవ్వి రాకపోకలు చేయకుండా చేస్తివి ఇదెక్కడి న్యాయం నాయక అని మక్త గ్రామస్తులు వాపోతున్నారు. షాద్ నగర్ నియోజకవర్గం ఫరూక్ నగర్ మండలం ఊపరిగడ్డ గ్రామ పంచాయతీ లో గల 8 వ వార్డు మక్త గ్రామానికి చెందినది. మొన్న జరిగిన స్థానిక పంచాయతీ ఎన్నికల్లో ఉప్పరిగడ్డ గ్రామ సర్పంచ్ గా కాంగ్రెస్ నుండి గజేందర్ నాయక్ సర్పంచ్ కొరకు నిలబడ్డాడు. ఈ సందర్బంగా 8 వ వార్డు మక్త గ్రామస్థులను కలిసి మీరు నాకు సపోర్ట్ చేసి సర్పంచ్ గా గెలిపిస్తే ఊరు రూపురేకలు మార్చి మక్త గ్రామాన్ని అభివృద్ధి పథం లో తీసుకెళ్తానని బాండ్ పేపర్ పై రాసిచ్చాడు. అతని మాటలు నమ్మిన మక్త గ్రామస్తులు మూకమ్మడిగా కాంగ్రెస్ పార్టీ కు ఓటు వేశారు. కానీ దురదృష్టం కొద్దీ గజేందర్ నాయక్ ఎన్నికల్లో ఓడిపోయాడు. అయితే గ్రామానికి చెందిన నక్ష బాట ను గుంతలు గుంతలుగా ఉన్నందున దానికి మట్టి పోసి మారమ్మత్తు చేయాలనీ గజేందర్ ను గ్రామస్తులు అడిగారు. నేను ఓడిపోయాను నా వద్ద డబ్బులు లేవు అని ఏమి చేసుకుంటారో చేసుకోండి అని భయభ్రాంతులకు గురి చేశాడు. ఈ క్రమంలో మక్త గ్రామస్తులు కొత్తగా ఎన్నికైన సర్పంచ్ చందు నాయక్ కలిసి తమ గోడు విన్నవించారు. ఈ సందర్బంగా సర్పంచ్ చందు నాయక్ నక్ష బాటను మట్టిపోసి చదును చేశారు. గజేందర్ నాయక్, ఉప్పరిగడ్డ మాజీ ఉపసర్పంచ్ భీమ్లా నాయక్, అతని



అనుచరులు శీను నాయక్, రతన్, మంగ ,సురేష్,ఓటమి పాలు కావడంతో డిప్రెషన్లో రోడ్డును జెసిపి సాయంతో రాకపోకలకు అంతరయం ఏర్పరిచాడు. తమపై కుట్రలు పన్నే వారి బాగోతాలు ఒక్కొక్కటిగా బహిర్గతం చేస్తామని ఎండి మక్బూల్ హెచ్చరించారు. రైతులు పండించిన ధాన్యాన్ని మార్కెట్‌కు తరలించాలన్నా, విద్యార్థులు పాఠశాలలు%–%కళాశాలలకు చేరాలన్నా, ఉపాధి కోసం కార్మికులు బయటకు వెళ్లాలన్నా ఇదే ప్రధాన మార్గంగా కొనసాగుతోందని వారు స్పష్టం చేస్తున్నారు. ముఖ్యంగా విద్యార్థుల భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారుతుందని, రవాణా సౌకర్యాలు లేకుంటే చదువులు మధ్యలోనే ఆగిపోయే ప్రమాదం ఉందని తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రైతులు తమ పంటను తరలించలేక నష్టపోతున్న పరిస్థితి నెలకొందని వాపోతున్నారు. ఈ సమస్యపై తక్షణమే సంబంధిత అధికారులు స్పందించి, వాస్తవ పరిస్థితిని పరిశీలించి న్యాయం చేయాలని, ఎమ్మెల్యే జోక్యం చేసుకొని శాశ్వత పరిష్కారం చూపాలని గ్రామస్తులు వేడుకుంటున్నారు. శతాబ్ద కాలంగా ప్రజల జీవితాలతో ముడిపడిన ఈ రహదారిని కాపాడి, రవాణా సౌకర్యాలు కల్పించాలని గళమెత్తుతున్నారు. తక్షణమే సంబంధిత అధికారులు స్పందించి సమస్యను పరిష్కరించవలసిందిగా వేడుకుంటున్నారు. తమ విద్యార్థుల భవిష్యత్తును పరిగణలోకి తీసుకొని రవాణా సౌకర్యం ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మహిళలు జిబేనా బేగం, మైముదా బేగం, సభ్య బేగం, తహెర బేగం, సబెర బేగం, ఫాతిమా బేగం, మహిమూద్ , ఎండి జంగీర్, ఎండి సత్తార్, అన్వర్, ఎండి ఇలియాస్, ఖలీల్, ఆదిల్ మక్త గ్రామస్తులు పాల్గొన్నారు.

అక్షరకలం
తెలుగు దినపత్రిక

## ఆట



# డెస్క్ జర్నలిస్టులందరికీ పూర్తిస్థాయిలో న్యాయం చేస్తాం

## బస్ పాస్ లతో సహా ఇతర అన్ని సంక్షేమ పథకాలు వారికి వర్తింపజేయిస్తాం

## అవాస్తవాలతో కొందరు తప్పుద్రోవ పట్టిస్తున్నారు

## -టీయూడబ్ల్యూజే రాష్ట్ర అధ్యక్షుడు విరాహత్ అలీ

హైదరాబాద్ : అక్షరకలం

జర్నలిస్టుల సంక్షేమం కోసం గత 70 ఏళ్లుగా పాటుపడుతున్న తమ సంఘం డెస్క్ జర్నలిస్టులకు ప్రభుత్వం అన్యాయం చేస్తే ఊరుకునే ప్రసక్తే లేదని, బస్ పాస్ లతో సహా అన్ని సంక్షేమ పథకాలను వారికి వర్తింపజేసేందుకు తాము ప్రభుత్వంతో చర్చించి పూర్తి స్థాయిలో న్యాయం చేస్తామని తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టుల సంఘం (టీయూడబ్ల్యూజే) రాష్ట్ర అధ్యక్షుడు విరాహత్ అలీ భరోసా ఇచ్చారు. డెస్క్ జర్నలిస్టులను ఇతర జర్నలిస్టులను తాము వేరుగా చూడడం లేదని, వారికి కూడా బస్ పాస్ లతో సహా ఇతర ప్రభుత్వ సంక్షేమ పథకాలన్నింటిని తప్పకుండా వర్తింప చేయిస్తామని అన్నారు.ఆదివారం బషీర్ బాగ్ లోని యూనియన్ కార్యాలయంలో జరిగిన (టీయూడబ్ల్యూజే) రాష్ట్ర ముఖ్యుల సమావేశానంతరం యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె. రాంనారాయణ, రాష్ట్ర నాయకులతో కలిసి ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.గత 10 ఏళ్ల కాలంలో డెస్క్ జర్నలిస్టులకు కొంతమందికి మాత్రమే అక్రిడేషన్ కార్డులు ఇచ్చారని, కానీ ఇప్పుడు తాము డెస్క్ లో పనిచేసే జర్నలిస్టులందరికీ మీడియా కార్డులు అందించేందుకు కృషి చేస్తున్నామన్నారు. అంతేకాకుండా ప్రతి ఒక్కరికి హెల్త్ కార్డుతో పాటు ఇతర సంక్షేమ పథకాలను వర్తింపజేసేలా కృషి చేస్తామన్నారు. అదేవిధంగా నానాటికి జర్నలిజంలో అడుగంటుతున్న విలువలను పెంపొందించేందుకే కొన్ని కట్టుదిట్టమైన నిబంధనలతో రాష్ట్ర ప్రభుత్వం కొత్తగా 252 జీవోను తీసుకొచ్చిందని ఆయన తెలిపారు. ఉనికి చాటుకోవడానికి కొన్ని సంఘాలు, డెస్క్ జర్నలిస్టులకు అన్యాయం జరుగుతుందంటూ గగ్గోలు పెట్టడంలో వాస్తవం లేదని, అబద్దాలు, కల్పితాలతో వాళ్ళు చేస్తున్న అపోహలు నమ్మవద్దని ఆయన జర్నలిస్టులను కోరారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డ తర్వాత జర్నలిస్టులకు ఇచ్చిన అక్రిడేషన్ కార్డులు ఎంతవరకు పని చేశాయో, దానికి కారణం ఎవరన్నది ప్రతి జర్నలిస్ట్ కు తెలుసునన్నారు. జర్నలిస్టులను తీవ్ర నిర్లక్ష్యం చేసిన గత ప్రభుత్వానికి అనుకూలంగా ఉన్న సంఘాలే నేడు జర్నలిస్టులకు మేలు జరుగుతోందంటే ఓర్చుకోలేకనే రోడ్లపైకి వచ్చి ఆందోళనకు దిగుతున్నారని ఆయన ఎద్దేవా చేశారు. జర్నలిస్టులకు అన్యాయం జరుగుతుంటే పోరాటం చేసే ఏ సంస్థలకైనా, ఏ సంఘాల కైనా టియుడబ్ల్యూజే మద్దతు ఉంటుందని, అయితే ఆ పోరాటం సహేతుకమైనది అయి ఉండాలన్నారు. 252 జీవో తో 13వేల అక్రిడేషన్ కార్డులు తగ్గుతున్నట్లు ఆందోళన చేస్తున్న సంఘానికి ఎవరు చెప్పారని ఆయన ప్రశ్నించారు. అర్హులైన ప్రతి జర్నలిస్టుకు అక్రెడిటేషన్ కార్డులు అందేలా చేయడమే టియుడబ్ల్యూజే ప్రధాన ధ్యేయం అన్నారు. 1996 సంవత్సరానికి ముందు ఉమ్మడి రాష్ట్రంలో కేవలం 3 వేల అక్రిడేషన్ కార్డులు మాత్రమే ఉండేవని, అప్పటి తమ సంఘం ప్రభుత్వంతో కొట్లాడి గ్రామీణ విలేకరులందరికీ మండలాల వారీగా అక్రెడిటేషన్లు ఇప్పించిన చరిత్ర తమకు ఉందన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో 3వేల అక్రెడిటేషన్ లను 12వేలకు పెంచిన ఘనత తమ సంఘానిదేనన్నారు. తెలంగాణ రాష్ట్రంలో దేశంలో ఎక్కడా లేని విధంగా 23 వేల అక్రెడిటేషన్ కార్డులు ఇచ్చామని గొప్పలు చెబుకుంటున్న మిత్రులు , పక్కనే ఉన్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కూడా అదే సంఖ్యలో అక్రెడిటేషన్ కార్డులు ఇచ్చారన్న విషయాన్ని మర్చిపోతున్నారని గుర్తు చేశారు. కార్డుల సంఖ్య ముఖ్యం కాదని, ఆ కార్డులతో ఎన్ని సంక్షేమ పథకాలను అమలు చేసారో, వాటి కోసం ఎన్ని ఉద్యమాలు చేసారో చెబితే బాగుంటుందన్నారు. 252 జీవో తెచ్చి జర్నలిస్టులకు అన్యాయం చేస్తున్నారని తెలంగాణ మీడియా అకాడమీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డిని విమర్శించడం సరైంది కాదన్నారు. మీడియా అకాడమీ చైర్మన్ ఆధ్వర్యంలో ఏడుగురు ప్రముఖులైన పాత్రికేయులతో కమిటీ ఏర్పాటై, ఐదారుసార్లు సమావేశమై మార్గదర్శకాలు రూపొందించిన విషయం గగ్గోలు చేస్తున్న మిత్రులకు తెలియదా? అని విరాహత్ ప్రశ్నించారు. సమాచార శాఖ కమిషనర్ తో పాటు ఆంధ్రజ్యోతి మాజీ సంపాదకులు కే.శ్రీనివాస్, ది హిందూ పత్రిక పొలిటికల్ ఎడిటర్ రవికాంత్ రెడ్డి, వి6 వెలుగు పత్రిక సీఈవో అంకం రవి, సియాసత్ ఎడిటర్ ఆమెర్ అలీ ఖాన్, ఫోటో జర్నలిస్టు అసోసియేషన్ నాయకుడు కె.ఎన్.హరి తదితరులతో వేసిన కమిటీ రూపొందించిన నిబంధనల మేరకే 252 జీవో వచ్చిందన్న విషయాన్ని మర్చిపోవద్దన్నారు. గత ప్రభుత్వ హయాంలో అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్ సూచనల మేరకు జర్నలిస్టుల అక్రిడేషన్ కార్డుల నియమ నిబంధనలు రూపొందించేందుకు సీనియర్ సంపాదకులు రామచంద్రమూర్తి ఆధ్వర్యంలో ఏర్పాటైన కమిటీ సూచించిన సిఫార్సులను అప్పటి మీడియా అకాడమీ చైర్మన్ ఎందుకు అమలు చేయలేదని ఆయన ప్రశ్నించారు. రామచంద్ర మూర్తి కమిటీ సిఫార్సులకు భిన్నంగా తీసుకువచ్చిన 239 జీవో తో జర్నలిస్టులకు అన్యాయం జరుగుతుంటే అప్పటి మీడియా అకాడమీ చైర్మన్, ఆయన సంఘం ఎందుకు నోరెత్తలేదన్నారు. ఆ జీవోతో చిన్న మధ్య తరహా పత్రికలకు, ఉర్దూ పత్రికలకు తీవ్ర అన్యాయం జరిగిందన్నారు. దాదాపు 4500అక్రెడిటేషన్ కార్డులు తొగించబడ్డాయని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. పోరాటాలతో సాధించుకున్న తెలంగాణ రాష్ట్రంలో, తెలంగాణకు చెందిన యాజమాన్యాలు స్థాపించిన రెండు ప్రధాన పత్రికలకు అక్రెడిటేషన్లను అడ్డుకున్నది ప్రస్తుతం ఆందోళన చేస్తున్న సంఘమేనని విరాహత్ ఆరోపించారు. ఆ విషయంలో ప్రెస్ కౌన్సిల్ ను ఆశ్రయించి, ఆ పత్రికలకు న్యాయం చేసిన ఘనత తమ సంఘనిదే అని ఆయన గుర్తుచేసారు. అయితే గతంలో రాష్ట్రంలో జారీచేసిన దాదాపు 3 వేల అక్రెడిటేషన్ కార్డులు జర్నలిజం వృత్తితో సంబంధం లేని వారి చేతుల్లో ఉన్నట్లు తమ సంఘానికి అందిన ఫిర్యాదుల్లో తేలిందన్నారు. అడ్డదారుల్లో అక్రెడిటేషన్లు పొందిన వారే జర్నలిస్టులుగా చలామణి అవుతూ, ఇసుక వ్యాపారులను, రైస్ మిల్లర్లను, బిల్డర్లను, ఇతర వ్యాపారులను బెదిరిస్తూ పోలీసులకు చిక్కారని, వారిపై కేసులు నమోదు కావడం జర్నలిజం విలువలను మంటగలిపిందన్నారు. జర్నలిస్టులకు అన్యాయం జరుగుతోందంటూ ఆందోళనకు దిగిన ఆ సంఘం రాష్ట్ర కీలక నాయకుని కుటుంబ సభ్యులు నలుగురు మీడియా ఏజెన్సీ పేరుతో అక్రిడేషన్ కార్డులు పొందారని, అదే సంఘానికి చెందిన మరో రాష్ట్ర నాయకుని కుమారుడు యాదాద్రి భువనగిరి జిల్లా లోని ఓ గ్రామ సర్పంచ్ గా వ్యవహరిస్తున్నప్పటికీ, అతనికి జర్నలిస్టు అక్రిడేషన్ కార్డు ఇవ్వడంపై తమ సంఘం ఆందోళన చేసి ఆ కార్డును రద్దు చేయించిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. హైదరాబాద్ ప్రెస్ క్లబ్ లో పనిచేసే బాయ్ కి కూడా ఓ పత్రికా బ్యూరో కార్డు అందించడం సిగ్గుచేటన్నారు. ఇలాంటి పద్ధతుల్లో అక్రెడిటేషన్ కార్డులు దుర్వినియోగం కాకుండా ఉండేందుకు, వాటికీ గౌరవం దక్కించే ఉద్దేశంతోనే కొన్ని కట్టుదిట్టమైన నిబంధనలతో 252 జీవో ను తెచ్చారని ఆయన పేర్కొన్నారు. అక్రెడిటేషన్ కార్డులతో రిపోర్టర్లకు, డెస్క్ జర్నలిస్టులకు ఇంతకాలం ఏలాంటి ప్రయోజనం చేకూరలేదని, కనీసం ఇప్పుడైనా సంక్షేమ పథకాల కోసం ప్రభుత్వం పై ఒత్తిడి పెంచి, అక్రెడిటేషన్, మీడియా కార్డులు పొందే వర్కింగ్ జర్నలిస్టులందరికీ ప్రయోజనాలు చేకూర్చేందుకు కార్యాచరణ రూపొందిస్తామన్నారు. 252 జిఓ లో ఉన్న కొన్ని లోటు పాట్లను తాము గుర్తించామని, వాటిని సవరించేందుకు ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్ళనున్నట్లు ఆయన స్పష్టం చేసారు. ఏది ఏమైనా అర్హులైన వర్కింగ్ జర్నలిస్టులందరికీ అక్రెడిటేషన్ కార్డులు, మీడియా కార్డులు అందించేందుకు తమ సంఘం తీవ్రంగా కృషి చేస్తుందని ఆయన హామీ ఇచ్చారు. యూనియన్ ప్రధాన కార్యదర్శి కె. రాంనారాయణ మాట్లాడుతూ ఇటీవల తమ సంఘం సమాచార శాఖ కమిషనర్ కార్యాలయం ముందు రెండు వేల మంది జర్నలిస్టులతో నిర్వహించిన మహా ధర్నాతో ప్రభుత్వం దిగివచ్చి యుద్ధప్రాతిపదికన జీవో జారీ చేసిందన్నారు. అయితే ఆస్తిత్వం కోసం, ఉనికిని చాటుకోవడానికి ఒక సంఘం తమ సంఘ జాతీయ నాయకుడిపై దుష్ప్రచారం చేస్తూ అలజడి సృష్టించడం సహించరానిదన్నారు. ఇప్పటివరకు తెలుగు రాష్ట్రాల్లో వర్కింగ్ జర్నలిస్టులకు అందిన సంక్షేమ పథకాలన్నీ తమ సంఘం పోరాట ఫలితమేనన్నారు. ఈ విలేకరుల సమావేశంలో టీయుడబ్ల్యూజే రాష్ట్ర ఉప ప్రధాన కార్యదర్శి కల్యాకిరి రాములు, ఉపాధ్యక్షుడు గాడిపల్లి మధు, కార్యదర్శులు కె. శ్రీకాంత్ రెడ్డి, వరకాల యాదగిరి, జి. మధు గౌడ్, కోశాధికారి యం.వెంకట్ రెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ఏ. రాజేష్, తెలంగాణ చిన్న, మధ్యతరగతి పత్రికల సంఘం అధ్యక్షుడు యూసుఫ్ బాబు, హెచ్.యూ.జే అధ్యక్షుడు శిగా శంకర్ తదితరులు పాల్గొన్నారు.




## మైదానంలో నేను ఉంటే, కథ వేరేలా ఉంటది

### గౌహతి టెస్ట్‌పై కరుణ్ నాయర్

ఆగస్టులో ఇంగ్లండ్ పర్యటన నుంచి భారత జట్టుకు దూరంగా ఉన్న స్టార్ బ్యాటర్ కరుణ్ నాయర్, సోమవారం సోషల్ మీడియాలో ఒక ఆసక్తికరమైన పోస్ట్ చేశారు. గౌహతిలో జరుగుతున్న రెండో టెస్టులో దక్షిణాఫ్రికాపై భారత జట్టు కష్టాల్లో ఉన్న సమయంలోనే నాయర్ ఈ వ్యాఖ్యలు చేయడం గమనార్హం. "కొన్ని పరిస్థితులు మనసుకు సుపరిచితమైన అనుభూతిని కలిగిస్తాయి %-% కానీ అక్కడ (మైదానంలో) లేకపోవడంలోని నిశ్శబ్దం బాధను మిగిలిస్తుంది," అని రాసుకొచ్చాడు. 2016లో ఇంగ్లండ్‌పై ట్రిపుల్ సెంచరీ సాధించిన కరుణ్ నాయర్ కెరీర్ ఆ తర్వాత ఒడిదుడుకులతో సాగింది. అప్పటి నుంచి అతనికి అవకాశాలు చాలా తక్కువగా వచ్చాయి. అయితే ఇటీవల దేశవాళీ క్రికెట్‌లో ఆయన మంచి ఫామ్‌లో ఉన్నారు.శుభ్‌మన్ గిల్ మెడ గాయం కారణంగా రెండో టెస్టుకు దూరమవడంతో, ప్రముఖ క్రికెట్ వ్యాఖ్యాత హర్షా భోగ్లే.. గిల్ స్థానంలో కరుణ్ నాయర్‌ను ఎంపిక చేసి ఉంటే బాగుండేదని అభిప్రాయపడ్డారు. దేశవాళీ క్రికెట్‌లో పరుగులు సాధిస్తున్న నాయర్ వంటి రైట్ హ్యాండర్ ప్రస్తుతం జట్టుకు అవసరమని ఆయన పేర్కొన్నారు. గత సీజన్‌లో విదర్భ రంజీ ట్రోఫీ గెలవడంలో నాయర్ కీలక పాత్ర పోషించాడు. కానీ, ఇంగ్లండ్ టూర్‌లో 8 ఇన్నింగ్స్‌లలో కేవలం 25.62 సగటుతో 205 పరుగులు మాత్రమే చేయడంతో, సెలెక్టర్లు అతన్ని వెస్టిండీస్ సిరీస్‌తోపాటు ఇండియా-%ా% మ్యాచ్‌లకు ఎంపిక చేయలేదు.ఈ క్రమంలో జట్టు ఎంపికపై స్పందిస్తూ నాయర్ ఇటీవల ఓ ట్వీట్ చేశాడు. "ఇది కచ్చితంగా చాలా నిరాశజనకం. గత రెండేళ్లుగా నా ప్రదర్శనను బట్టి చూస్తే, నాకు ఇంకా మెరుగైన అవకాశాలు దక్కాల్సిందని భావిస్తున్నాను. జట్టులోని కొంతమంది వ్యక్తులు నాతో మాట్లాడారు, కానీ చివరికి నా పని పరుగులు చేయడమే" అంటూ చెప్పుకొచ్చాడు.

## నవంబర్ 30 న చరిత్ర సృష్టించనున్న కోహ్లీ-రోహిత్

భారత క్రికెట్ అభిమానులకు గుడ్ న్యూస్. సౌతాఫ్రికాతో త్వరలో జరగబోయే మూడు మ్యాచ్‌ల వన్డే సిరీస్‌తో స్టార్ ఆటగాళ్లైన రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ జోడీ ఒక అరుదైన చరిత్ర సృష్టించడానికి సిద్ధమవుతోంది. ఈ ఇద్దరు ఆటగాళ్లు అంతర్జాతీయ క్రికెట్‌లో ఇప్పటివరకు కలిసి 391 మ్యాచ్‌లు ఆడారు. ఇదే సంఖ్యలో క్రికెట్ దిగ్గజాలైన సచిన్ టెండూల్కర్, రాహుల్ ద్రవిడ్ జోడీ కూడా మ్యాచ్‌లు ఆడారు. కాబట్టి నవంబర్ 30న సౌతాఫ్రికా పై తొలి వన్డే కోసం రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ కలిసి మైదానంలోకి అడుగుపెడితే వారు సచిన్-ద్రవిడ్ రికార్డును అధిగమించి, భారతదేశం తరపున అత్యధిక అంతర్జాతీయ మ్యాచ్‌లు ఆడిన నంబర్ 1 జోడీగా చరిత్ర సృష్టించనున్నారు.ఈ వన్డే సిరీస్‌కు సంబంధించి బీసీసీఐ ఆదివారం (నవంబర్ 23) స్క్వాడ్‌ను ప్రకటించింది. రెగ్యులర్ ఓపెనర్ శుభ్‌మన్ గిల్ గాయం కారణంగా ఈ సిరీస్‌కు దూరమయ్యాడు. దీంతో వికెట్ కీపర్-బ్యాట్స్‌మెన్ అయిన కేఎల్ రాహుల్‌కు తాత్కాలిక కెప్టెన్‌గా బాధ్యతలు అప్పగించారు. భారత గడ్డపై చాలా రోజుల తర్వాత రోహిత్-కోహ్లీ జోడీని చూడబోతున్నందుకు అభిమానులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. చివరిసారిగా వీరిద్దరూ స్వదేశంలో ఐపీఎల్ టోర్నమెంట్‌లో మాత్రమే కలిసి ఆడారు. రోహిత్-కోహ్లీ జోడీతో పాటు, సచిన్-ద్రవిడ్ (391), ద్రవిడ్-గంగూలీ (369), సచిన్-కుంబ్లే (367), సచిన్-గంగూలీ (341) జోడీలు కూడా అంతర్జాతీయ క్రికెట్‌లో ఎక్కువ మ్యాచ్‌లు ఆడిన అగ్రశ్రేణి భారత జోడీలలో ఉన్నాయి. భారత్, సౌతాఫ్రికా మధ్య మూడు మ్యాచ్‌ల వన్డే సిరీస్ నవంబర్ 30 నుంచి ప్రారంభం కానుంది. ఈ మ్యాచ్‌లు రాంచీ, రాయ్‌పూర్, విశాఖపట్నంలో జరగనున్నాయి.




మొదటి వన్డే నవంబర్ 30న రాంచీలో, రెండో వన్డే డిసెంబర్ 3న రాయ్‌పూర్‌లో, చివరి వన్డే డిసెంబర్ 6న విశాఖపట్నంలో జరగనుంది.వన్డే సిరీస్‌కు భారత స్క్వాడ్: కేఎల్ రాహుల్ (కెప్టెన్), రోహిత్ శర్మ, యశస్వి జైస్వాల్, విరాట్ కోహ్లీ, తిలక్ వర్మ, రిషబ్ పంత్, వాషింగ్టన్ సుందర్, రవీంద్ర జడేజా, కుల్దీప్ యాదవ్, నితీష్ కుమార్ రెడ్డి, హర్షిత్ రాణా, రుతురాజ్ గైక్వాడ్, ప్రసిద్ కృష్ణ, ధ్రువ్ జురెల్, అర్ష్‌దీప్ సింగ్

## ఉమ్మడి రంగారెడ్డి జిల్లాలో నూతనంగా కాంగ్రెస్ పార్టీ తరుపున ఎన్నికైన సర్పంచులకు ఘన సన్మానం:



హైదరాబాద్: డిసెంబర్ 28, ( అక్షర కలం న్యూస్):

శంషాబాద్ లోని కేఎల్ సి సి కన్వెన్షన్ హాల్ నందు రంగారెడ్డి జిల్లా డిసిసి అధ్యక్షులు చల్లా నరసింహారెడ్డి మరియు వికారాబాద్ జిల్లా డిసిసి అధ్యక్షుల దారా సింగ్ గార్ల ఆధ్వర్యంలో ఉమ్మడి రంగారెడ్డి జిల్లాలోని కొత్తగా ఎన్నికైన సర్పంచ్లకు ఘనంగా సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా రాష్ట్ర ఐటి శాఖ మరియు జిల్లా ఇంచార్జ్ మంత్రి శ్రీ దుద్దిళ్ళ శ్రీధర్ బాబు , శాసనమండలి ప్రభుత్వ చీఫ్ విప్ శ్రీ పట్నం మహేందర్ రెడ్డి , జిల్లా ఎమ్మెల్యేలు మల్ రెడ్డి రంగారెడ్డి , వీర్లపల్లి శంకర్ , కసిరెడ్డి నారాయణ రెడ్డి , ప్రకాష్ గౌడ్ , మనోహర్ రెడ్డి , రామ్మోహన్ రెడ్డి , కాలే యాదయ్య , వివిధ కార్పొరేషన్ల చైర్మన్లు బోర్ర జ్ఞానేశ్వర్ ముదిరాజ్ , మల్ రెడ్డి రాంరెడ్డి , పొల్యూషన్ కంట్రోల్ బోర్డు మెంబర్ సత్యనారాయణ రెడ్డి , చేవెళ్ల పార్లమెంట్ ఇంచార్జ్ బొంతు రామ్మోహన్ , కాంటెస్టెడ్ ఎమ్మెల్యేలు కిచ్చన్న గారి లక్ష్మారెడ్డి , భీమ్ భరత్ , రాష్ట్ర స్పోక్స్ పర్సన్ గౌరీ సతీష్ కుమార్ , జిల్లా గ్రంథాలయ కమిటీ చైర్మన్ మధుసూదన్ రెడ్డి , ఎస్సీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు జల్పల్లి నరేందర్ , రాజు , ఐ ఎన్ టి యు సి రాష్ట్ర ఉపాధ్యక్షులు రాజిరెడ్డి , వ్యవసాయ మార్కెటింగ్ కమిటీ చైర్మన్లు, “ఏ / బి” బ్లాక్ ల అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కొత్తగా ఎన్నికైన సర్పంచ్లను వారి నియోజకవర్గ ఎమ్మెల్యేలు, ఇన్చార్జిల ఆధ్వర్యంలో సత్కరించిన మంత్రివర్యులు శ్రీ దుద్దిల్ల శ్రీధర్ బాబు గారు వారికి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి దుద్దిళ్ల మాట్లాడుతూ, గ్రామాల అభివృద్ధి, ప్రజల సంక్షేమం లక్ష్యంగా పనిచేయాలని, ప్రజలు అప్పగించిన బాధ్యతను నిజాయితీగా, పారదర్శకంగా నిర్వహించాలని సూచించారు. గ్రామ స్వయంప్రతిపత్తికి పెద్దపీట వేయడం ద్వారా కాంగ్రెస్ ప్రభుత్వం స్థానిక సంస్థలను బలోపేతం చేస్తోందని, గ్రామ స్థాయిలో ప్రభుత్వ సంక్షేమ పథకాలను సమర్థవంతంగా అమలు చేయడంలో సర్పంచ్లు కీలక పాత్ర పోషించాలని ఆయన అన్నారు. ప్రజలతో మమేకమై గ్రామాల సమగ్రాభివృద్ధికి కృషి చేయాలని కోరుకుంటున్నానని వారు తెలిపారు. ఈ సన్మాన కార్యక్రమం స్థానిక ప్రజాప్రతినిధులలో కొత్త ఉత్సాహాన్ని నింపిందని, గ్రామాభివృద్ధి దిశగా అందరు కలిసి ముందుకు సాగాల్సిన అవసరం ఉందని ఈ సందర్భంగా నాయకులు తమ అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు.

# అశ్రునయనాల మధ్య పాక హనుమంతు అంతిమయాత్ర

**-పుల్లెంలలో భారీ పోలీసు బందోబస్తు**

**-నివాళులర్పించిన పౌరహక్కుల నేతలు, మాజీ మావోయిస్టులు**






అక్షరకలం చండూరు

దశాబ్దాల కాలం పాటు అజ్ఞాతవాసంలో గడిపి, ఉద్యమ పంథాలో నడిచిన మావోయిస్టు అగ్రనేత, కేంద్ర కమిటీ సభ్యుడు పాక హనుమంతు అలియాస్ గణేష్ ఊకే(65) ప్రస్థానం ఆయన స్వగ్రామంలో ముగిసింది. ఈనెల 25న ఒడిశాలో జరిగిన పోలీసుల ఎదురుకాల్పుల్లో మృతి చెందిన హనుమంతు భౌతికకాయం ఆదివారం నల్గొండ జిల్లా చండూరు మండలం పుల్లెంల గ్రామానికి చేరుకుంది. హనుమంతు విగతజీవిగా ఇంటికి రావడాన్ని చూసి కుటుంబ సభ్యులు, బంధువులు గుండెలు పగిలేలా రోదించడం అక్కడున్న వారిని కలచివేసింది.





**-?కన్నీటి సంద్రమైన పుల్లెంల...**

హనుమంతు మృతదేహం గ్రామానికి చేరుకోగానే ఒక్కసారిగా విషాద ఛాయలు అలుముకున్నాయి. ఇన్నాళ్లు ఏదో ఒక రోజు క్షేమంగా తిరిగి వస్తాడని ఆశించిన కుటుంబ సభ్యులు, బంధువులు, గ్రామస్థులు ఆయన మృతదేహాన్ని చూడగానే కన్నీటిపర్యంతమయ్యారు. చుట్టుపక్కన గ్రామస్థులు కూడా పెద్ద ఎత్తున తరలివచ్చి హనుమంతుకు కడసారి వీడ్కోలు పలికారు.

**-జోహార్ల నినాదాలతో అంతిమయాత్ర...**

పుల్లెంల గ్రామంలో హనుమంతు అంతిమయాత్రను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పౌర హక్కుల సంఘం నేతలు, విప్లవ రచయితల సంఘం ప్రతినిధులు, మాజీ మావోయిస్టులు, వివిధ ప్రజాసంఘాల నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. “అమరవీరుడు పాక హనుమంతు అమర్ రహే” అంటూ చేసిన నినాదాలతో గ్రామం దద్దరిల్లింది. ఉద్యమకారునిగా ఆయన చేసిన సేవలను స్మరించుకుంటూ నాయకులు ఘన నివాళులర్పించారు.

**-?పోలీసుల భారీ మోహరింపు...**

మావోయిస్టు అగ్రనేత అంత్యక్రియలు కావడంతో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు కట్టుదిట్టమైన భద్రతా చర్యలు చేపట్టారు. చండూరు పోలీసులు మరియు ప్రత్యేక బలగాలతో పుల్లెంల గ్రామంలో భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. గ్రామానికి వచ్చే రహదారులపై నిఘా ఉంచారు. ఉద్రిక్త పరిస్థితులు తలెత్తకుండా పోలీసు ఉన్నతాధికారులు పరిస్థితిని ఎప్పటికప్పుడు సమీక్షించారు. చివరగా, కుటుంబ సభ్యులు, బంధుమిత్రుల అశ్రునయనాల మధ్య హనుమంతు అంత్యక్రియలు ముగిశాయి.

## మంద అంబేద్కర్ (మహేందర్) ను కాంగ్రెస్ పార్టీ నుండి సస్పెండ్ చేసిన పాశం సత్తిరెడ్డి

వలిగొండ అక్షర కలం



యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని ముద్దపురం గ్రామంలో మొన్న జరిగిన సర్పంచ్ ఎలక్షన్లో కాంగ్రెస్ పార్టీకి వ్యతిరేకంగా పని చేసిన మంద అంబేద్కర్ (మహేందర్) అనే వ్యక్తి కె.వి.ఆర్ సోషల్ మీడియా ఇన్నార్ధి అని అనేక అరాచకాలు చేస్తున్నాడు. గ్రామస్తులను ఇబ్బందికి గురి చేస్తున్నాడు. కావున దయచేసి అతన్ని కాంగ్రెస్ పార్టీ నుండి సస్పెండ్ చేయాలని ముద్దపురం కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ వలిగొండ మండల అధ్యక్షుడు పాశం సత్తిరెడ్డికి లేఖ రాసి ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పాశం సత్తిరెడ్డి మాట్లాడుతూ పార్టీకి వ్యతిరేకంగా ఎవరు పనిచేసిన ఇలాగే సస్పెండ్ చేయడం జరుగుతుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ ఉపాధ్యక్షులు నిఖిల్ రెడ్డి, మాజీ ఎంపిటిసి సామ రామ్ రెడ్డి, ఉప సర్పంచ్ శ్రీనివాస్, గౌరవ అధ్యక్షులు సామ చంద్రారెడ్డి, వాకిటి కొండల్ రెడ్డి, వాకిటి మచ్చందర్ రెడ్డి, జక్కు వెంకటరెడ్డి, గుర్రం కృష్ణారెడ్డి, సామ రాజేందర్రెడ్డి, సప్పిడి కొండల్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

### ఘనంగా కాంగ్రెస్ పార్టీ 141వ, ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

మందమర్రి/ చెన్నూరు డిసెంబర్ 28 అక్షరకలం ప్రతినిధి:-



మందమర్రి పట్టణం మార్కెట్ ఏరియాలోని సంజయ్ గాంధీ విగ్రహం దగ్గర పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు నోముల ఉపేందర్ గౌడ్ ఆదివారం జెండా ఆవిష్కరణ చేసి కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు నోముల ఉపేందర్ గౌడ్, ఉమ్మడి జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి సోతుకు సుదర్శన్, పైడిమల్ల నర్సింగ్ లు మాట్లాడుతూ.. బ్రిటిష్ సామ్రాజ్యవాదులను గడగడలాడించిన పార్టీ కాంగ్రెస్ పార్టీ, స్వాతంత్ర్య పోరాటంలో క్రియాశీలకంగా వ్యవహరించిందని, కాంగ్రెస్ పార్టీ పేద ప్రజల కోసం పుట్టిందని ప్రపంచ చరిత్రలోనే కాంగ్రెస్ పార్టీ 141 సంవత్సరాల నుండి ఉన్నదంటే అది ప్రజల ఆదరాభిమానాలతో అని ఆనాటి గాంధీ నుండి ఇప్పటి రాహుల్ గాంధీ వరకు కాంగ్రెస్ పార్టీకి సేవలు చేస్తూనే ఉన్నారు. తెలంగాణ ఇచ్చిన పార్టీ కాంగ్రెస్ పార్టీ అని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ పట్టణ అధ్యక్షులు ఎండి. జమీల్, పట్టణ మహిళా అధ్యక్షురాలు గద్దరణి, గుడ్ల రమేష్, మంకు రమేష్, సోతుకు ఉదయ్, కనకం రాజు, ఎండి. పాషా మంద తిరుమల్, ఎర్ర రాజు, బుర్ర ఆంజనేయులు గౌడ్, మహిళా నాయకురాలు దరిపెల్లి స్వరూప, గోలేటి లక్ష్మి, యువజన కాంగ్రెస్ నాయకులు మహంతు అర్జున్, మాయ తిరుపతి, ముదారపు శేఖర్, తంగేపెండి విజయ్, రాయబారపు కిరణ్, ఎండి. ఇసాక్, ఎండి. జావిద్, కూకట్ల తిరుపతి, నార్లాపూర్ వెంకటేష్, సామ్యూల్, విజయ్, గట్ల సారంగపాణి, బేర వేణు, రాజేష్, లక్ష్మణ్, గజ్జల నరేష్, రేగుల శ్రీనివాస్, లక్ష్మణ్, ఆదెపు వేణు, పాపారావు, ఎండి. షరీఫ్ తదితరులు పాల్గొన్నారు.

### రెండవరోజు కొనసాగుతున్న తృతీయసోపాన్ టెస్టింగ్ క్యాంపు.

పెద్దపల్లి డిసెంబర్ 28 అక్షర కలం

ఈ రోజు భారత్ స్కౌట్స్ %ఎ%గైడ్స్ పెద్దపల్లి జిల్లా ఆధ్వర్యంలో శ్రీ సరస్వతి శిశుమందిర్ లో త్రితీయ సోపాన్ టెస్టింగ్ క్యాంపు ప్రారంభం ఐది.27నుండి 29వరకు నిర్వహించే ఈ కార్యక్రమం లో ప్రవేశ్, ప్రథమ, ద్వితీయ, త్రితీయ సోపాన్ లో టెస్ట్ నిర్వహిస్తారు. ఈరోజు రామగుండం గాయత్రి విద్యా సంస్థల చైర్మన్ యెల్లంకి శ్రీనివాస్ గారు ముఖ్య అతిధిగా విచ్చేసి స్కౌట్ రూండా ఆవిష్కరించి, శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమం లో జిల్లా సెక్రటరీ %ఎ%. జ్యోతి, ఎగ్జామ్స్ లీడర్ ఆఫ్ కోర్స్. ప్రమోదిని గారు, అమరజ్యోతి గారు, శ్రీ రామ విద్యానికేతన్, %బూస్త్రం% గర్ల్స్ హైస్కూల్, విశ్వభారతి స్కూల్, గాయత్రి హైస్కూల్ పెద్దపల్లి, కేజీబీవీ రామగిరి, ముత్తారం, పాలకుర్తి, సుల్తానాబాద్, కాకతీయ స్కూల్ మంథని నుండి 76 గైడ్స్, 11మంది గైడకెప్టెన్స్, శిశుమందిర్ %ప్ర% శ్రీధర్ రాజు, రఘుసింగ్ గారు పాల్గొన్నారు.



# చిట్యాల భువనగిరి డబల్ లైన్ రోడ్ త్వరలోనే పూర్తి

**-మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి**

**-ఆర్ అండ్ బి నూతన డబల్ రోడ్డును ప్రారంభించిన మంత్రి**



వలిగొండ అక్షరకలం

త్వరలో చిట్యాల భువనగిరి రహదారి కూడా డబల్ లైన్ రోడ్ పూర్తి చేస్తామని రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటో గ్రాఫి శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు. యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల కేంద్రంలో వలిగొండ నుండి మోటకొండూర్ మండలం కాటేపల్లి వరకు నిర్మించిన ఆర్ అండ్ బి నూతన డబల్ రోడ్డును ఆదివారం మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రమాదాలను అరికట్టాలంటే రోడ్లన్నీ బాగుండాలన్నారు. త్వరలో చిట్యాల భువనగిరి రహదారి కూడా డబల్ లైన్ రోడ్



పూర్తి చేస్తామన్నారు. నూతనంగా గెలుపొందిన కాంగ్రెస్ పార్టీ సర్పంచులకు, ఉప సర్పంచ్లకు వార్డ్ మెంబర్లకు సన్మానం చేశారు. గ్రామం బావుండాలి అంటే గ్రామంలో ఉన్న సమస్యలన్నిటిని సర్పంచ్ బాధ్యతగా తీసుకొని గ్రామ అభివృద్ధికి కృషి చేయాలని ఆయన అన్నారు. తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వంలో ప్రతి పేదవాడికి ఇందిర ఇల్లు, పింఛన్లు, సన్న బియ్యం, 200 యూనిట్ల కరెంటు ఫ్రీ, ఉచిత బస్సు సౌకర్యం అనేక సంక్షేమ పథకాలను ప్రభుత్వం అందజేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి, భువనగిరి ఎంపీ చామల కిరణ్ రెడ్డి, ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య, వలిగొండ సర్పంచ్ కుంభం వెంకట్ పాపిరెడ్డి, వలిగొండ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పాశం సత్తిరెడ్డి, పట్టణ అధ్యక్షుడు కంకల కిష్టయ్య, మాజీ ఎంపీపీ నూతి రమేష్ రాజ్, డిసిసి ఉపాధ్యక్షులు వాకిటి అనంతరెడ్డి, జిల్లా నాయకులు, మండల నాయకులు వివిధ గ్రామాల సర్పంచులు, ఉపసర్పంచ్లు, వార్డ్ మెంబర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



అక్షర కలం
తెలుగు దినపత్రిక

# తెలంగాణ ఎఫ్.డి.సి ఆధ్వర్యంలో బతుకమ్మ యంగ్ ఫిలిం మేకర్స్ ఛాలెంజ్ 2025: అవార్డుల ప్రదానోత్సవ కార్యక్రమం:

## ప్రకటించిన ఎఫ్ డి సి చైర్మన్ దిల్ రాజు :

హైదరాబాద్: డిసెంబర్ 28, ( అక్షర కలం న్యూస్):

తెలంగాణ ఫిలిం డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న 'బతుకమ్మ యంగ్ ఫిలిం మేకర్స్ ఛాలెంజ్ 2025' అవార్డుల ప్రదానోత్సవ కార్యక్రమం 2025 డిసెంబరు 29 సోమవారం ఉదయం 10 గంటలకు రవీంద్రభారతి మెయిన్ ఆడిటోరియంలో జరుగుతుందని ఎఫ్ డి సి చైర్మన్ దిల్ రాజు ప్రకటించారు. తెలంగాణ ప్రజా పాలన ప్రారంభమైన నాటి నుంచి ప్రభుత్వం అమలు చేస్తోన్న వివిధ సంక్షేమ పథకాలపై షార్ట్ ఫిలిమ్స్ తోపాటు పాటలను బతుకమ్మ ఉత్సవాల సందర్భంగా ఆహ్వానించారు. ఈ పోటీలో పాల్గొన్న ప్రతిఒక్కరూ ఈ కార్యక్రమానికి హాజరుకావాలని ఆయన కోరారు. ఎంపికైన ఉత్తమ ఫిల్మ్‌లకు ముఖ్య అతిథుల చేతులమీదుగా నగదు బహుమతులు, సర్టిఫికెట్స్ అందజేయనున్నట్లు ఆయన తెలిపారు.

# ప్రజానేత పి.జె.ఆర్. 18వ వర్ధంతి సందర్భంగా పీజేఆర్ విగ్రహానికి ఘన నివాళులు అర్పించిన కాంగ్రెస్ ముఖ్య నేతలు :





హైదరాబాద్: డిసెంబర్ 28, ( అక్షర కలం న్యూస్):

పీజేఆర్ 18 వ వర్ధంతి సందర్భంగా ఖైరతాబాద్ చౌరస్తాలోని ఆయన విగ్రహం వద్ద ఘన నివాళులు అర్పించారు కాంగ్రెస్ ముఖ్య నేతలు పిసిసి చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్, మంత్రులు పొన్నం ప్రభాకర్, వివేక్ వేంకట స్వామి,అజారుద్దీన్, వైశ్య కార్పోరేషన్ చైర్మన్ కల్వల సుజాత, కార్పొరేటర్ విజయారెడ్డి లు ఈ కార్యక్రమంలో పాల్గొని పిజేఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ, హైదరాబాద్ ప్రజల దాహార్తిని తీర్చుతూ కృష్ణ , గోదావరి జలాలు తరలించడంలో పీజేఆర్ కృషి ఎనలేనిదని పేర్కొన్నారు హైదరాబాద్ ఇంచార్జి మంత్రి గా సమీక్షా సమావేశాల్లో , జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో ఆయన చేసిన సేవలు ,హైదరాబాద్ తాగునీటికి ఆయన పాత్ర ను గుర్తు చేసుకుంటామన్నారు. పోతిరెడ్డి పాడు దోపిడిని తెలంగాణ ఉద్యమకారుడిగా వ్యతిరేకించాన్నారు. కాంగ్రెస్ పార్టీ కార్యకర్తగా కార్మిక నాయకుడిగా ఎనలేని సేవ చేశారన్నారు. నగరంలో గుడిసెలను ఏర్పాటు చేయడంలో కాకా గుడిసెల వెంకట్ స్వామి కృషి చేస్తే , అనేక బస్తీలు ఏర్పాటు చేయడంలో పీజేఆర్ పాత్ర మరువలేనిదన్నారు.

# తెలుగు రాష్ట్రాల్లో పెరిగిన చలి

## పడిపోతున్న కనిష్ట ఉష్ణోగ్రతలు

## అప్రమత్తంగా ఉండాలని హెచ్చరిక

హైదరాబాద్

ఉభయ తెలుగు రాష్ట్రాల్లో చలి తీవ్రత రోజురోజుకూ ప ఎరుగుతోంది. రాత్రి ఉష్ణోగ్రతలు గణనీయంగా పడిపోతున్నాయి. దీంతో అప్రమత్తంగా ఉండాలని అధికారులు హెచ్చరించారు. గత పదేళ్లలో ఎక్కువ రోజులు తీవ్రమైన చలి కమ్ముకున్నది ఈసారి శీతాకాలంలోనే అని వాతావరణ నిపుణులు చెబుతున్నారు. దాదాపు నెల రోజులుగా కనిష్ఠ ఉష్ణోగ్రతలు బాగా తక్కువగా నమోదవుతున్నాయి. ఉమ్మడి మెదక్, ఆదిలాబాద్, రంగారెడ్డి, నిజామాబాద్ జిల్లాల్లోని పలు ప్రాంతాల్లో ఆరేడు డిగ్రీలకు పడిపోతున్నాయి. హైదరాబాద్‌లోనూ ఈసారి చలి తీవ్రత చాలా ఎక్కువగా ఉంది.ఇంట్లో వెచ్చగా, బయట చలిగా ఉంటే... ఆ తర్వాత ఇంట్లో చలి వేస్తోంది, బయటికెళితే మాత్రం కాస్త ఉపశమనం అనిపిస్తోంది. శీతల గాలులు, మన ఇళ్ల గోడలే దీనికి కారణమని నిపుణులు చెబుతున్నారు. ఉత్తర వాయవ్య దిశ నుంచి వీస్తున్న శీతల గాలులతో రాష్ట్రంలో ఉష్ణోగ్రతలు బాగా పడిపోయాయి. దీనితో ఇళ్ల కాంక్రీటు గోడలు, శ్లాబులు రాత్రంతా చల్లబడి చలి పెరుగుతోంది. ఇళ్ల గోడలు, శ్లాబ్ నుంచి రోజంతా చల్లదనం వెలువడుతోంది. దీనితో ఇంట్లో చలివేస్తోంది.

# ప్రాణం ఉన్నంతవరకు ప్రజాసేవ

సోనియా గాంధీది త్యాగాల కుటుంబం

ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేసేందుకు కేంద్రం కుట్ర

కెసిఆర్ దమ్ముంటే అసెంబ్లీకి వచ్చి మాట్లాడు

నీ కూతురు అడిగిన దోచుకున్న సొమ్ముకు లెక్కలు చెప్పు

-కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాతనే అభివృద్ధి

-ప్రతి గ్రామానికి బీటీ రోడ్డు వేయిస్తా

-కాంగ్రెస్ యువ చైతన్య సమావేశంలో మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి

-కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా నల్లగొండలో భారీ యువ చైతన్య ర్యాలీ

-కాంగ్రెస్ పార్టీ శ్రేణుల్లో జోష్ నింపిన యువ చైతన్య ర్యాలీ

అక్షరకలం ప్రతినిధి, నల్గొండ







పదవి ఉన్నా లేకున్నా తన ప్రాణం ఉన్నంత వరకు ప్రజాసేవ చేస్తానని రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు. కాంగ్రెస్ పార్టీ 140 వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని నల్లగొండ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, మాజీ జెడ్పీటిసి గుమ్ముల మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో ఆదివారం నల్గొండ పట్టణంలోని ఎన్జీ కళాశాల నుంచి శివాజీ నగర్, రామగిరి, బస్టాండ్, ప్రకాశం బజార్ మీదుగా క్లాక్ టవర్ సెంటర్ వరకు భారీ ర్యాలీ నిర్వహించారు.అనంతరం జరిగిన సమావేశంలో మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ రాష్ట్రంలో ఎలాంటి అభివృద్ధి జరగాలన్న కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యపడుతుందని అన్నారు. తనను 5 సార్లు ఎమ్మెల్యేగా గెలిపించిన నల్గొండ నియోజకవర్గ ప్రజల రుణం తీర్చుకోలేనిదని అన్నారు.నల్గొండ నియోజకవర్గాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తానని స్పష్టం చేశారు. రాష్ట్రంలో మట్టి రోడ్డు ఉన్న ప్రతి గ్రామానికి బీటీ రోడ్డు వేయిస్తానని పేర్కొన్నారు. నల్లగొండలో ఫ్యూచర్ సిటీ అభివృద్ధికి కృషి చేయడం జరుగుతుందని అన్నారు. ఇప్పటికే వేలకోట్లతో రోడ్ల పనులు జరుగుతున్నాయని పేర్కొన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అనేక సంక్షేమ పథకాలు అమలు అవుతున్నాయని తెలిపారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం 10 ఏళ్లు అధికారంలో ఉండి ఎలాంటి అభివృద్ధి పనులు చేయలేదని విమర్శించారు. పేదలకు రేషన్ కార్డులు, ఇండ్లు ఇవ్వలేదని, ప్రాజెక్టులు పూర్తి చేయలేదని ధ్వజమెత్తారు. కాళేశ్వరం ప్రాజెక్టు పేరుతో లక్షల కోట్లు దోచుకు తిన్నారని ఆరోపించారు. కెసిఆర్ అసెంబ్లీకి రాకుండా బయట ఇష్టం వచ్చినట్టు మాట్లాడుతున్నాడని విమర్శించారు. కెసిఆర్ కు దమ్ముంటే అసెంబ్లీకి వచ్చి మాట్లాడాలని సవాల్ చేశారు. అసెంబ్లీకి వస్తే కేసీఆర్ ను ఉతికి ఆరేవేయడానికి సిద్ధంగా ఉన్నామని అన్నారు. 24 నెలలుగా కేసీఆర్ అసెంబ్లీకి రాకుండానే నెలకు 5 లక్షల చొప్పున ఇప్పటివరకు కోటి 20 లక్షల జీతం తీసుకున్నాడని అన్నారు. పదవిలో ఉన్నన్ని రోజులు కేసీఆర్ అల్లుడు,కొడుకు ప్రజల సొమ్మును దోచుకు తిన్నారని విమర్శించారు. అవినీతిని ప్రశ్నించిన సొంత కూతురిని బయటకు వెళ్ళగొట్టారని అన్నారు. కల్వకుంట్ల కవిత అడిగిన దోచుకున్న వేలకోట్ల సొమ్ముకు కెసిఆర్ లెక్కలు చెప్పాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలోనే దేశంలో అనేక ప్రాజెక్టులు నిర్మించడం జరిగిందని పేర్కొన్నారు. దేశ మొట్టమొదటి ప్రధాని జవహర్లాల్ నెహ్రూ నాగార్జునసాగర్ తో పాటు అనేక ప్రాజెక్టులకు శ్రీకారం చుట్టాడని తెలిపారు. ఇందిరాగాంధీ ప్రధానిగా ఉన్న సమయంలో బ్యాంకులను జాతీయ చేయడంతో పాటు పేద ప్రజల సంక్షేమం కోసం అనేక పథకాలను అమలు చేశారని తెలిపారు. రాజీవ్ గాంధీ ప్రధానిగా ఉన్నప్పుడు దేశానికి సాంకేతికతను పరిచయం చేశాడని పేర్కొన్నారు. సోనియా గాంధీ ది త్యాగాల కుటుంబమని అన్నారు. రాజీవ్ గాంధీ చనిపోయిన సమయంలో, మరో రెండు సార్లు ప్రధానిగా సోనియా గాంధీకి అవకాశం వచ్చిన తీసుకోలేదని అన్నారు. ఆర్థికవేత్తలైన పీవీ నరసింహారావు, మన్మోహన్ సింగ్ లకు అవకాశం కల్పించారని తెలిపారు. కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు పేదల కోసం సోనియా గాంధీ మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకాన్ని తీసుకువచ్చిందని తెలిపారు. దీంతో దేశవ్యాప్తంగా పేదలకు 100 పని కల్పించడం జరిగిందని పేర్కొన్నారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ఈ పథకాన్ని నిర్వీర్యం చేసేందుకు కుట్రలు చేస్తుందని విమర్శించారు. అందులో భాగంగానే మహాత్మా గాంధీ పేరును తొలగించిందని ధ్వజమెత్తారు. జనవరి 5 నుంచి రాహుల్ గాంధీ నాయకత్వంలో దీనిపై ఉద్యమం కొనసాగుతుందని దీనిలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని కోరారు.ఇటీవల గ్రామపంచాయతీ ఎన్నికలలో గెలుపొందిన సర్పంచులు పార్టీలకతీతంగా అభివృద్ధి చేయాలని అన్నారు. ఎమ్మెల్సీ కేతావత్ శంకర్ నాయక్ మాట్లాడుతూ దేశంలో బిజెపి మతతత్వ రాజకీయాలు చేస్తుందని విమర్శించారు. వచ్చే ఎన్నికలలో రాహుల్ గాంధీ ప్రధాని అవుతాడని అన్నారు. మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి నిత్యం ప్రజా సంక్షేమం కోసం పాటుపడుతున్నాడని అన్నారు.ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన నల్గొండ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గుమ్ముల మోహన్ రెడ్డి మాట్లాడుతూ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి నాయకత్వంలో నల్లగొండ పట్టణాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేసుకోనడం జరుగుతుందని తెలిపారు. రాబోయే మున్సిపల్ ఎన్నికలలో 48 వార్డులలో కాంగ్రెస్ పార్టీ విజయం సాధిస్తుందని అన్నారు.కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా నిర్వహించిన ర్యాలీతో నలగొండ పట్టణం పార్టీ శ్రేణులతో కిక్కిరిసింది. నల్గొండ నియోజకవర్గంలో నుంచి పార్టీ శ్రేణులంతా వేలాదిగా తరలివచ్చి ర్యాలీలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ హఫీజ్ ఖాన్, నల్గొండ మాజీ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ జూకురి రమేష్, నల్గొండ మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ అబ్బగోని రమేష్ గౌడ్, మాజీ జడ్పిటిసిలు వంగూరి లక్ష్మయ్య, పాశం రామ్ రెడ్డి, నర్సింగ్ శ్రీనివాస్ గౌడ్, కనగల్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గడ్డం అనుప రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ సుంకరబోయిన బిక్షం యాదవ్, ఆర్టిఏ మెంబర్ కుసుకుంట రాజిరెడ్డి, పలువురు మాజీ కౌన్సిలర్లు, సర్పంచులు, యువజన కాంగ్రెస్ నాయకులు షేక్ జహంగీర్, బద్దం సుధీర్, మామిడి కార్తీక్, గాలి నాగరాజు, పొగాకుల సతీష్, కట్ట బోయిన పవన్ తదితరులు పాల్గొన్నారు.

# రావిరాల గ్రామాన్ని ప్రత్యేక డివిజన్ గా ప్రకటించాలి

కనుమరుగవుతున్న చరిత్ర కలిగిన రావిరాల గ్రామం పేరు

అన్ని రాజకీయ పార్టీల నాయకులు

పార్టీలకు అతీతంగా ఉద్యమించాలి

రావిరాల గ్రామ ప్రజలు పార్టీలకతీతంగా

ఉద్యమానికి సిద్ధమవుతున్న వైనం

రావిరాల గ్రామాన్ని డివిజన్ గా ప్రకటించేంత

వరకు పోరాటం ఆగదు

రావిరాల కు మరో సారి అన్యాయం జరుగుతుంటే

చూస్తూ ఊరుకోం

మహేశ్వరం,డిసెంబర్ 25, (అక్షర కలం)



రావిరాల గ్రామాన్ని ప్రత్యేక డివిజన్ గా ప్రకటించాలని రావిరాల గ్రామానికి చెందిన అన్ని రాజకీయ పార్టీల నాయకులు గ్రామ ప్రజలు ఉద్యమానికి సిద్ధమవుతున్నారు. ఆదివారం నాడు



రావిరాల గ్రామ ప్రజలు పార్టీలకు అతీతంగా అన్ని రాజకీయ పార్టీలకు చెందిన నాయకులు ప్రజలు, పెద్దలు ఈరోజు సమావేశాన్ని నిర్వహించారు. సుమారుగా 10,000 ల ఎకరాల రెవెన్యూ గలిగిన మన అతి పెద్ద రావిరాల గ్రామం మన గ్రామానికి తూర్పున ఉన్న కొన్ని గ్రామాలకు సాగునీటిని అందిస్తున్న అతి పెద్ద చెరువు గలిగిన మన రావిరాల గ్రామం ప్రతి మంగళవారం కొన్ని వేల మంది భక్తులకు కొంగు బంగారం అయినటువంటి సూర్యగిరి సూరన్ గుట్ట రేణుక ఎల్లమ్మ తల్లి గలిగినటువంటి రావిరాల గ్రామం ప్రతి పవిత్ర అమావాస్యకి కొన్ని వేల మంది భక్తులతో కిటకిటలాడుతున్న లక్ష్మీనరసింహ స్వామి కొలువుదీరిన మన రావిరాల గ్రామం 365 రోజులు నిత్య హోమములతో పూజలు అందుకుంటున్న మన రాష్ట్రంలోనే లేనటువంటి గాయత్రీ మాత ఆశ్రమం కలిగిన మన రావిరాల గ్రామం ప్రతి ఏటా సుమారుగా రెండు వందల మంది అయ్యప్ప స్వాములతో 41 రోజులు మండల దీక్ష నిర్వహిస్తూ ఏకకాలంలో దీక్ష దారణ, దీక్ష విరమణ జరుపుతూ ఐక్యమత్యాన్ని చాటుకుంటున్న రావిరాల గ్రామం ప్రతి సంక్రాంతికి మన ప్రభుత్వ పాఠశాలలో విద్యనభ్యసించిన పూర్వ విద్యార్థులు ఉపాధ్యాయులు అందరూ సుమారుగా 2000 ల మందితో ఒకేరోజు ఒకే వేదిక మీద కలుసుకుని పూర్వ విద్యార్థుల కబడ్డీ క్రీడా సమ్మేళనాన్ని నిర్వహించుకొని మన గ్రామ గొప్పతనాన్ని చాటుకుంటున్నటువంటి మన రావిరాల గ్రామం రావిరాల గ్రామంలో 5 వార్డులు కలిగి 10,000,ల ఓటు బ్యాంకు ఉన్నటువంటి అతి విశాలమైన మన రావిరాల గ్రామం అలనాడు మన గ్రామంలో నెలకొల్పబడిన సిఫాం కు కూడా మన రావిరాల పేరు పెట్టకుండా మామిడిపల్లి పేరు పెట్టడం జరిగింది అది కూడా మన గ్రామానికి చెందిన ఒక పెద్ద అవమానం పహాడీశరీఫ్ పోలీస్టేషన్ రెవెన్యూ లో ఉన్నప్పటికి మన రావిరాల పేరు పెట్టకపోవడం విడ్డూరం కాదా అలనాడు మన రావిరాల రెవెన్యూలో ఏర్పడినటువంటి ఆర్ సి ఐ కి కూడా మన రావిరాల పేరు పెట్టకుండా ఇమారత్ అని పేరు పెట్టి మన రావిరాలకు అన్యాయం జరిగిందని గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేశారు.గతంలో మన రావిరాల రెవెన్యూలో ఏర్పడినటువంటి ఫ్యాబ్సిటీకి కూడా మన రావిరాల పేరు పెట్టకుండా మనకు అన్యాయం జరిగింది. మన ప్రాంతంలో ఏర్పడినటువంటి రంగారెడ్డి జిల్లా కలెక్టర్ ఆఫీస్ కార్యాలయం మన రెవెన్యూలో లేనప్పటికీ దారి మాత్రం మన రెవెన్యూ లో ఉన్నందున మన గ్రామం పేరు పెట్టలేదు చివరకు మన మున్సిపాలిటీని గ్రేటర్ హైదరాబాద్లో కలుపుతున్నప్పుడు కూడా రావిరాల పేరు మీద ఒక వార్డు పెట్టకపోవడం చాలా సిగ్గుచేటు ఇంత కూడా రెవెన్యూ లేనటువంటి తుక్కుగూడ పేరు పెట్టడం ఇమాంగూడ పేరు పెట్టడం మన రావిరాల రాజకీయ నాయకులకు ఇది ఒక చెంపపెట్టు రావిరాల గ్రామంలో ఉన్నటువంటి 5 వార్డులను 1,2,3 వార్డులను తుక్కుగూడ లో 4,5 వార్డులను ఇమామ్ కూడా కలిపారు. అంటే గ్రామాన్ని రెండు ముక్కలుగా చేసి ఒక ముక్క ను తుక్కుగూడలో ఒక ముక్కను ఇమామ్ గూడ కలిపారు. అంటే రావిరాల పేరు గొప్పతనం మన నాయకుల గొప్పతనం ఏంటి అనేది అర్థమవుతుంది పార్టీలకు అతీతంగా నాయకులు ప్రజలు యువకులు అందరూ ఐకమత్యంగా అందరూ కలిసి రావిరాల గ్రామాన్ని డివిజన్ గా ప్రకటించే వరకు పోరాటానికి సిద్ధమవుతున్నారు.

# ఇండియా ఫెడరేషన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ జాతీయ కౌన్సిల్ సభ్యునిగా వరయోగుల మురళీధర్ స్వామి ఎన్నిక





**అక్షర కలం సిద్దిపేట జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 28 :**

ఇండియా ఫెడరేషన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ జాతీయ కౌన్సిల్ సభ్యునిగా వరయోగుల మురళీధర్ స్వామిని ఎన్నుకున్నట్టు తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు రాష్ట్ర కన్వీనర్ మామిడి సోమయ్య ప్రకటించినట్లు తెలిపారు. ఆదివారం సిద్దిపేట పట్టణంలో జరిగిన టీడబ్ల్యూజేఎఫ్ జిల్లా మూడవ మహాసభలను ఘనంగా నిర్వహించారు. ఈ సభకు రాష్ట్ర కన్వీనర్ మామిడి సోమయ్యతో పాటు కో కన్వీనర్ లు పి. ఆనందం, తన్నీరు శ్రీనివాస్, బండి విజయ్ కుమార్, వల్లాల జగన్, కుడితాడి బాపురావు హాజరయ్యారు. ఈ సందర్బంగా సిద్దిపేట జిల్లా నూతన కమిటీని ఎన్నుకున్నారు. టీడబ్ల్యూజేఎఫ్ జిల్లా అధ్యక్షునిగా సత్తు మహిపాల్ రెడ్డి, కార్యదర్శిగా మహమ్మద్ ఖుద్రత్ అలీ, ఉపాధ్యక్షులుగా ఆకుల రాజు, కోశాధికారి కుడిక్యాల సంపత్, సహాయ కార్యదర్శి ఎదబోయిన శ్రీనివాస్ రెడ్డి, కార్యవర్గ సభ్యులగా ధర్మపురి సందీప్, చెరుకు సతీష్ ఎన్నుకున్నారు. ఈ మహాసభలో జిల్లా యూనియన్ జర్నలిస్ట్ లో వంద మంది పాల్గొన్నారు.

# మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరిన బీజేపీ కాంగ్రెస్ యువత



**అక్షర కలం సిద్దిపేట డిసెంబర్ 28 :**

సిద్దిపేట అర్బన్ మండలం మిట్టపల్లి గ్రామానికి చెందిన చింతల కుమార్ ఆధ్వర్యంలో కాంగ్రెస్, బీజేపీ యువత మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్బంగా ఆదివారం వారికీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. పయ్యావుల రాజయ్య, కొమురయ్య,యాదగిరి, బైరి యాదగిరి, చింతల రాజు, జంపల్లి దేవరాజు, జక్కుల శివ,జిట్ట పరశు రాములు, జిట్ట రాజు, బాకీ మల్లేశం, బంగారు కనకయ్య, జిట్ట కర్ణాకర్ బుట్టి ప్రభాకర్, నీల స్వామి, చిన్నోజి వేణు, చిన్నోజు నవీన్, ఏడే సందీప్, రేపాక శ్రీకాంత్, వరికోలు హరిప్రసాద్, మహమ్మద్ అన్వర్ పాషా, ఐరేని భరత్, సంపంగి ప్రశాంత్, రాగం లక్ష్మణ్, రాగం మహేష్, జిట్ట నవీన్, తదితరులు బిఆర్ఎస్ పార్టీలో చేరారు.

# మాదిగ జాగృతి జిల్లా కమిటీ ఎన్నిక



**పెద్దపల్లి డిసెంబర్ 28 అక్షర కలం**

పెద్దపల్లి జిల్లా మాదిగ జాగృతి సంఘం అన్ని ఆదివారం అనుకున్నారు. ధర్మ సమాజ్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి శ్రీకాంత్ మహారాజ్ ఆధ్వర్యంలో జిల్లా స్థాయి సమీక్ష సమావేశం నిర్వహించి జిల్లా కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జిల్లా అధ్యక్షులుగా ఎదుళ్ల శంకరయ్యను, ఉపాధ్యక్షుడిగా ఆవునూరి సతీష్, ప్రధాన కార్యదర్శిగా మాతంగి రేవంత్, కార్యదర్శిలుగా బూడిద మహేందర్, జైకర్ బాబు, కోశాధికారిగా రమాకాంత్,కమిటీ సభ్యులుగా కాదశి రమేష్, కుక్క అవినాష్, ఆషాడం ముకేశ్, ఆషాడం విక్రమ్, సతీష్ ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా నూతన కార్యవర్గం మాట్లాడుతూ గతంలో చేపట్టిన సాంస్కృతిక ఉద్యమాన్ని మళ్లీ పూర్వ వైభవంతో కొనసాగించే దిశగా గ్రామ స్థాయిలో ఉద్యమాన్ని బలోపేతం చేస్తామన్నారు. మాదిగ జాగృతి సంఘంను గ్రామ గ్రామానికి విస్తరించి, బలమైన ప్రజా ఉద్యమంగా తీర్చిదిద్దాల్సిన అవసరాన్ని గుర్తించి, ఉద్యోగులు, విద్యావంతులు, యువత, నాయకులను కలిసి రావాలన్నారు. అందరిని సమన్వయం చేసుకుంటూ, సమిష్టిగా పనిచేస్తామన్నారు.

## ఘనంగా కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం

**సంగారెడ్డి ప్రతినిధి,అక్షరకలం..**



సంగారెడ్డి పట్టణంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ ఆఫీస్ లో కాంగ్రెస్ పార్టీ 140 వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా కాంగ్రెస్ పార్టీ జెండా ను టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి జిల్లా అధ్యక్షురాలు నిర్మలాజగ్గారెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంలో జగ్గారెడ్డి మాట్లాడుతూ దేశానికి స్వాతంత్ర్యం తెచ్చిన పార్టీ అన్నారు దేశ నిర్మాణం లో ఎంతో మంది కాంగ్రెస్ నాయకుల ఆస్తులు, ప్రాణాలు సైతం లెక్క చేయకుండా ముందుకు వెళ్లారని అన్నారు 140 ఏళ్ల చరిత్ర కలిగిన గొప్ప పార్టీ అన్నారు ఈ రోజులో బీజేపీ పార్టీ కి సంబంధించిన సోషల్ మీడియాలో కాంగ్రెస్ పార్టీ పై దుష్ప్రచారాలు కాంగ్రెస్ నాయకులు ఫోటోలు మార్పింగ్ చేసి యువతను తప్పుదోవ పట్టిస్తున్నారని యువత వారి కుట్ర ను గ్రహించాలని అన్నారు ఇట్టి కార్యక్రమంలో నియోజకవర్గ కన్వీనర్ ఆంజనేయులు,సిడిసి చైర్మన్ గడీల రామ్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రఘు గౌడ్, ఆత్మ కమిటీ చైర్మన్ ప్రభు, సదాశివపేట మండల అధ్యక్షులు సిద్దన్న, సంగారెడ్డి పట్టణ అధ్యక్షులు జార్జ్, బుచ్చి రాములు, నర్సింహారెడ్డి,నాయకులు కూన సంతోష్, కిరణ్ గౌడ్,మహేష్, శ్రీకాంతగౌడ్, విజయ భాస్కర్ రెడ్డి, మల్లారెడ్డి, చింటూ గౌడ్, బల్వంత్ రెడ్డి, అనిల్, చారి, తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ క్యాంపు కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ వేడుకలు

## కాంగ్రెస్ పార్టీ జండా ఆవిష్కరించిన సిద్దిపేట ఇంచార్జ్ పూజాల హరికృష్ణ

**అక్షర కలం సిద్దిపేట డిసెంబర్ 28 :**

రాష్ట్ర అభివృద్ధి కాంగ్రెస్ తోనే సాధ్యమని సిద్దిపేట నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి పూజల హరికృష్ణ అన్నారు. ఆదివారం సిద్దిపేట కాంగ్రెస్ పార్టీ క్యాంప్ కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు కార్యకర్తలతో కలిసి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నాడు బ్రిటిష్ పాలనలో భారతదేశ విముక్తి నేడు తెలంగాణ రాష్ట్రం ఆంధ్ర చేతుల నుండి విముక్తిలో కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యం జరిగిందని అన్నారు. ఇందిరాగాంధీ రాజ్యంలో ప్రతి ఇంట కాంగ్రెస్ జెండా ఎగురుతూ నేడు దేశ



అభివృద్ధిలో కాంగ్రెస్ పథకాలు కొనసాగుతున్నాయని ఎక్కడ వెల్లిన మారుమూల గ్రామం నుండి ఢిల్లీ వరకు కాంగ్రెస్ అభివృద్ధి కళ్ళకు కట్టినట్టు కనబడతాయని అన్నారు. తెలంగాణ రాష్ట్రం 10 ఏళ్లలో దొరల పాల నుండి విముక్తి చెంది ప్రజా పాలన ఏర్పడిందని ప్రజలు సంతోషంగా కళ్ళల్లో ఆనందంతో ఉన్నారని వారి ముఖంలో మళ్లీ ఇందిరమ్మ రాజ్యం వచ్చిందని ఏర్పడుతుందని అన్నారు. ప్రజా పాలనలో బిఆర్ఎస్ పతనానికి ప్రజలు కంకణం కట్టుకున్నారని ఎన్నికల్లో స్పష్టంగా కనబడిందని అన్నారు. రాబోయే ఎన్నికల్లో ఇంటికే నీ పార్టీ పరిమితం అయ్యేవరకు ప్రజలు ఊరుకోనని ఇకనైనా బుద్ధి తెచ్చుకొని అభివృద్ధి వైపు నడవాలని అన్నారు. ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బొమ్మల యాదగిరి,దాస అంజన్న,డీసీసీ మహిళా అధ్యక్షులు ముద్దం లక్ష్మి,పూజల గోపిక్రిష్ణ,కొత్త మహిపాల్ రెడ్డి,ఎర్ర మహేందర్,రాజబాహదూర్ రెడ్డి,టీఎంపీస్ అధ్యక్షులు చెంది శ్రీనివాస్ ముదిరాజ్,అంబటి మహేష్ గౌడ్,కృష్ణ పటేల్, వాహబ్,రషద్,కేమ్మ సారం రాజేష్ ఖన్నా,దేశెట్టి నరేష్,ఎర్ర బోలు రాజిరెడ్డి, ఎన్ ఎస్ యు ఐ అధ్యక్షులు అజమాత్,చోట అజమాత్, వెంకటేశ్వర ఆలయ డైరెక్టర్ ఉప్పెరెట్ల సంతోష,జనార్దన్ రెడ్డి,నవీన్ ముదిరాజ్, వంశీ ప్రవీణ్, రజని,సన తదితరులు పాల్గొన్నారు.

# అమెరికా తెలుగు సంఘం ఆధ్వర్యంలో ఉచిత హెల్త్ క్యాంప్

**ముఖ్యఅతిథిగా హాజరైన చింత ప్రభాకర్**





**సంగారెడ్డి ప్రతినిధి, అక్షరకలం..**

అమెరికా తెలుగు సంఘం ఆధ్వర్యంలో సదాశివపేట అయ్యప్ప స్వామి ఆలయ ఆవరణలో ప్రజల ఆరోగ్యమే ప్రధాన లక్ష్యంగా నిర్వహించిన ఉచిత హెల్త్ క్యాంపులో ఎమ్మెల్యే చింత ప్రభాకర్ పాల్గొన్నారు...ఈ సందర్భంగా క్యాంపులో అందిస్తున్న వైద్య సేవలను పరిశీలించి, వైద్యులు, సిబ్బందితో మాట్లాడారు. గ్రామీణ ప్రాంత ప్రజలకు ఇటువంటి ఉచిత వైద్య శిబిరాలు ఎంతో ఉపయోగకరమని ఆయన పేర్కొన్నారు...ప్రజలకు మెరుగైన వైద్య సదుపాయాలు అందుబాటులోకి రావాలనే ఉద్దేశంతో ఇలాంటి కార్యక్రమాలు మరింత విస్తరించాలని ఆయన సూచించారు...ఉచిత హెల్త్ క్యాంపు నిర్వహణకు సహకరించిన నిర్వాహకులు, వైద్య బృందాన్ని ఎమ్మెల్యే అభినందించారు...కార్యక్రమం లో అమెరికా తెలుగు సంఘం అధ్యక్షులు రమణ కిరణ్,. మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ చింత గోపాల్ ఆంజనేయులు, వైద్య సిబ్బంది ఉన్నారు.

# కాంగ్రెస్ పార్టీ పోరాటాల త్యాగ ఫలమే దేశానికి స్వాతంత్రం

## చిట్యాలలో ఘనంగా కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవం

**అక్షర కలం : చిట్యాల (డిసెంబర్ 28)**

నల్గొండ జిల్లా చిట్యాల పట్టణ కేంద్రంలో కాంగ్రెస్ 141 వ ఆవిర్భావ దినోత్సవాన్ని పట్టణ కాంగ్రెస్ నాయకుల మధ్య ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా చిట్యాల కనకదుర్గ సెంటర్ లో కేక్ కట్ చేసి కాంగ్రెస్ పార్టీ జెండా ఆవిష్కరణ చేశారు ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ భారత స్వాతంత్ర ఉద్యమంలో కాంగ్రెస్ పార్టీ చేసిన ఉద్యమాలు భారత భూమి ఎన్నడు మరువలేవని, జాతీయ నాయకుల గుర్తుకు చేసుకుంటూ వారి యొక్క ఆశయాలు నెరవేర్చే దిశగా ప్రతి ఒక్కరు అడుగు వేయాలని పిలుపునిచ్చారు అనంతరం గత 45 సంవత్సరాలుగా దీర్ఘ కాలంగా కాంగ్రెస్ పార్టీలో పనిచేస్తున్న సీనియర్ నాయకులు పోకల దేవదాసు ని, మేడిశెట్టి ఉమాశంకర్ ను చిట్యాల పట్టణ మాజీ మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చిన్న వెంకటరెడ్డి సన్మానించారు. ఈ సన్మాన కార్యక్రమంలో కనకదుర్గ ఆలయ చైర్మన్ మారగోని ఆంజనేయులు గౌడ్, మాజీ వర్డ్ కౌన్సిలర్లు సిలువేరు శేఖర్, బెల్లి సత్తయ్య , వనమా వెంకటేశ్వర్లు , జడల చిన్న మల్లయ్య,, ఎస్కే ఇబ్రహీం, బొబ్బలి రామ్ రెడ్డి,




కాంగ్రెస్ పార్టీలో వివిధ హెూదాలో ఉన్న నాయకులు తదితరులు పాల్గొన్నారు

## పెద్ద కాపర్తి గ్రామంలో కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవం

చిట్యాల మండలంలోని పెద్ద కాపర్తి గ్రామంలో కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవం ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా పెద్ద కాపర్తి గ్రామ సర్పంచ్ కాట వెంకటేశం పార్టీ జెండాను ఆవిష్కరించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతదేశానికి స్వాతంత్రం రావడానికి కాంగ్రెస్ పార్టీ నుండి ఎంతోమంది పోరాటాలు త్యాగాల ఫలితమే నేడు స్వేచ్ఛావాయువులు పీలుస్తున్నామని, వారి త్యాగాలను స్మరించుకుంటూ స్వాతంత్ర ఉద్యమ నాయకులకు నివాళు లర్పించారు. ఈ కార్యక్రమానికి గ్రామ ఉపసర్పంచ్ ఓర్సు సైదులు , వార్డు సభ్యులు ఏర్పుల యాదయ్య, ఏర్పుల వెంకన్న, సాగర్ల నాగరాజు, ఆమనగంటి నరేష్, నూతి వెంకటేష్, బైరనేని బిక్షం, జిల్లా నరసింహ, ఉండబోయిన నరసింహ, పొట్లపల్లి లింగస్వామి, గుండబోయిన నరసింహ ఈశ్వరయ్య, తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా కాంగ్రెస్ పార్టీ ఆవీర్భావ దినోత్సవ వేడుకలు

**-పార్టీ పతాక ఆవిష్కరణ చేసిన మండల అధ్యక్షులు యాస లక్ష్మా రెడ్డి**

**-అనంతరం మహాత్ముని విగ్రహం వద్ద నిరసన వ్యక్తం చేసిన ఆ పార్టీ నాయకులు**



**ఆత్మకూరు( ఎం) అక్షర కలం**

యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు( ఎం) మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ 141 వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఆత్మకూరు ఎం మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కార్యాలయం ఎదుట కాంగ్రెస్ పార్టీ పతాక ఆవిష్కరణ చేసిన ఆ పార్టీ మండల అధ్యక్షులు యాస లక్ష్మా రెడ్డి ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారత దేశ స్వాతంత్ర్య సాధనలో అదేవిధంగా తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిన పార్టీ భారత జాతీయ కాంగ్రెస్ పార్టీ అని, భారత దేశ అభివృద్ధి సంక్షేమ పాలనలో తమ పార్టీకే దక్కుతుందని అన్నారు. కానీ పేద వారికి పని కల్పించే ఉద్దేశ్యంతో 2005 సంవత్సరం లో ఆనాటి ప్రధాన మంత్రి వర్యులు స్వర్గీయ శ్రీ మన్మోహన్ సింగ్ గారి నాయకత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం లో మహాత్మాగాంధీ గారి పేరు ను తొలిగించె కుట్ర చేసి ఆ పథకానికి తూట్లు పొడిచే ప్రయత్నం కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం చేస్తుందని అందుకు తమ పార్టీ గ్రామ గ్రామాన నిరసన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని అన్నారు. అనంతరం స్థానిక మహాత్మా గాంధీ విగ్రహం దగ్గర నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పిటిసి, ఎంపిటీసీలు,ఎంపీపీ, వివిధ గ్రామ అధ్యక్షులు మండల కాంగ్రెస్ నాయకులు,సర్పంచ్ లు, తదితరులు పాల్గొన్నారు.

# జన్ కళ్యాణ్ దివస్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

**బీఎస్పీ స్టేట్ కో - ఆర్డినేటర్ అడ్వకేట్ నిషాని రామచంద్రం**

**అక్షర కలం, మంచిర్యాల జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 28:**



తెలంగాణ రాష్ట్రంలో జన్ కళ్యాణ్ దివస్ సందర్భంగా చేపట్టిన విరాళాల సేకరణ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని బహుజన్ సమాజ్ పార్టీ స్టేట్ కో%-%ఆర్డినేటర్ అడ్వకేట్ నిషాని రామచంద్రం పిలుపునిచ్చారు. ఆదివారం జిల్లా కేంద్రమైన మంచిర్యాల పట్టణంలోని నీలకంఠేశ్వర హాస్పిటల్ ప్రాంగణంలో నిర్వహించిన జన్ కళ్యాణ్ దివస్ రివ్యూ సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా బహుజన పితామహుల చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం నిర్వహించిన సమావేశంలో బీఎస్పీ స్టేట్ కో%-%ఆర్డినేటర్ అడ్వకేట్ నిషాని రామచంద్రం మాట్లాడుతూ, భారత రాజ్యాంగ పరిరక్షణకు, బహుజనుల ఆత్మగౌరవం, రాజకీయ అధికార సాధనకు, బహుజన ఉద్యమ బలోపేతానికి, సామాజిక ప్రజాస్వామ్య సాధన కోసం బహుజన్ సమాజ్ పార్టీకి విరాళాలు అందించాలని కోరారు. బహుజన సమాజ రక్షణ కోసం సాగే ఈ ఉద్యమానికి బహుజనులే అధిక సంఖ్యలో ముందుకు వచ్చి విరాళాలు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. జనవరి 2వ తేదీ వరకు మూడు లక్షల రూపాయలు విరాళాలుగా సేకరించాలనే లక్ష్యాన్ని నిర్దేశించారు. ఈ కార్యక్రమంలో బహుజన సమాజ్ పార్టీ జోన్ ఇంచార్జ్ కాదసి రవీందర్, జిల్లా ఇంచార్జ్‌లు నాగుల కిరణ్ బాబు, దాగం శ్రీనివాస్, ఆసిఫాబాద్ జిల్లా అధ్యక్షులు తుకారాం, జిల్లా ఉపాధ్యక్షులు ముదస్సిర్, మాదిపెల్లి రాములు, బొల్లి నరేష్, కృష్ణచైతన్య, పెరుగు రవీందర్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల అక్రిడేషన్ 252 జీవోను ఉపసంహరించండి

**జర్నలిస్టుల హక్కులను కాల రాస్తే చూస్తూ ఊరుకోం**

**బహుజన్ సమాజ్ పార్టీ జిల్లా అధ్యక్షులు ముల్కల్ల రాజేంద్రప్రసాద్**

**అక్షర కలం, మంచిర్యాల జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 28:**



రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన జర్నలిస్టుల అక్రిడేషన్ జీవో 252 ను వెంటనే ఉపసంహరించుకోవాలని, జర్నలిస్టుల హక్కులను కాల రాస్తే చూస్తూ ఊరుకోమని బహుజన్ సమాజ్ పార్టీ జిల్లా అధ్యక్షులు ముల్కల్ల రాజేంద్రప్రసాద్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, జీవో నెంబర్ 252 ను ఉపసంహరించి జర్నలిస్టులందరికీ అక్రిడేషన్ ఇవ్వాలని, ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా అంటూ విభజించి పాలించే విధానం మంచిది కాదని అన్నారు. ఎన్నో కష్టనష్టాలను ఓర్చి ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారధిగా పని చేస్తున్న జర్నలిస్టులకు అక్రిడేషన్ అనేది గుర్తింపు మాత్రమే కాదని వృత్తి బాధ్యత స్వేచ్ఛ గౌరవానికి సంబంధించిందన్నారు. జర్నలిస్టులను ఇబ్బంది పెట్టే ఎటువంటి నిర్ణయాన్ని అయినా బహుజన్ సమాజ్ పార్టీ వ్యతిరేకిస్తుందన్నారు. జీవో నెంబర్ 252 ఉపసంహరించి జర్నలిస్టులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని తెలిపారు.

# సంపూర్ణ అక్షరాస్యత సాధనకు నూతన పాలక వర్గం కృషి చేయాలి

-ప్రధానోపాధ్యాయురాలు ప్యారీ బేగం





యాదాద్రి భువనగిరి అక్షరకలం

నూతన సర్పంచ్ వార్డు సభ్యులు గ్రామాల్లో సంపూర్ణ అక్షరాస్యత సాధనకు కు కృషి చేయాలని గోల్కొండ ప్రాథమికోన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ప్యారి బేగం కోరారు. శనివారం యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట మండలం మాసాయిపేట గ్రామంలో ఇటీవల నూతనంగా ఎన్నికైన సర్పంచ్ వార్డు సభ్యులకు గోల్కొండ ప్రాథమికోన్నత పాఠశాల ఆధ్వర్యంలో ఘనంగా సన్మానం చేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ప్యారీ బేగం మాట్లాడుతూ గ్రామాల్లో బడి ఈడు పిల్లలు బడికి వెళ్ళేటట్లు, బాలకార్మికులు లేకుండా, బాల్య వివాహాలు జరగకుండా, నూతన పాలకవర్గం సభ్యులు కృషి చేయాలని కోరారు. ముఖ్యంగా ఆడపిల్లను పెండ్లి పేరుతో చదువుకు దూరం చేయవద్దని కోరారు. గోల్కొండ పాఠశాల కరస్పాండెంట్ షేక్ మంజుబాబ మాట్లాడుతూ నేటి యువత చెడు అలవాట్లకు బానిసలై, మద్యం తాగడం బెట్టింగులు ఆడడం, అప్పులు చేయడం, వాటిని తీర్చలేక ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. నూతన పాలకవర్గం యువతకు ఉపాధి అవకాశాలను కల్పించేందుకు కృషి చేయాలని కోరారు. గ్రామ సర్పంచ్ కళ్ళెం జాహంగీర్ మాట్లాడుతూ మా వార్డు సభ్యులతో కలిసి గ్రామంలోని అన్ని సమస్యలు పరిష్కారం చేస్తామని, గ్రామ ప్రజలందరూ సహకరించాలని కోరారు. విద్యార్థులు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. ఈ కార్యక్రమంలో గ్రామ ఉప సర్పంచ్ పాశం సంగీత బాలకృష్ణ , చల్లూరు ఉప సర్పంచ్ సుధాకర్ , పాఠశాల వ్యవస్థాపకులు సాహి తీ లతీఫ్, సీనియర్ జర్నలిస్టు, పాఠశాల డైరెక్టర్ షేక్ ఉస్మాన్ షరీఫ్, గ్రామ పంచాయతీ కార్యదర్శి నరేష్ , మాజీ సర్పంచ్ బుడిగె గౌతమి నర్సింగరావు, మాజీ ఉప సర్పంచ్ వాకిటి అమృత, నూతన వార్డు సభ్యులు, పాఠశాల ఉపాద్యయ బృందం, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ఘనంగా కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

యాదాద్రి భువనగిరి అక్షరకలం



యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలోని మహాత్మా జ్యోతిరావు పూలే చౌరస్తా లో కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈసందర్భంగా మిఠాయిలు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు బెండ శ్రీకాంత్, తంగెళ్ళపల్లి రవి కుమార్, చందుపట్ల విశ్వేశ్వర్ రావు, శెట్టి బాలయ్య, దోనకొండ రాములు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ జిల్లా కార్యవర్గ విస్తరణ సన్నాహక సమావేశం

**కాంగ్రెస్ పునర్నిర్మాణంలో కార్యకర్తలే నిజమైన బలం : రాష్ట్ర గ్రంథాలయ పరిషత్ అధ్యక్షులు డా. రియాజ్**

**పార్టీ కోసం పని చేసే వారికే బాధ్యతలు : డీసీసీ అధ్యక్షురాలు ఆత్రం సుగుణక్క**

ఆసిఫాబాద్: అక్షర కలం

కుమురంభీమ్ ఆసిఫాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీని సంస్థాగతంగా మరింత బలోపేతం చేయాలనే లక్ష్యంతో ఆదివారం ఆసిఫాబాద్‌లో జిల్లా కార్యవర్గ విస్తరణ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశం డీసీసీ అధ్యక్షురాలు ఆత్రం సుగుణక్క అధ్యక్షతన జరగగా, జిల్లా అబ్జర్వర్, రాష్ట్ర గ్రంథాలయ పరిషత్ అధ్యక్షులు డా. రియాజ్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. మాజీ ఎమ్మెల్యే ఆత్రం సక్కు, నియోజకవర్గం ఇంచార్జ్ అజ్మీర శ్యాంనాయక్, మార్కెట్ కమిటీ చైర్మన్ కుడిమేత విశ్వనాథ్ ప్రత్యేక అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా ఉపాధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు, కార్యదర్శులు, కోశాధికారి, అధికార ప్రతినిధులు తదితర కీలక పదవుల భర్తీకి సంబంధించి పార్టీ శ్రేణుల నుంచి దరఖాస్తులను



స్వీకరించారు. కార్యకర్తల పాత్ర అత్యంత కీలకమని పేర్కొన్నారు. పార్టీ పట్ల నిబద్ధత, అనుభవం, ప్రజాసేవ దృక్పథం కలిగిన వారిని గుర్తించి బాధ్యతలు అప్పగిస్తామని తెలిపారు. గ్రామస్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు పార్టీని మరింత ప్రజల్లోకి తీసుకెళ్లేలా ప్రతి కార్యకర్త పనిచేయాలని పిలుపునిచ్చారు. డీసీసీ అధ్యక్షురాలు ఆత్రం సుగుణక్క మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేయడమే తన ప్రధాన లక్ష్యమని అన్నారు. ప్రజల సమస్యలపై నిరంతరం పోరాటం చేయడమే కాంగ్రెస్ నాయకుల బాధ్యత అని చెప్పారు. వ్యక్తుల కోసం కాదు, పార్టీ కోసం పనిచేసే వారికే కార్యవర్గంలో స్థానం ఉంటుందని స్పష్టం చేశారు. సామాజిక సమతుల్యత పాటిస్తూ సీనియర్ నాయకులతో పాటు యువత, మహిళలకు సముచిత ప్రాధాన్యత ఇస్తూ కొత్త జిల్లా కార్యవర్గాన్ని రూపొందిస్తామని వెల్లడించారు. ఈ సమావేశానికి జిల్లా, మండల స్థాయి కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.



# "కార్పొరేట్లకు ఊడిగం చేసేలా నూతన లేబర్ కోడ్స్"

- ఫిబ్రవరి 12 దేశ వ్యాపిత సార్వత్రిక సమ్మె
- సిఐటియు జాతీయ కోశాధికారి ఎం సాయిబాబు
- సిఐటియు రాష్ట్ర కార్యదర్శి జే వెంకటేష్
- రెండో రోజు విజయవంతంగా సిఐటియు జిల్లా మహాసభలు

అక్షర కలం/ ఖమ్మం ప్రతినిధి, డిసెంబర్ 28:





ఖమ్మం: భారతదేశ కార్మికవర్గం సుదీర్ఘకాలం అనేక త్యాగాలు, పోరాటాలు చేసి సాధించుకున్న 29 కార్మిక చట్టాలను రద్దుచేసి.. వాటి స్థానంలో నాలుగు లేబర్ కోడ్స్ ను మోదీ ప్రభుత్వం అమలులోకి తెచ్చిందని సిఐటియు జాతీయ కోశాధికారి ఎం సాయిబాబు అన్నారు. రెండో రోజు సిఐటియు ఖమ్మం జిల్లా మహాసభల ను ప్రారంభిస్తూ వారు మాట్లాడారు. నూతన కోడ్స్ సంఘటిత, అసంఘటిత కార్మికులకు శ్రేయస్సు, సంక్షేమం, భద్రత చేకూర్చకపోగా ఆచరణలో అవి వారి పాలిట సంకెళ్లు అవుతాయన్నారు. సంపద సృష్టికర్తలైన శ్రామికులను పెట్టుబడికి బానిసలుగా మార్చే చట్టాలని విమర్శించారు. పెట్టుబడిదారులకు లాభాలు కురిపించటమే ప్రభుత్వ లక్ష్యం అన్నారు. చట్టాలలో కార్మికులకు రక్షణగా ఉన్నవాటిని తొలగించడాన్ని కార్మికుల హక్కులు హరించడమేనని ఎవరికైనా సులభంగా అర్థమవుతుందనీ తెలిపారు. ఐదేళ్లుగా ఈ చట్టాలను నిర్వీర్యం చేయాలని చూస్తున్న మోదీ ప్రభుత్వం అప్పటి నుంచి కార్మికుల ఆగ్రహ జ్వాలలకు భయపడి వెనుకడుగు వేసిందనీ,, కానీ, బిహార్లో ఎన్డీఏ కూటమికి అత్యధిక మెజార్టీ రావడంతో కేంద్రంలో కార్పొరేట్ అనుకూల విధానాల అమలు వేగవంతమయ్యాయి అన్నారు. ఖమ్మం జిల్లా మహాసభ భవిష్యత్తు కార్మిక వర్గం ఎదుర్కొంటున్న సవాలను అధిగమించేందుకు ప్రణాళికని రూపొందించుకొని మరిన్ని పోరాటాలను నిర్వహించాలని వారు ఆకాంక్షించారు.

**లేబర్ కోడ్స్ ను విరమించుకోవాలని దేశవ్యాప్త సమ్మె**

**- సిఐటియు రాష్ట్ర కార్యదర్శి జే వెంకటేష్**

ప్రస్తుతం అమలులో ఉన్న 29 కార్మిక చట్టాలను రద్దు చేసి వాటి స్థానంలో లేబర్ కోడ్అమలు చేయాలని కేంద్రం నిర్ణయం తీసుకున్న రోజునుంచే.. అంటే వేతన కోడ్ 2019లో ఆమోదించినప్పటి నుంచే కార్మిక సంఘాలు దేశవ్యాప్తంగా నిరసనలు వ్యక్తం చేస్తున్నాయన్నారు. అయినా కేంద్ర ప్రభుత్వం లేబర్ కోడ్ అమలు చేస్తున్నట్లు ప్రకటించింది. కార్మిక లోకంపై జరిగిన ఈ దాడిని సంఘటితంగా ఎదుర్కోవాలన్నారు. ప్రభుత్వ చర్య కార్మికుల బానిసత్వంలోకి నెట్టడానికి, వారి హక్కులను లాగేసుకోవడానికి తెచ్చిన ఈ చట్టాలకు వ్యతిరేకంగా ఫిబ్రవరి 12 న సార్వత్రిక సమ్మె చేపట్టనున్నట్టు తెలియజేశారు. కార్మికులు భాగస్వాములై సమ్మెను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ మహాసభలో రైతు సంఘం రాష్ట్ర నాయకులు నున్నా నాగేశ్వరరావు, రైతు సంఘం ఖమ్మం జిల్లా అధ్యక్షులు మాదినేని రమేష్, సిఐటియు రాష్ట్ర కార్యదర్శి బి.మధు, బిఎస్ఎన్ఎల్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర నాయకులు సాంబశివరావు, ఖమ్మం జిల్లా కార్యదర్శి కళ్యాణం వెంకటేశ్వరరావు, జిల్లా అధ్యక్షులు తుమ్మ విష్ణువర్ధన్ జిల్లా ఆఫీస్ బేరర్స్ వై విక్రమ్, పిన్నింటి రమ్య, పెరుమాళ్ళపల్లి మోహన్ రావు, చలమాల విఠల్ రావు, జిల్లా ఉపేందర్ , ముదాం శ్రీనివాసరావు, బి కోటేశ్వరి, బండారు యాకయ్య, ముత్తమాల ప్రసాద్, మరిగంటి తిరుమాలా చార్యులు, మల్లూరి చంద్రశేఖర్ జలారపు మంగమ్మ, డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి బొడ్డు మధు తదితరులు పాల్గొన్నారు.

# బాలికలు కష్టపడి చదివి ఉన్నత స్థానంలో నిలవాలి

- రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి
- కేజీబీవీపీ పాఠశాల ప్రారంభం

అక్షరకలం ప్రతినిధి, నల్గొండ



బాలికలు కష్టపడి చదివి ఉన్నత స్థానంలో నిలవాలని రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు. చదివితేనే అభివృద్ధి సాధ్యమని ఆయన చెప్పారు. ఆదివారం మంత్రి నల్గొండ జిల్లా, మాడుగులపల్లి మండల కేంద్రంలో సుమారు 6 కోట్ల 74 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించిన కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయ



పాఠశాల, కళాశాల భవనాలను ప్రారంభించారు. అంతేకాక 64 లక్షల 50 వేల రూపాయలతో నిర్మించనున్న ప్రహరికి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో మంత్రి మాట్లాడుతూ అమ్మాయిలు పట్టు పట్టి చదివి పైకి రావాలని, మాడుగుల పల్లి కేజీబీవీ నుండి గతంలో మంచి ర్యాంకు సాధించిన విద్యార్థినిని విశాఖపట్నం కు ఫ్లైట్ ద్వారా పంపించడం జరిగిందని, ఈ సంవత్సరం ఎంసెట్ లో మంచి ర్యాంకు తెచ్చుకున్న వారి చదువు ఖర్చులన్ని తానే భరిస్తానని మంత్రి తెలిపారు. మాడుగుల పల్లి కెజిబివి పాఠశాల అభివృద్ధికి ప్రతీక్ ఫౌండేషన్ ద్వారా అవసరమయ్యే సహకారాన్ని అందిస్తానన్నారు. అందువల్ల అమ్మాయిలు బాగా కష్టపడి చదువుకోవాలని, అబ్దుల్ కలాం చెప్పినట్లు మంచి కలలు కనడమే కాకుండా, వాటిని సాధించుకోవాలన్నారు. పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులను సొంత పిల్లల్లా భావించి చదువు చెప్పాలని అన్నారు. నల్గొండ జిల్లా కేంద్రంలో బొట్టుగూడా ప్రాథమిక పాఠశాలను ప్రతీక్ ఫౌండేషన్ ద్వారా 3 కోట్ల రూపాయల వ్యయంతో అధునాతన సౌకర్యాల తో నిర్మాణం చేపట్టడం జరిగిందని, సంక్రాంతి లోపు రాష్ట్ర ముఖ్యమంత్రి చేత దానిని ప్రారంభించేందుకు చర్యలు తీసుకుంటున్నామని మంత్రి తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో మంచి ప్రతిభ ఉన్న ఉపాధ్యాయులు ఉన్నారని, అందువల్ల ప్రజలు ప్రైవేటు పాఠశాలల వైపు ఆలోచించవద్దని తెలిపారు. నల్గొండ జిల్లా కేంద్రంలో 200 కోట్ల రూపాయలతో నిర్మాణం చేపట్టిన యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల పనులు పురోగతిలో ఉన్నాయని, రాష్ట్రవ్యాప్తంగా 20000 కోట్ల రూపాయలు ఖర్చు చేసి యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలలను నిర్మిస్తున్నామని తెలిపారు. కెజిబివి పాఠశాలకు డ్యూయల్ డెస్క్ లు కావాలని మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి కోరిన మీదట మంత్రి ప్రతీక్ ఫౌండేషన్ ద్వారా అవసరమైన ఫర్నిచర్ ఇచ్చేందుకు అంగీకారం తెలిపారు. మాడుగుల పల్లి మండల కేంద్రంలో 14 కోట్ల రూపాయలతో తహసిల్దార్, ఎంఈఓ, పోలీస్ స్టేషన్ భవనాల నిర్మాణ పనులు త్వరలోనే ప్రారంభం కానున్నాయని తెలిపారు. జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి మాట్లాడుతూ గత సంవత్సరం బాగా చదివి మంచి జిపిఎ తెచ్చుకున్న విద్యార్థులను ఫ్లైట్ ద్వారా విశాఖపట్నం పంపించామని, ఈ సంవత్సరం స్థలంతో నిమిత్తం లేకుండా దేశంలో ఎక్కడికైనా పంపిస్తామని, అందువల్ల కష్టపడి చదవాలని చెప్పారు. మాడుగులపల్లి కెజిబివి కి కొత్త బిల్డింగు రావడం వల్ల అన్ని సౌకర్యాలు సమకూరుతాయని, అందువల్ల బాగా చదువుకొని సమాజంలో ఉన్నత స్థానాలు పొందాలని చెప్పారు. ఎమ్మెల్సీ శంకర్ నాయక్ మాడుగులపల్లి సర్పంచ్ నరేష్, తదితరులు మాట్లాడారు. ముందుగా కేజీబీవీ స్పెషల్ ఆఫీసర్ సునీత పాఠశాల రిపోర్టు చదివి వినిపించారు. మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ అమిత్, రెవిన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, ఇన్చార్జి డిఆర్ఓ వై. అశోక్ రెడ్డి, డీఈవో బిక్షపతి, స్థానిక తహసిల్దార్, ఎంపీడీవో, ఎంఈఓ, ప్రజా ప్రతినిధులు, తదితరులు, ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.





# జర్నలిస్టుల ఇండ్ల స్థలాల అంశంలో సమాలోచన అవసరం

### అక్రిడేషన్ల జీవో 252 ను సవరించేందుకు తక్షణ చర్యలు

### డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క

### డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క కు టి జే ఎఫ్ జర్నలిస్ట్ బృందం వినతి

**అక్షర కలం/ ఖమ్మం ప్రతినిధి, డిసెంబర్ 28:**

జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇచ్చే అంశంలో సుదీర్ఘ సమాలోచన అవసరమని, అర్బన్ లిమిట్ లోని ఐదు కిలోమీటర్ల వ్యవధిలో ఇండ్ల స్థలాలు ఇచ్చేందుకు వేసుల బాటు లేదని, బిలో పవర్టి కింద ఇళ్ల స్థలాలు ఇచ్చే అవసరం ప్రభుత్వం పరిశీలిస్తుందని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్టు (టీజేఎఫ్) జర్నలిస్టుల బృందం ఖమ్మం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క కు వినతి పత్రం అందించడం జరిగింది.జర్నలిస్టులకు అక్రిడేషన్ల కార్డులు గతం మాదిరిగా అర్హులైన వారందరికీ అందివ్వాలని, 252 జీవోను సవరించాలని, వర్కింగ్ జర్నలిస్టులకు, డెస్క్ జర్నలిస్టులకు ఒకే విధమైన కార్డులను అర్హులైన వారందరికీ అందివ్వాలని, కార్డుల జారీలో కోత విధించే జీవోను తక్షణమే సవరణ చేయాలని, అదేవిధంగా జర్నలిస్టుల చిరకాల వాంఛ అయినా ఇళ్ల స్థలాల పంపిణీ అంశంపై చర్యలు తీసుకోవాలని జర్నలిస్టుల బృందం విజ్ఞప్తి చేసింది.ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క స్పందిస్తూ.. జర్నలిస్టులకు అక్రిడేషన్ల కార్డులు జారీ చేసే అంశంలో ఎటువంటి భేదాభిప్రాయాలు ఉంటే వాటిని పరిగణంలోకి తీసుకొని సవరణ చేస్తామని, జీవో 252 వల్ల జర్నలిస్టులకు అన్యాయం



జరుగుతుందని భావిస్తే వాటిపై తక్షణ చర్యలు తీసుకొని ప్రతి ఒక్కరికి న్యాయం జరిగేలా కృషి చేస్తామని హామీ ఇచ్చారు. అదేవిధంగా ఇళ్ల స్థలాలు అంశంలో సమాలోచన అవసరమని, అర్బన్ లిమిట్ లోని ఐదు కిలోమీటర్ల పరిధిలో ఇళ్ల స్థలాలు ఇచ్చేందుకు అవకాశం లేదని, బిలో పవర్టి కింద ఇళ్ల స్థలాలు కావాలంటే పరిశీలిస్తామని ఆయన స్పష్టం చేశారు. కోర్టు పరిధిలో ఉన్న అంశాలను క్రోడీకరించి, సొసైటీ ద్వారా ఇవ్వాలనే ప్రతిపాదన పై మరింత న్యాయ నిపుణులతో సుదీర్ఘ అభిప్రాయ సేకరణ తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. తమ ప్రభుత్వం బిలో పవర్ టి కింద ఇళ్ల స్థలాలు ఇచ్చే అంశంలో పరిశీలిస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో టీయూడబ్ల్యూజే టి జె ఎఫ్ జిల్లా అధ్యక్షులు ఆకుతోట ఆదినారాయణ, ప్రధాన కార్యదర్శి చిర్రా రవి, ఉపాధ్యక్షులు బొల్లం శ్రీనివాస్, వనం నాగయ్య, ప్రశాంత్ రెడ్డి, దుంపల భాస్కర్, ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా అధ్యక్ష కార్యదర్శులు రామకృష్ణ, శెట్టి రజినీకాంత్, కె .హరీష్, మందుల ఉపేందర్, ఖమ్మం ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గుద్దేటి రమేష్ బాబు, నాయకులు కళ్యాణ్, సాయి, పానకాలరావు, జీవన్ రెడ్డి, ఉల్లోజు రమేష్, పెంటి వెంకటేశ్వర్లు, సాక్షి నాగేందర్, నల్లమోతు శ్రీనివాస్, వి5 యాదగిరి, ఇసంపల్లి వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

## ఫెర్టిలైజర్ లైసెన్స్ సస్పెండ్

**అక్షరకలం నల్గొండ**

నిబంధనలకు విరుద్ధంగా యూరియా విక్రయాలు జరిపినందుకు గాను మర్రిగూడలోని మన గ్రోమోర్ సెంటర్ ఫెర్టిలైజర్ లైసెన్సను తక్షణమే సస్పెండ్ చేస్తూ మునుగోడు డివిజన్ వ్యవసాయ శాఖ సహాయ సంచాలకులు బి. వేణుగోపాల్ ఉత్తర్వులు జారీ చేశారు. సదరు డీలర్ రాష్ట్ర ప్రభుత్వం నిర్దేశించిన ఫెర్టిలైజర్ బుకింగ్ యాప్ ద్వారా స్లాట్ బుక్ చేసుకొనని రైతులకు నిబంధనలకు విరుద్ధంగా యూరియా విక్రయించినట్లు గుర్తించడం జరిగిందని, ఏడిఏ జారీ చేసిన ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.? ఈ నెల 24న మర్రిగూడా మన గ్రోమర్ డీలర్ 19.98 మెట్రిక్ టన్నుల (444 బస్తాలు) యూరియాను పొందడం జరిగిందని, దానిని ఈ నెల 25, 26 తేదీలలో అనధికారికంగా స్లాట్ బుక్ చేసుకోనని రైతులకు విక్రయించారని ఆ ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. యూరియా కై ముందుగా స్లాట్ బుక్ చేసుకున్న రైతులు ఈ నెల 27 న ఎరువుల దుకాణానికి రాగా, అక్కడ స్టాక్ లేకపోవడంతో మండల కేంద్రంలో తీవ్ర గందరగోళం నెలకొందని, దీనిని దృష్టిలో ఉంచుకొని 'ఫెర్టిలైజర్ కంట్రోల్ ఆర్డర్ 1985' లోని క్లాజ్ 31 ప్రకారం, సదరు డీలర్ లైసెన్స్ ను తక్షణమే సస్పెండ్ చేస్తున్నట్లు ఆ ఉత్తర్వుల్లో ఏడిఏ పేర్కొన్నారు. ఎరువుల విషయంలో నిబంధనలు అతిక్రమించే ఏ ఎరువుల డీలర్ పైనైనా కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు.

## హెల్ప్ కేర్ ఫౌండేషన్ తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా మహమ్మద్ అఫ్జల్.

**అక్షర కలం/ సత్తుపల్లి**



హెల్త్ కేర్ ఫౌండేషన్ తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా మహమ్మద్ అఫ్జల్ ను నియమిస్తూ హెల్ప్ కేర్ ఫౌండేషన్ (స్వచ్ఛంద సేవా సంస్థ) జాతీయ అధ్యక్షురాలు షబ్నం షేక్ ముంబై లోని హెల్ప్ కేర్ ఫౌండేషన్ సంస్థ కార్యాలయంలో శనివారం ఉత్తర్వులు జారీ చేశారు.ఈ సందర్భంగా హెల్ప్ కేర్ ఫౌండేషన్ జాతీయ అధ్యక్షురాలు మాట్లాడుతూ తమ ఫౌండేషన్ శాఖలు దేశంలో చాలా రాష్ట్రాల్లో ఉన్నాయని, ఆపదలో ఉన్న ఎందరికో తమ సంస్థ సేవా కార్యక్రమాలు లభిస్తున్నాయి అని అన్నారు.తెలంగాణ రాష్ట్ర శాఖ ఉపాధ్యక్షుడిగా నియమించిన మహ్మద్ అఫ్జల్ కు శుభాకాంక్షలు తెలిపారు. సంస్థలో కష్టపడి పని చేసి మంచి పేరు తెచ్చుకోవాలి అని ఆకాంక్షించారు. ఈ కార్యక్ర మంలో సంస్థ సభ్యులు కూడా పాల్గొన్నారు.అందరూ మహ్మద్ అఫ్జల్ కు శుభాకాంక్షలు తెలిపారు.

## అవుట్‌డోర్ బ్యాడ్మింటన్ టోర్నమెంట్ కరపత్రం విడుదల



**అక్షర కలం/భద్రాచలం**

స్వామి వివేకానంద జయంతి (నేషనల్ యూత్ డే) సందర్భంగా భద్రాచలం పట్టణంలో నిర్వహించనున్న అవుట్‌డోర్ బ్యాడ్మింటన్ టోర్నమెంట్ కరపత్రాన్ని పట్టణ ప్రముఖులు పాకాల దుర్గా ప్రసాద్ గురువారం విడుదల చేశారు. ఈ టోర్నమెంట్ రెండు వేల ఇరవై ఆరు జనవరి పది, పదకొండు,పన్నెండు, తేదీలలో భద్రాచలం పట్టణం, భగవాన్ దాస్ కాలనీలోజరగనుంది. వ్యసనాలకు దూరంగా ఉండి క్రీడల వైపు ఆకర్షితులై శారీరక దృఢత్వం, క్రీడాస్ఫూర్తిని పెంపొందించుకోవాలని సూచించారు.ఇలాంటి క్రీడా కార్యక్రమాలు యువతను సరైన దిశలో నడిపించడంలో కీలక పాత్ర పోషిస్తాయని తెలిపారు. నిర్వాహకులు మాట్లాడుతూ వరసగా మూడవ సంవత్సరం విజయవంతంగా నిర్వహిస్తున్న ఈ టోర్నమెంట్ తెలిపిన తేదీలలో ప్రతిరోజూ సాయంత్రం ఆరు గంటల నుంచి రాత్రి పది గంటల వరకు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ పోటీలను బి బి సి,(భద్రాచలం బ్యాడ్మింటన్ క్లబ్ %-% అవుట్‌డోర్) మరియు డిపో యూత్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. ఈ టోర్నమెంట్‌లో ప్రథమ, ద్వితీయ, తృతీయ, నాల్గవ విభాగాలతో పాటు మ్యాన్ ఆఫ్ ది టోర్నమెంట్, ఎమర్జింగ్ ప్లేయర్ ఆఫ్ ది టోర్నమెంట్ వంటి ప్రత్యేక కేటగిరీల్లో విజేతలకు బహుమతులు అందజేయనున్నట్లు తెలిపారు. ప్రథమ బహుమతి,పన్నెండు వేల రూపాయలు ద్వితీయ బహుమతి ఎనిమిది వేల రూపాయలు, తృతీయ బహుమతి ఐదు వేల రూపాయలు, నాల్గవ బహుమతి మూడు వేల రూపాయలు గా నిర్ణయించగా, మ్యాన్ ఆఫ్ ది టోర్నమెంట్ మరియు ఎమర్జింగ్ ప్లేయర్ ఆఫ్ ది టోర్నమెంట్‌కు యేయి చొప్పున బహుమతులు అందజేయనున్నట్లు పేర్కొన్నారు. టోర్నమెంట్ ప్రవేశ ఫీజు ఎనిమిది వందల రూపాయల గా నిర్ణయించగా, ఎంట్రీల చివరి తేదీ జనవరి ఎనిమిదో తేదీ వరకు గా తెలిపారు. భద్రాచలం మరియు పరిసర ప్రాంతాల బ్యాడ్మింటన్ క్రీడాకారులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని నిర్వాహకులు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టోర్నమెంట్ నిర్వాహకులు కుంజా సంతోష్, అంబు, పెద్ద నాగ, చిన్న నాగ, తాటి ఉదయ్ (పదమూడో వ వార్డు మెంబర్), బోళ్ళ కృష్ణ, నారాయణ, డిపో సత్తి, కారం రవితేజ, సవలం వంశీ, భార్గవ్, తదితరులు పాల్గొన్నారు.

## క్రిస్టియన్ సోదరులకు ప్రభుత్వ ప్రేమ విందు

**యాదాద్రి భువనగిరి అక్షరకలం**

తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన క్రిస్మస్ వేడుకల్లో భాగంగా ఆదివారం భువనగిరి పట్టణంలోని రావి భద్రారెడ్డి పంక్షన్ హాల్లో క్రైస్తవ సోదరులకు ప్రభుత్వ ప్రేమ విందు కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న భువనగిరి ఆర్డీఓ కృష్ణారెడ్డి మాట్లాడుతూ ఏసుక్రీస్తు జన్మదినాన్ని క్రిస్మస్ పండుగగా జరుపుకోవడం ఆనవాయితీ గా వస్తుందన్నారు. ఏసుక్రీస్తు బోధించిన ప్రేమ, సేవ, క్షమాగుణం మనందరికీ ఆదర్శమన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ ఆవేస్ చిస్తీ, భువనగిరి తహశీల్దారు అంజిరెడ్డి, భువనగిరి నియోజకవర్గం, భువనగిరి మండలంలోని అన్ని గ్రామాల్లో ఉన్న క్రైస్తవ సేవకులు మరియు క్రైస్తవులు పాల్గొన్నారు.



## నేడే భద్రాచలంలో తెప్పోత్సవం

### తెప్పోత్సవంకి సిద్ధమైన హంస వాహనం..

### రేపు ఉత్తరద్వార దర్శనం సర్వం సిద్ధం...





**అక్షరంకలం /భద్రాచలం**

భద్రాచలంశ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వైకుంఠ ఏకాదశిఅధ్యయనోత్సవాల నేపథ్యంలో తెప్పోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించనున్నారు... ఈ సందర్భంగా భద్రాచలం వచ్చే భక్తులకు అన్ని ఏర్పాట్లు చేశారు.. తేపోత్సవ%శీ%, ఉత్తర ద్వార దర్శన కార్యక్రమాలకుసైతం భద్రాచలం శ్రీ సీతారామచంద్ర స్వామి ఆలయం ముస్తాబయింది.. ఈ బృహత్తర ఘ ట్టాన్ని తిలకించేందుకు ఇప్పటికే భక్తులు భద్రాద్రి కిచేరుకుంటున్నారు.. ఈ క్రమంలో గోదావరి నది తీరాన వేరు ఫెస్టివల్ గిరిజన సాంస్కృతి వేడుకలు, ఆటలు పాటలు డాన్సులు భక్తులను ఆకర్షించాయి.. ఈ మహోత్సవంలో శ్రీస్వామి వారు సీతా, లక్ష్మణసమేతుడై గౌతమీ నదిలోప్రత్యేకంగాఅలంకరించినతెప్ప (హంసవాహన)పైమూడు సార్లు విహరించనున్నారు. ఈ క్రమంలో గోదావరి నదిలో హంస వాహనాన్ని అధికారులు ట్రయల్ నిర్వహించారు.. ఈ నేపథ్యంలో తెప్పను విద్యుత్ దీపాలతో సర్వాంగ సుందరంగాఅలంకరించారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలకు తావు లేకుండా ముందస్తుగా రెవెన్యూ, పోలీసు, శాఖలుభక్తులు దర్శంచుకోనున్న తరుణంలో ఇందుకుసంబంధించిన ఏర్పాట్లను అధికార యంత్రాంగం పకడ్బందీగా నిర్వహించారు.

## ఘనంగా కాంగ్రెస్ పార్టీ వ్యవస్థాపక దినోత్సవం

**అక్షరకలం నల్గొండ**

భారత జాతీయ కాంగ్రెస్ పార్టీ 141 వ్యవస్థాపక దినోత్సవం నల్లగొండ పట్టణంలోని శివాజీ నగర్ లో ఘనంగా జరిగింది. పార్టీ జెండాను నల్లగొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ (డీసీసీ) అధ్యక్షులు పున్న కైలాష్ నేత ఎగురవేశారు. అనంతరం స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డిసిసి అధ్యక్షులు పున్న కైలాష్ నేత మాట్లాడుతూ దేశానికి బ్రిటిష్ పాలకుల నుంచి విముక్తి కల్పించి, స్వాతంత్రం సాధించిన ఘన చరిత్ర కలిగిన పార్టీ కాంగ్రెస్ అని ఆయన కొనియాడారు. అనేక మంది కాంగ్రెస్ నేతలు తమ ఆస్తులను, జీవితాలను త్యాగం చేశారని, అటువంటి పార్టీని లేకుండా మోడీ బీజేపీ కుట్రలు చేస్తుందని ఆరోపించారు. దేశాన్ని సర్వతోముఖాభివృద్ధి కోసం గాంధీ, నెహ్రూల ఆలోచనలు నేటి అభివృద్ధికి కారణం అన్నారు.లౌకిక రాజ్యం,



ప్రజాస్వామ్యం సామజిక న్యాయం కాంగ్రెస్ డిఎన్ఏ లో భాగమన్నారు. దేశంలోని బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ అగ్రవర్ణ పేదల సంక్షేమంగా పనిచేస్తున్న ఏకైక పార్టీ కాంగ్రెస్ అన్నారు. 60 సంవత్సరాల తెలంగాణ ఇచ్చిన, సబ్బండ జాతుల కల నెరవేర్చిన తెలంగాణ దేవత సోనియా గాంధీ అని 2029 దేశానికి రాహుల్ గాంధీ ప్రధానమంత్రి అవుతారని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. 2029 లో తెలంగాణ రాష్ట్రంలో సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో మరోసారి అధికారంలోకి రానున్నదని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా సీనియర్ నాయకులు కన్నారావు, ఎండి. ముంతాజ్ అలీ, బోడ స్వామి, నూనె కోటి, జిల్లా పరమేష్, సుధాకర్ ముదిరాజ్, పుట్టవెంకన్న, రాంబాబు నాయుడు, రవితేజ, బాలకృష్ణ నేత, రఫీ, శివ, బ్రహ్మచారి, టి. యాదగిరి, మహేష్ కురుమ, కోటేష్, సంతోష్, సాయి సాయితేజ, దశరథ, శరత్, సాయి, లక్ష్మణ్, ఉమేష్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## ఖానాపూర్ లో కరాటేలో శిక్షణ పూర్తి చేసుకున్న చిన్నారులకు సర్టిఫికెట్లతో పాటు బెల్టు.



**అక్షరకలం నిర్మల్**

నిర్మల్ జిల్లా ఖానాపూర్ లో ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో జపాన్ కరాటే అసోసియేషన్ ఆఫ్ ఆధ్వర్యంలో కరాటే ట్రైనింగ్ , బెల్ట్ గ్రేడింగ్ పరీక్షలు నిర్వహించారు. ఈరోజు ఖానాపూర్ లో జెకె ఫంక్షన్ హాల్ లో వివిధ స్కూల్లకు చెందిన కరాటే విద్యార్థులకు 50 మంది విద్యార్థులకు వివిధ కలర్ బెల్టులు ఇవ్వడం జరిగింది మాస్టర్ తేజందర్ సింగ్ భాటియా కొండా శ్రీకాంత్ అమ్ముల భూషణ్ ఆరిఫ్ ఖాన్ ఏం మనోహర్ లిహార్ పి నారాయణ తెలిపారు వివిధ స్థాయిల్లో శిక్షణను విజయవంతంగా పూర్తి చేసుకున్న చిన్నారులు కరాటే కోచ్ చేతుల మీదుగా సర్టిఫికెట్లతో పాటు బెల్టులను అందుకున్నారు ప్రతి ఒక్క స్టూడెంట్ కరాటే శిక్షణ తీసుకోవాలని ఆరిఫ్ ఖాన్ మాస్టర్ అన్నారు.

## మహాత్మా గాంధీ పేరు తొలగింపు దుర్మార్గపు చర్య.. డిసీసీ అధ్యక్షులు పున్న కైలాష్ నేత

**అక్షరకలం నల్గొండ**

మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం కు తూట్లు పొడుస్తూ మోడీ ప్రభుత్వం కుట్ర చేస్తున్నారని నల్గొండ జిల్లా అధ్యక్షులు పున్న కైలాష్ నేత అన్నారు. ఆదివారం నాడు జిల్లా కేంద్రంలోని శివాజీ నగర్ నుండి రామగిరిలోని మహాత్మా గాంధీ విగ్రహం వరకు నిరసన ర్యాలీ నిర్వహించారు. గాంధీ చిత్ర పటాలతో మోదీ, బీజేపీ లకు వ్యతిరేకంగా నినాదాలు చేసారు. ఈ సందర్భంలో ఆయన మాట్లాడుతూ దేశానికి స్వాతంత్రం తెచ్చిన జాతిపిత మహాత్మా సిద్ధాంతాలను తుంగలో తొక్కి గాడ్సే వాదాన్ని బలపరుస్తున్నారని ఆయన ఆరోపించారు. దేశం విపత్కర పరిస్థితులను, కరువు కాటకాలను అధిగమించి, బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలకు ఉపాధి కల్పించిన ఏకైక చట్టం అని ఆయన కొనియాడారు. ప్రపంచంలో నేడు భారతదేశ నాలుగవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా మారటానికి గాంధీ, నెహ్రూల దూరదృష్టి అని అన్నారు. దేశంలోని లక్షల కోట్లు సంపాదన అంబానీ, ఆదానీలకు కట్టబెడుతున్న బిజెపి కుట్రలను అడ్డుకుంటున్న సోనియాగాంధీ రాహుల్ గాంధీల పై అక్రమంగా ఈడీ కేసులు బనాయిస్తున్నారని ఆరోపించారు.



నేడు మోడీ సర్కార్ వ్యతిరేకిస్తున్న మహాత్మా గాంధీ సిద్ధాంతాలు ప్రపంచానికి ఆదర్శనీయమైనవన్నారు. బ్రిటిష్ వలసవాదుల సిద్ధాంతాలను అవలంబిస్తున్న బిజెపిని 2029లో గద్య దించి రాహుల్ గాంధీని ప్రధాని చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సీనియర్ నాయకులు కన్నారావు, ఎండి. ముంతాజ్ అలీ, బోడ స్వామి, నూనె కోటి, జిల్లా పరమేష్, సుధాకర్ ముదిరాజ్, పుట్టవెంకన్న, రాంబాబు నాయుడు, రవితేజ, బాలకృష్ణ నేత, రఫీ, శివ, బ్రహ్మచారి, టి. యాదగిరి, మహేష్ కురుమ, కోటేష్, సంతోష్, సాయి సాయితేజ, దశరథ, శరత్, సాయి, లక్ష్మణ్, ఉమేష్ ,శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా కేంద్రంలో నిర్వహించిన 141 వ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం లో పాల్గొన్న ఏఐసీసీ నేషనల్ కోఆర్డినేటర్ మహమ్మద్ ఖాజా గౌస్ మొయినుద్దీన్.



**ఇల్లందు / అక్షర కలం.**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంలో డిసిసి అధ్యక్షురాలు తోట దేవి ప్రసన్న ఆధ్వర్యంలో ఆదివారం జరిగిన 141 వ ఆవిర్భావ దినోత్సవ కార్యక్రమంలో ఏఐసీసీ నేషనల్ కోఆర్డినేటర్ మహమ్మద్ ఖాజా గౌస్ మొయినొద్దీన్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా డిసిసి జిల్లా అధ్యక్షురాలు తోట దేవి ప్రసన్న మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ 1885 డిసెంబర్ 28న ఆవిర్భవించిందని ఆమె తెలిపారు. స్వాతంత్ర ఉద్యమానికి నాయకత్వం వహించి దేశానికి స్వాతంత్ర్యం తెచ్చిన పార్టీ కాంగ్రెస్ పార్టీ అని ఆమె తెలిపారు. భారతదేశానికి జవహర్లాల్ నెహ్రూ, లాల్ బహుదూర్ శాస్త్రి, ఇందిరా గాంధీ,పీవీ నరసింహారావు,రాజీవ్ గాంధీ లు ప్రధానులుగా పనిచేసి భారతదేశాన్ని ప్రపంచంలో శక్తివంతమైన దేశంగా రూపుదిద్దారని, రాజీవ్ గాంధీ శాస్త్ర సాంకేతిక దేశంగా కంప్యూటర్ యుగాన్ని భారతదేశానికి పరిచయం చేశారని, ఎన్నో సంక్షేమ పథకాలు పేదల అభివృద్ధి పేదల ఆకలి తీర్చడం సామాజిక న్యాయాన్ని ముందుకు తీసుకెళ్లేందుకు కావలసిన అంశాలను ప్రవేశపెట్టి అద్భుతమైన పరిపాలన అందించిన పార్టీ కాంగ్రెస్ పార్టీ అని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇల్లందు నుంచి సీనియర్ పట్టణ నాయకులు లోద్ కృష్ణ, మహమ్మద్ అప్సర్, పర్రె శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా కమిటీ మండల కమిటీలు ఎన్నిక

**బీసీ ఎస్సీ ఎస్టీ 90% ప్రజల రాజ్యాధికారం లక్ష్యంగా పని చేస్తాం**

**జిల్లా కన్వీనర్ సంగమేశ్వర రావు , కో కన్వీనర్ ఎలమందల జగదీష్**

**అక్షర కలం/ ఖమ్మం ప్రతినిధి, డిసెంబర్ 28:**

ఖమ్మం జిల్లా బీసీ ఎస్సీ ఎస్టీ జాక్ కమిటీ సమావేశము పూలే అంబేద్కర్ మీటింగ్ హాల్ నందు జిల్లా కన్వీనర్ ములకలపల్లి సర్వేశ్వరరావు ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది . జిల్లా కమిటీ మండల కమిటీలు విస్తరణ గురించి చర్చించి ఏకాభిప్రాయం నిర్ణయం తీసుకోని





23వ తారీఖున జరిగిన సమావేశంలో డాక్టర్ విషాదం మహారాజు ఆధ్వర్యంలో ఎంపిక చేసిన జిల్లా కమిటీని ప్రకటించడం జరిగినది . బీసీ ఎస్సీ ఎస్టీ 90% ప్రజల రాజ్యాధికారం లక్ష్యంగా పని చేస్తామని కమిటీ తెలియజేశారు . జిల్లా కన్వీనర్గా సంగమేశ్వర రావు , కో కన్వీనర్లు ఎలమందల జగదీష్ , బానోతూ బద్రునాయక్ , కొర్లపాటి రాఘవులు , దావ ముత్యాలరావు , జక్కుల రాజేష్ , కటకం వెంకటలక్ష్మి మరియు కమిటీ సభ్యులు గా లింగన్న బోయిన లక్ష్మణ్ , రావుల హనుమంతరావు , బండి నాగేశ్వరావు , నాసబోయిన నరేష్ , కంది రమేష్ , ఆంతోని సురేష్ , కర్నే రామారావు , ఆకారపు కోటేశ్వరావు , వాసం సైదులు, ఇనప అనిల్ కుమార్ , మేడి బసవయ్య , బత్తుల వీరబాబు , నర్ల శేషయ్య ముదిరాజ్ , ధారా వెంకయ్య, పి ఆర్ దేవి , ఆర్కే నాయుడు , అనిక నాగేశ్వరరావు యాదవ్ లను ఎన్నుకోవడం జరిగింది .

## రూరల్ మండలం నుంచి భారీ జన సమీకరణ -వినూత్న రీతిలో శతాబ్ది ముగింపు సభ ప్రచారం

**-రాష్ట్ర కంట్రోల్ కమిషన్ ఛైర్మన్ మౌలానా**

**అక్షర కలం/ ఖమ్మం రూరల్, డిసెంబర్ 28:**

ఖమ్మం : ఖమ్మం రూరల్ మండలం నుంచి జనవరి 18న జరిగే సభకు భారీ జన సమీకరణ చేయాలని సిపిఐ రాష్ట్ర కంట్రోల్ కమిషన్ ఛైర్మన్ మహ్మద్ మౌలానా కోరారు. ప్రతి గ్రామం నుంచి ప్రత్యేక వాహనాల్లో సభకు తరలి వచ్చేలా ఏర్పాట్లు చేయాలన్నారు. ఖమ్మం రూరల్ మండల సమితి సమావేశం ఆదివారం స్థానిక గిరిప్రసాద్ భవన్లో జరిగింది. మండల కార్యదర్శి పుచ్చకాయల సుధాకర్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో మౌలానా మాట్లాడుతూ జనవరి 18న జరిగే సభకు ఒక గొప్ప విశిష్టత ఉందని భారతదేశంలో ఏ అధికారం లేకుండా వందేళ్ల పాటు ప్రజల పక్షాన పనిచేసిన ఏకైక పార్టీ సిపిఐ మాత్రమేనన్నారు. నాటి స్వాతంత్ర్య ఉద్యమంలోనూ, ఆ తర్వాత స్వతంత్ర భారతదేశంలోనూ అనేక నిర్బంధాలను ఎదుర్కొని అనేక త్యాగాలు చేసినటువంటి పార్టీ భారత కమ్యూనిస్టు పార్టీ అని ఏ రాజకీయ పార్టీకి లేని ఒక గొప్ప చారిత్రిక పోరాట నేపథ్యం సిపిఐకి ఉందన్నారు. బ్రిటిష్ ప్రభుత్వం అనేక కుట్ర కేసులను నమోదు చేశారని వేల మంది కమ్యూనిస్టు కార్యకర్తలను జైళ్ల పాలు చేశారని అదే పంథాను భారతదేశ పాలకులు సైతం కొనసాగించారన్నారు. కమ్యూనిస్టుల త్యాగాలు లేకుంటే భారతదేశపు -నడిబొడ్డున తెలంగాణ మరో కాశ్మీర్లో రగులుతూనే ఉండేదని మౌలానా తెలిపారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో -నాలుగున్నర వేల మంది అమరులయ్యారని ఆ పోరాటం తెలంగాణ ప్రజల జీవనగతిని మార్చివేసిందన్నారు. భారతదేశం ఒక సంక్లిష్టస్థితిని ఎదుర్కొంటుందని నేటి యువతకు గత పోరాట నేపథ్యాన్ని వివరించి భవిష్యత్తు మతోన్మాద శక్తులకు వ్యతిరేకంగా -జరిగే పోరాటాలకు యువతను కార్యోన్ముఖులను చేయాలన్నారు. ఈ సమావేశంలో సిపిఐ జిల్లా కార్యదర్శి దండి సురేష్, రాష్ట్ర -సమితి సభ్యులు సిద్దినేని కర్ణకుమార్, అజ్మీర రామ్మూర్తి, జిల్లా కార్యవర్గ సభ్యులు పుచ్చకాయల కమలాకర్, నాయకులు ఉన్నం -రంగారావు తదితరులు పాల్గొన్నారు.




# మధిర సర్వతోముఖాభివృద్ధికి పటిష్ట కార్యాచరణ.....

**డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క**

**జీం2 పద్ధతిలో నిరుపేదలకు ఇండ్లు నిర్మించి అందజేస్తాం**

**అంబేద్కర్ నాలెడ్జ్ సెంటర్ ద్వారా యువతకు పోటీ పరీక్షలపై నాణ్యమైన శిక్షణ**

**మధిర మున్సిపాలిటి కార్యాలయ భవన నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన డిప్యూటీ సీఎం**









**అక్షర కలం/ ఖమ్మం/ మధిర , డిసెంబర్ -28:**

మధిర పట్టణ సర్వతోముఖాభివృద్ధికి పటిష్ట కార్యాచరణతో వేగవంతంగా పనులు చేపట్టామని రాష్ట్ర డిప్యూటీ సీఎం, ఆర్థిక, ప్రణాళిక, ఇంధన శాఖల మంత్రివర్యులు మల్లు భట్టి విక్రమార్క అన్నారు.డిప్యూటీ సిఎం ఆదివారం మధిర పట్టణంలో 3 కోట్ల అంచనా వ్యయంతో మధిర మున్సిపాలిటి నూతన కార్యాలయ భవన నిర్మాణ పనులకు జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టితో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా డిప్యూటీ సిఎం మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ బ్రిటిష్ పాలనలో ప్రజలు అల్లాడుతున్న సమయంలో దేశానికి స్వాతంత్ర్యం సాధించేందుకు, ప్రజాస్వామ్య విలువలు నెలకొల్పేందుకు జాతీయ కాంగ్రెస్ పార్టీ 1885 డిసెంబర్ 28న ఇదే రోజు బొంబాయిలో 86 మంది సభ్యులతో ఆవిర్భవించిందని డిప్యూటీ సీఎం తెలిపారు. కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవం నాడు మధిర పట్టణ ప్రజలకు పౌర సేవలు అందించే మున్సిపల్ కార్యాలయ భవన నిర్మాణానికి నేడు భూమిపూజ చేసుకోవడం సంతోషంగా ఉందని అన్నారు. పట్టణ ప్రజల అవసరాలను తీర్చేందుకు స్థానిక మున్సిపాలిటీ ప్రజా ప్రతినిధులు అధికారులు పని చేయాలని అన్నారు. స్వాతంత్ర్య పోరాటంలో పోరాడిన అనేక యోధులకు మధిర ప్రాంతం ఆశ్రయం కల్పించిందని అన్నారు. ఆనాడు వందే మాతరం గీతాన్ని బహిష్కరిస్తే సవాల్ విసిరి నిజాం పోలీసులకు ధీటుగా నిలబడి మధిర ప్రాంతంలో మూడు రంగుల జాతీయ జెండాను మహా యోధులు సర్దార్ జమలాపురం కేశవరావు ఎగుర వేశారని డిప్యూటీ సీఎం గుర్తు చేసుకున్నారు. గ్రంథాలయ ఉద్యమం, ఆంధ్ర మహా సభల ఉద్యమానికి మధిర పట్టణం కేంద్రంగా నిలిచిందని డిప్యూటీ సీఎం గుర్తు చేశారు. హైదరాబాద్ రాష్ట్రానికి జవహర్ లాల్ నెహ్రూ ప్రధాన మంత్రిగా, అప్పటి హోంమంత్రి సర్దార్ వల్లభాయ్ పటేల్ ఆధ్వర్యంలో జరిగిన పోలీస్ యాక్షన్ ఫలితంగా సెప్టెంబర్ 17, 1948న స్వేచ్ఛా వాయువులు లభించాయని అన్నారు. మధిర నగర విస్తరణ కోసం ఔటర్ రింగ్ రోడ్డు ఏర్పాటు చేయాలని ప్రణాళికలు తయారు చేస్తున్నామని, దీని నిర్మాణానికి అవసరమైన భూ సేకరణ కోసం నిధులు కేటాయించామని డిప్యూటీ సీఎం తెలిపారు. పట్టణంలో పటిష్టత్మకంగా చేపట్టిన అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులలో నాణ్యత లేని పక్షంలో కఠిన చర్యలు ఉంటాయని డిప్యూటీ సీఎం స్పష్టం చేశారు. అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణం పూర్తి చేసిన తర్వాత తవ్విన రోడ్ల పునరుద్ధరణ చేస్తామని అన్నారు. అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణ పనులను కలెక్టర్ రెగ్యులర్ గా మానిటర్ చేస్తున్నారని తెలిపారు. పట్టణం లో వర్షపు నీరు రోడ్లపై నిల్వకుండా ఉండాలంటే వరద నీటి కాల్వలను ప్రత్యేకంగా డిజైన్ చేసి కట్టాల్సిన అవసరం ఉందని అన్నారు. భవిష్యత్తులో పట్టణంలో నూతన ఇండ్లు కాలనీల నిర్మాణానికి అనుమతులు ఇచ్చే సమయంలో టౌన్ ప్లానింగ్ అధికారులు నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని అన్నారు. భారీ వర్షాల సమయంలో విద్యుత్ అంతరాయం రాకుండా ఉండేందుకు అండర్ గ్రౌండ్ కేబుల్ ఏర్పాటు చేస్తున్నామని అన్నారు.ఇల్లు లేని పట్టణంలోనీ నిరుపేదల కోసం జీం2 పద్ధతిలో ఇండ్లు నిర్మించి పేదలకు అందజేసే విధంగా కార్యాచరణ సిద్ధం చేస్తున్నామని త్వరలోనే ఆ పనులకు శంకుస్థాపన చేస్తామని డిప్యూటీ సీఎం తెలిపారు.మధిర పట్టణంలో వెటర్నరీ హాస్పిటల్ భవనంలో ప్రస్తుతం కోర్టు నడుస్తుందని తెలిసి, దీనిని పరిశీలించి వెంటనే ప్రత్యేక భవన మంజూరు చేశామని ప్రస్తుతం పనులు జరుగుతున్నాయని అన్నారు. మధిర మార్కెట్ యార్డులో కూడా అవసరమైన సంస్కరణలు చేపట్టామని, చుట్టుపక్కల గ్రామాల రైతులు పండించే కూరగాయలు, పప్పు దినుసులు, ఇతర పంటలు విక్రయించేందుకు ప్రత్యేకంగా రైతు బజార్ పున:రుద్ధరిస్తున్నామని అన్నారు.పిల్లలకు ఉజ్వలభవిష్యత్తు అందించేందుకు విద్య చాలా కీలకమని మధిర పట్టణంలో డిగ్రీ కళాశాల, జూనియర్ కళాశాల, హై స్కూల్ భవనాలను ప్రత్యేకంగా మంజూరు చేసామని అన్నారు. నైపుణ్యతతో యువతకు ఉపాధి అవకాశాలు లభిస్తున్నాయని గమనించి మధిర పట్టణంలో ఐటిఐ, ఏటిసీ సెంటర్ ను మంజూరు చేసినట్లు డిప్యూటీ సీఎం తెలిపారు. ప్రభుత్వ నియామకాల కోసం సిద్ధమవుతున్న యువత కోసం ప్రతి శాసనసభ నియోజకవర్గ కేంద్రంలో అంబేద్కర్ నాలెడ్జ్ సెంటర్లను మంజూరు చేస్తున్నామని అన్నారు. హైదరాబాద్ నుంచి మంచి నైపుణ్యం కలిగిన అధ్యాపకులు ఆన్ లైన్ పద్ధతి ద్వారా మన విద్యార్థులకు పోటీ పరీక్షలకు సంబంధించి మంచి కోచింగ్ అందిస్తారని డిప్యూటీ సీఎం తెలిపారు. వ్యవసాయ ఆధారిత పరిశ్రమలు మధిర ప్రాంతానికి రావాల్సిన అవసరం ఉందని, దీని కోసం మధిర, ఎర్రుపాలెం ప్రాంతాలలో పారిశ్రామిక పార్కులను మంజూరు చేశామని అన్నారు. పారిశ్రామిక పార్కు లలో విద్యుత్తు, నీరు, అంతర్గత రోడ్లు అవసరమైన స్థలం అందుబాటులో పెట్టామని, ఉత్సాహం కలిగిన యువత ఎవరైనా పరిశ్రమల స్థాపనకు ముందుకు వస్తే ప్రభుత్వం సంపూర్ణ సహకారం అందిస్తుందని డిప్యూటీ సీఎం తెలిపారు. పట్టణంలో ఉన్న మహిళా సంఘాలకు కూడా మెప్మా ద్వారా వడ్డీ లేని రుణాలు పంపిణీ చేసేందుకు ప్రభుత్వం ప్రణాళికలు సిద్ధం చేస్తుందని, మహిళలు వ్యాపార రంగంలో ఎదిగేందుకు అవసరమైన శిక్షణ అందించేందుకు ట్రైనింగ్ సెంటర్ల ఏర్పాటు కు కూడా చర్యలు తీసుకున్నామని అన్నారు. పెద్ద చెరువు, జమలా పురం టెంపుల్, పర్యాటక సర్క్యూట్ గా అభివృద్ధి చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేశామని అన్నారు. మధిర పట్టణం సమీపంలో గ్రీన్ ఫీల్డ్ హైవే ఏర్పాటు అవుతుందని, ఏపీ రాజధాని కూడా మనకు సమీపంలోనే ఉందని, రైల్వే ట్రాక్ కూడా అందుబాటులో ఉండటంతో పరిశ్రమల అభివృద్ధికి అనుకూల వాతావరణం ఏర్పడిందని, దీనిని రాజకీయాలకు అతీతంగా మధిర అభివృద్ధికి వినియోగించుకోవాలని డిప్యూటీ సీఎం సూచించారు. జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ వేగంగా అభివృద్ధి చెందుతున్న మధిర పట్టణంలో ప్రజలకు మరింత మెరుగ్గా పురపాలక సేవలు అందించేందుకు మున్సిపల్ కార్యాలయ భవనం నిర్మిస్తున్నామని ఇందులో మున్సిపల్ చైర్మన్ చాంబర్, కౌన్సిల్ సమావేశాలకు ఒక హాల్, మున్సిపల్ కమీషనర్, వివిధ విభాగాల సిబ్బందికి అవసరమైన ఏర్పాట్లతో పురపాలక కార్యాలయం డిజైన్ చేశామని కలెక్టర్ తెలిపారు. పురపాలక కార్యాలయ నిర్మాణ పనులు నాణ్యతతో త్వరగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకొని రావాలని కలెక్టర్ ఆదేశించారు. మధిర పట్టణంలో మౌళిక వసతుల కల్పనపై డిప్యూటీ సీఎం ప్రత్యేక దృష్టి సారించారని, పట్టణానికి అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, అండర్ గ్రౌండ్ పవర్ కేబుల్ ను మంజూరు చేశారని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మధిర మున్సిపల్ కమీషనర్ సంపత్, ఎంపీడివో, ప్రజా ప్రతినిధులు, వివిద శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఇల్లందులో ఘనంగా కాంగ్రెస్ పార్టీ 141 ఆవిర్భావ దినోత్సవం

**దేశానికి చారిత్రిక సేవలు అందించిన ఏకైక పార్టీ కాంగ్రెస్ పార్టీ.**

**కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం లో పాల్గొన్న ఇల్లెందు శాసనసభ్యులు కోరం కనకయ్య.**

**ఇల్లందు / అక్షర కలం.**

కాంగ్రెస్ పార్టీ 141వ ఆవిర్భావ దినోత్సవాన్ని జిల్లా అధ్యక్షులు తోట దేవి ప్రసన్న ఇల్లందు శాసన సభ్యులు కోరం కనకయ్య ఆదేశాల మేరకు ఇల్లందులో 141 వ సంవత్సర కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని ఇల్లందు పట్టణంలోని కూరగాయల మార్కెట్ ఎదురుగా ఉన్న పట్టణ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు దొడ్డ డానియల్ అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. టౌన్ కాంగ్రెస్ పార్టీ ఆఫీస్ ముందు ఇల్లందు శాసన సభ్యులు కోరం కనకయ్య కాంగ్రెస్ పార్టీ జెండాను ఆవిష్కరించారు. అనంతరం కోరం కనకయ్య మాట్లాడుతూ దేశంలో 140 సంవత్సరాల చరిత్ర కలిగిన ఏకైక పార్టీ మన కాంగ్రెస్ పార్టీ అని పేదలు, బడుగు బలహీన వర్గాలకు కాంగ్రెస్ పార్టీ ఎంతో మేలు చేసిందని, దేశంలో పలు ప్రాజెక్టులు దేశంలో పెద్ద పెద్ద సంస్థలను జాతికి అంకితం చేసిన ఒకే ఒక్క పార్టీ కాంగ్రెస్ పార్టీ అని కొనియాడారు. కంప్యూటర్ యుగాన్ని కూడా కాంగ్రెస్ పార్టీ భారత దేశానికి పరిచయం చేసిందని తెలిపారు. ప్రపంచవ్యాప్తంగా ప్రాచుర్యంలోకి గరీబి హటావో అనే గొప్ప నినాదాన్ని ఇందిరాగాంధీ ప్రవేశపెట్టి దేశంలో ఉన్న పేదరికం సమస్య పోవాలని కాంక్షిస్తూ అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టిందని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ శాసనసభ్యులు కోరం కనకయ్య కాంగ్రెస్ పార్టీ దేశాభివృద్ధికి చేసిన చారిత్రక సేవలను గుర్తు చేస్తూ కార్యకర్తలకు ఉత్సాహభరిత సందేశం అందించారు. మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం పరిరక్షణకు కాంగ్రెస్ నిరసన మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం పేరును మార్చే ప్రయత్నాలకు వ్యతిరేకంగా, ఇల్లందు టౌన్‌లో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో బీజేపీ ప్రభుత్వంపై నిరసన కార్యక్రమం నిర్వహించబడిందని తెలిపారు. మాత్మ గాంధీ జాతీయ ఉపాధి పథకం పేరు మార్చి పేదలకు అన్యాయం చేస్తే కాంగ్రెస్ పార్టీ చూస్తూ ఊరుకోదని దేశంలోనే పేద మధ్యతతి ప్రజలను కదిలించి మరో చారిత్రిక పోరాటం నిర్వహిస్తుందని తెలిపారు. గ్రామీణ పేదల జీవనాధారమైన ఈ పథకాన్ని బలహీనపరచే చర్యలను కాంగ్రెస్ పార్టీ తీవ్రంగా ఖండిస్తుందని స్పష్టం చేశారు. మహాత్మా గాంధీ పేరుతో అనుసంధానమైన ఈ పథకం కోట్లాది కుటుంబాలకు ఉపాధి కల్పించిందని, దాని గౌరవం కాపాడాల్సిన బాధ్యత ప్రతి ప్రజాస్వామిక శక్తిపై ఉందని ఆయన అన్నారు. పేదల హక్కుల కోసం కాంగ్రెస్ పార్టీ పోరాటం కొనసాగుతుందని, ఐక్యత %-% సేవ %-% త్యాగమే కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతం అని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు పులి సైదులు, మార్కెట్ యాడ్ చైర్మన్ బానోత్ రాంబాబు, ఇల్లందు మండల మాజీ వైస్ ఎంపీపీ మండల రాము, జాఫర్, సుదర్శన్ కోరి, ఇల్లందు మున్సిపల్ మాజీ చైర్మన్ ఎదలపల్లి అనసూయ, సాంబమూర్తి, ఇమామ్, నందకిషోర్,జీవి భద్రం, మాజీ కౌన్సిలర్ సరోజ,మహిళా కాంగ్రెస్ యూత్ కాంగ్రెస్ ఎన్ ఎస్ యు ఐ, ఐ ఎన్ టి యు సి, కాంగ్రెస్ పార్టీ నూతనంగా ఎన్నుకోబడినటువంటి సర్పంచులు, వార్డు మెంబర్లు, ఇతర అనుబంధ సంఘాలు మరియు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## నిషేధిత మాంజా కొన్న వారిపై అమ్మిన వారిపై కఠిన చర్యలు .. ఎస్సై డి నాగరాజు

**అక్షర కలం : నకిరేకల్ నియోజకవర్గం (డిసెంబర్ 28)**

నిషేధిత చైనా మాంజా దారాలను అమ్మిన అమ్మిన వారి పైన కొన్న వారి పైన కఠిన చర్యలు తీసుకుంటామని యాదాద్రి భువనగిరి జిల్లా రామన్నపేట ఎస్సై డి నాగరాజు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంక్రాంతి పండగ పురస్కరించుకొని తెలుగు సాంప్రదాయాలలో గాలిపటాలు ఎగురవేయడం ఒక ఆనవాయితీగా మారిందని అన్నారు. . ఈ గాలిపటాలు ఎగురవేయడంలో కొంతమంది నిషేధిత చైనా మాంజాను, సింథటిక్, నైలాన్, తో



తయారుచేసిన దారాలు ఉపయోగించడం వల్ల పక్షులు, మూగ జీవాలు మరియు మనుషుల ప్రాణాలకు ముప్పు వాటిల్లుతుందని అన్నారు. చైనా మాంజా తయారీలో ప్రాణహాని కలగజేసే గాజుపొడి ఇతర రసాయనాలు ఉండటంవల్ల అత్యంత పదునుగా ప్రమాదకరంగా ఉంటుందని దీనివల్ల ద్విచక్ర వాహనదారులకు పాదాచారులకు గొంతు కోసుకుపోయి ప్రాణాలు పోయే అవకాశాలు ఉంటాయని అన్నారు. అంతేకాకుండా పక్షులు ఈ దారంలో చిక్కుకొని మరణిస్తున్నాయనీ వీటితోపాటు పర్యావరణ హాని ప్లాస్టిక్ నైలాన్ దారం భూమిలో కరగకుండా పర్యావరణానికి తీవ్రమైన నష్టం కలిగిస్తుందని అన్నారు. ఈ దారం గాలిపటం ఎగరవేసే సమయంలో విద్యుత్ తగలడం వల్ల విద్యుత్ షాక్ కొట్టే ప్రమాదం కూడా ఉంటుందని అన్నారు. ప్రజల భద్రత దృష్టిలో పెట్టుకొని ఇటువంటి మాంజాలు ఎవరైనా అమ్మిన కొన్న అటువంటి వారిపై పోలీస్ శాఖ పరమైనటువంటి చర్యలు తీసుకొని కఠినంగా శిక్షిస్తాం అని అన్నారు.

## గాంధీ పేర్లు లేకుండా బీజేపీ కుట్ర...

**రాబోయే రోజుల్లో బిజెపి కి ప్రజలు తగిన గుణపాఠం చెప్పేందుకు సిద్ధంగా ఉన్నారు... ఏఎంసి వైస్ చైర్మన్ అబ్దుల్ మజీద్...**





**అక్షరకలం నిర్మల్**

కాంగ్రెస్ పార్టీ 141వ ఆవిర్భావ దినోత్సవాలన్ని నిర్మల్ జిల్లా ఖానాపూర్ లో పార్టీ నాయకులు ఘనంగా నిర్వహించారు.తెలంగాణ తల్లి చౌక్ లో పార్టీ జెండాను ఆవిష్కరించారు.అనంతరం డీసీసీ ప్రెసిడెంట్ ఖానాపూర్ ఎమ్మెల్యే బొజ్జు పటేల్ ఆదేశాల మేరకు మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో గాంధీ పేరు తొలగింపుపై మున్సిపాలిటీ కార్యాలయం లో గాంధీ విగ్రహం ముందు,నిరసన కార్యక్రమం చేపట్టారు.ఈ సందర్భంగా గాంధీ విగ్రహాని కి పూలమాలలు వేసి నివాళులర్పించిన అనంతరం కేంద్ర ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.గాంధీజీ దేశానికి అందించిన సేవలను ప్రజలు ఎన్నటికీ మరువరని అన్నారు.రాబోయే రోజుల్లో బిజెపి కి ప్రజలు తగిన గుణపాఠం చెప్పేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు.రాబోయే రోజుల్లో బిజెపి ప్రభుత్వం గ్రామీణ ఉపాధి హామీ పథకం కూడా బంద్ చేస్తారని అన్నారు.గాంధీ పేరు తొలగిస్తే కాంగ్రెస్ పార్టీ ఎక్కడికక్కడ ఆందోళనలు చేస్తుందని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఏ ఎం సి వైస్ చైర్మన్ అబ్దుల్ మజీద్,ఆత్మ కమిటీ అధ్యక్షులు తోట సత్యం కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రెటరీ షబ్బీర్ పాషా పట్టణ అధ్యక్షులు నిమ్మల రమేష్ మైనార్టీ పట్టణ అధ్యక్షులు షౌకత్ పాషా కదర్ల గంగ నర్సయ్య,గోపి నాయక్,నేత శ్యామ్,అద్వల శంకర్,రాజ్ కుమార్,శ్రీను,జహీర్ భాయ్ నయిమ్,జూలి,నజీర్,దాసరి,తదితరులు పాల్గొన్నారు .

## అభివృద్ధి లక్ష్యంగా పనిచేయాలి

**– నేలపట్ల ప్రజాప్రతినిధులకు తుంబూరు దయాకర్‌రెడ్డి దిశానిర్దేశం**

**అక్షర కలం/ ఖమ్మం ప్రతినిధి, డిసెంబర్ 28:**

ఖమ్మం : ప్రజలు అప్పగించిన బాధ్యతను విస్మరించకుండా, గ్రామాభివృద్ధే పరమావధిగా నూతన ప్రజాప్రతినిధులు పనిచేయాలని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి క్యాంప్ కార్యాలయ ఇన్‌ఛార్జి తుంబూరు దయాకర్‌రెడ్డి సూచించారు. ఆదివారం ఖమ్మంలోని మంత్రి క్యాంప్ కార్యాలయంలో కూసుమంచి మండలం నేలపట్ల గ్రామానికి చెందిన నూతన ప్రజాప్రతినిధులు ఆయనను మర్యాదపూర్వకంగా కలిశారు. ఇటీవల జరిగిన పంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ మద్దతుతో ఘన విజయం





సాధించిన సర్పంచ్ నూకల శోభన్‌బాబు, ఉపసర్పంచ్ తుడుం శ్రీనివాసరావు, వార్డు సభ్యురాలు దుంపల వసంతకు దయాకర్‌రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సర్పంచ్‌ను శాలువాతో సత్కరించి అభినందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ఎన్నికలు ముగిశాయని, ఇకపై గ్రామంలోని ప్రతి గడపకూ ప్రభుత్వ ఫలాలు అందేలా చూడాల్సిన బాధ్యత వారిపై ఉందన్నారు. మంత్రి పొంగులేటి సహకారంతో నేలపట్లకు ప్రత్యేక నిధులు మంజూరు చేయించి, గ్రామాన్ని అన్ని రంగాల్లో అగ్రగామిగా నిలుపుతామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో దండ్యాల లక్ష్మణరావు, మాజీ సర్పంచ్ పాలకుర్తి వీరబాబు, నాయకులు జాల శోభన్‌బాబు, వార నాగరాజు, పాలపాటి కాంతారావు, తుడుం క్రాంతికుమార్, నూకల పూర్ణచంద్రరావు, తుడుం వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## ఆదాయ మార్గాలు పెంచుకొని గ్రామ అభివృద్ధికి

# ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలి...

**రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత జౌళి శాఖల మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వర రావు**

**అక్షర కలం/ సత్తుపల్లి, డిసెంబర్ 28:**







ఆదాయ మార్గాలు పెంచుకొని గ్రామ అభివృద్ధికి ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళి శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. మంత్రి తుమ్మల నాగేశ్వర రావు ఆదివారం సత్తుపల్లి మండలం గంగారంలో ఇంటిగ్రేటెడ్ పంచాయతీ ఆఫీస్ కు సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్ తో కలిసి శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ 1964 ప్రాంతంలోనే సత్తుపల్లి మండలం కిష్టారం, గంగారంలో హై స్కూల్ నిర్మాణ పనులు జరిగాయని, సత్తుపల్లి నియోజకవర్గానికి మాజీ ముఖ్యమంత్రి జలగం వెంగళరావు తీసుకొచ్చిన కీర్తిని కాపాడుకుంటూ అంతకంటే ఎక్కువ కీర్తి సత్తుపల్లికి వచ్చేలా పని చేశానని తెలిపారు. శ్రీరామచంద్ర స్వామి దయతో గోదావరి జలాలు బేతుపల్లి చెరువుకు చేరుకుంటున్నాయని అన్నారు.జనవరి తర్వాత 34 నిమిషాలలో గ్రీన్ ఫీల్డ్ హైవే ద్వారా ఖమ్మంకు చేరుకుంటామని మంత్రి తెలిపారు. ఆంధ్ర ప్రాంతానికి సరిహద్దుగా సత్తుపల్లి ఉందని, అన్ని మండలాలకు దగ్గరలో ఉండేటట్లు సెంటర్ పాయింట్ చూసి కల్లూరు డివిజన్ చేసినట్లు మంత్రి తెలిపారు. గ్రామపంచాయతీ ఆదాయాలు పెంచుకొని గ్రామాన్ని అభివృద్ధి చేసుకోవాలని మంత్రి సూచించారు. సత్తుపల్లి ప్రాంతానికి పూర్వం నుంచి మంచి పేరు ఉందని ఆ పేరును కాపాడుకోవాలని, నిబద్ధతతో రాజకీయాల్లో పని చేస్తే ఎక్కువ కాలం మనుగడ ఉంటుందని, రాజకీయాల్లో క్యారెక్టర్ దెబ్బ తింటే ఎంత డబ్బు ఉన్న ఓడిపోతామని మంత్రి తెలిపారు. ఈ పర్యటనలో మంత్రి వెంట కల్లూరు సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్, ఏసీపీ వసుంధర యాదవ్, పలు శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# ఓల్గా స్త్రీవాదం..సమాజ గమ్యం...గమనం

**కేంద్ర సాహిత్య అకాడమీ ఎగ్జిక్యూటివ్ సభ్యురాలు తెలుగు విభాగ కన్వీనర్ ఆచార్య సి.మృణాళిని**

**అక్షర కలం/ ఖమ్మం ప్రతినిధి, డిసెంబర్ 28:**





సామాజిక అసమానతలు,పితృస్వామిక భావ జాల అణచివేతల సారమే ఓల్గా రచనల స్త్రీవాద గమ్యము..గమనంగా తెలుగు సాహిత్యంలో తనదైన శైలిలో ముద్ర వేశారని ప్రముఖ సాహిత్య విశ్లేషకురాలు, విశ్రాంత ఆచార్యులు కేంద్ర సాహిత్య అకాడమీ ఎగ్జిక్యూటివ్ సభ్యులు, తెలుగు విభాగ కన్వీనర్ ఆచార్య సి.మృణాళిని అన్నారు.ఆదివారంనాడు ఖమ్మం వేదికగా స్వేచ్ఛావరణం ఆధ్వర్యంలో ఓల్గాకు 75 యేళ్లు నిండిన సందర్భంగా ఖమ్మం కళా ఉత్సవం పేరిట నిర్వహించిన ఓల్గా సాహిత్య సమాలోచన కార్యక్రమంలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొని కీలకోపన్యాసంచేశారు. ఓల్గా స్త్రీల హక్కుల గురించి , స్వేచ్ఛ సమానత్వం గురించి తన కథలు, నవలలు, కవిత్వం, వ్యాసాలు, సంపాదకీయాలు , సీరియల్స్ ద్వారా జెండర్ వివక్ష లేని మానవహక్కుల గురించి రాశారని పేర్కొన్నారు.తెలుగు సాహిత్యంలో స్త్రీ వాద అస్తిత్వ స్పృహ తో అనేక ప్రక్రియలను పరిపుష్టం చేశారని తెలిపారు.ప్రముఖ కథా రచయిత్రి వి.ప్రతిమ మాట్లాడుతూ ఓల్గా రచనలు స్త్రీల సాధికారత , అస్తిత్వ చైతన్య ప్రకటనగా కనిపిస్తూనే సమాజంలో ఉన్న కుటుంబ రాజకీయ సాంస్కృతిక ప్రభావాన్ని, వాటి స్వరూపాల ను ఆవిష్కరించారని తెలిపారు. స్వేచ్ఛావరణం సమన్వయకర్త సుమతి కార్యక్రమ లక్ష్య ప్రకటన చేశారు.తొలుత ఓల్గా గత యాభై యేళ్ళ గా చేసిన రచనల సారాంశ పోస్టర్ల ప్రదర్శన ను అడ్వకేట్ పి.సంధ్యారాణి ప్రారంభించారు.అనంతరం ఓల్గాతీరం పుస్తకాన్ని అతిథులు ఆవిష్కరించారు.కార్యక్రమంలో రచయిత్రులు పాటి బండ్ల రజని,సభాధ్యక్షురాలు ప్రముఖ రచయిత్రి వి.సునంద, ఆత్మీయ అతిథులు డా.కె.ఆనందవాణి, డా.నాగమణి,డా.జతిన్ కుమార్, ప్రముఖ రచయిత అక్కినేని రవిమారుత్,కె.ఆనందాచారి,ఆర్.పార్వతిరెడ్డి,జి .సౌభాగ్య,కె.శైలజ,ఎస్.రాధికారెడ్డి,ఫణిమాధవి, ఎస్.స్పందన,టి.లక్ష్మి, ఖమ్మం స్వేచ్ఛావరణంబృందం సభా సమన్వయం చేశారు.ఖమ్మం ప్రభుత్వ డిగ్రీ, ప్రైవేట్ డిగ్రీ కళాశాలల విద్యార్థులకు ఓల్గా రాజకీయ కథలు – విశ్లేషణ అనే అంశంపై నిర్వహించిన వ్యాసరచన పోటీల్లో గెలుపొందిన విద్యార్థినులకు నగదు బహుమతులు అందజేశారు.చివరగా ప్రతిఘటనాస్వరాల పేరిట డా.సింధూజ అసిస్టెంట్ ప్రొఫెసర్ ఆరియయూనివర్సిటి సిలికానాంధ్ర బృందం కూచిపూడి నృత్య ప్రదర్శన ఆహుతులను అలరించినది. ఓల్గాను ఖమ్మం సాహిత్య సాంస్కృతిక సంస్థలు, వివిధ రంగాల ప్రముఖులు, అధ్యాపకులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, కవులు రచయితలు, వివిధ రంగాల ప్రముఖులు తదితరులు ఘనంగా సత్కరించారు.చివరగా ఓల్గా తన స్పందన తెలుపుతూ సమాజంలో ఉన్న సామాజిక సంక్లిష్టతే తన రచనల నేపథ్యమని తెలిపారు. స్త్రీల మధ్య సహకారం ఉండాలని, పితృస్వామిక భావ జాలం స్త్రీలను అనేక రకాలుగా విభజిస్తున్న నేపథ్యంలో తన రచనలు సంఘటిత పరచడానికి, స్త్రీ అస్తిత్వ ప్రకటితంగా ఉంటాయని వెల్లడించారు.నిర్ణాయాధికారం స్త్రీల చేతుల్లో ఉండాలని ఆకాంక్షించారు.

# తిరుమలయపాలెం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బెల్లం శ్రీనివాస్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ 141 వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**అక్షర కలం/పాలేరు:**

పాలేరు నియోజకవర్గం తిరుమలయపాలెం మండల కేంద్రంలో ఈరోజు కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బెల్లం శ్రీనివాస్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ 141 వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించి కాంగ్రెస్ పార్టీ జెండా ఆవిష్కరించి నిర్వహించారు బెల్లం శ్రీనివాస్ మాట్లాడుతూ భారత దేశానికి స్వాతంత్ర్యం తెచ్చిన పార్టీ కాంగ్రెస్ అని కొనియాడారు. పేద ప్రజల అభ్యున్నతి కొరకు అనునిత్యం పాటుపడే పార్టీ కాంగ్రెస్ పార్టీ అని అన్నారులి రానున్న ఎన్నికల్లో రాహుల్ గాంధీ ప్రధాని ని చేయడమే పార్టీ కార్యకర్తల లక్ష్యం అని అన్నారులి

మోడీ ప్రభుత్వం మహాత్మా గాంధీ ఉపాధి హామీ పథకం పేరు మార్చి కుట్ర పన్నుతోంది అని ఈ పథకం తీసివేయలని చూస్తుంది అని అన్నారు రానున్న రోజుల్లో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు పోరాటానికి సిద్ధంగ ఉండాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రామసహయం అరవింద్ రెడ్డి.మాజీ ఎంపిపి కొప్పుల అశోక్.లి నల్లమల్ల ప్రతాప్ .గోళ్ళ లింగయ్య.శ్రీనివాస్ రెడ్డి.బచ్చోడ్ సర్పంచ్ మల్లిఖార్జున్ . మాజీ సర్పంచ్ నల్లబెల్లి లింగన్న. తిరుమలయపాలెం సర్పంచ్ దరవత్ సుజాత నరసింహారావు . ఉప సర్పంచ్ బుర్ర శ్రీనివాస్. చీమల లక్ష్మమాయ్యా .వెంకటేశ్వర్లు. .షేక్.నజీర్. షేక్.మల్సూర్.నగులుమీరా.వీరన్న.ధర్మరాజు.గోపి.మధు.షేక్. అల్లాభాక్షి.ఆలేటి రాములు.షేక్.నిషార్. అనీల్. ఉమేష్. తదితరులు ఉన్నారు.



Printed, Published and Owned by Pittala Ramakrishna, H.No. 6-1-92, Vidyanagar Colony, Boyawada, Nalgonda - 508 001.(Telangana) Printed at Pittala Publication, H.No. 6-1-92, Vidyanagar Colony, Boyawada,Nalgonda - 508 001. (Telangana) Published at Pittala Publication, H.No. 6-1-92, Vidyanagar Colony, Boyawada, Nalgonda - 508 001.(Telangana)Editor: PITTALA RAMAKRISHNA, Cell: 9396218955